ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 302 పేజీలు: 10+4 వెల: 6.50

**అంతర్గత లోపాలవల్లే కాంగ్రెస్ ఓటమి** 5లో

**అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం**

# 2047కు ఎపిని నం-1 చేస్తా

## విజన్ డాక్యుమెంట్‌పై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

### మేధావులు, పలు ఏజెన్సీల సూచనలతో డాక్యుమెంట్

### డిసెంబరు12న ఆవిష్కరణకు యత్నం



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్న విజన్ డాక్యుమెంట్ పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాసనసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు ఉంచింది. నీతి ఆయోగ్ తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నిపుణులు, వివిధ ఏజెన్సీలు, మేధావులతోపాటు 17లక్షల మంది నుండి విజన్ డాక్యుమెంట్‌పై సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించి పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ ను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నారు. విజన్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు 10 సూత్రాలను ఇప్పటికే ప్రకటించారు. పేదరికంలేని సమాజం, ఉపాధికల్పన, నైపుణ్యం మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మోలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్. అనే ప్రధాన సూత్రాలు, లక్ష్యాలను సీఎం ఇది వరకే వివరించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపైనా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రాష్ట్రంతోపాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్ ను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్ టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం >>2

# పార్లమెంటును కుదిపేస్తున్న అదానీ



## తీవ్ర గందరగోళం మధ్య ఉభయసభలు సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** పార్లమెంటు ఉభయసభలు అదానీ వ్యవహారంతో అట్టుడికిపోయాయి. శుక్రవారం కూడా సభ ప్రారంభంకాగానే అవేనిరసనలు కొనసాగాయి. దీనితో రెండుసభలను సోమవారం వరకూ వాయిదావేసారు. సభా ప్రారంభంలోనే అజెండాను ప్రారంభించబోయిన స్పీకర్‌కు విపక్ష సభ్యులు ప్రతిసారి అడ్డుతగులుతూ వస్తున్నారు. అంతేకాకుండా రాజ్యసభలో ఇచ్చిన 16 తీర్మానాలను సభాచైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తిరస్కరించడంతో విపక్ష సభ్యులు మరింతగా నిరసనలు వ్యక్తంచేసారు. వాయిదాతీర్మానం ప్రవేశపెట్టేందుకు నోటీసులు ఇచ్చిన విపక్షాల ఎత్తుగడలను అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్ ఇరువురూ కూడా వీగిపోయేటట్లు చేయడంతో విపక్షాలు తమ నిరసన నినాదాలను సభలో మరింతగా పెంచాయి. అదాని గ్రూప్ అవినీతికి పాల్పడిందన్న ఆరోపణలపై విచారణ జరిపించాలని, అలాగే యుపిలోని సంభాల్ మసీదు సర్వేపరంగా వెల్లువెత్తిన హింస పోలీసు కాల్పులపై చర్చలు జరపాలంటూ పట్టుబట్టారు. ఛైర్మన్ ఈ నోటీసులన్నింటినీ తిరస్కరించడంతో సభ్యుల నిరసన మరింతపెరిగింది. సభా నియమాల్లోని రూల్ 267ను సభల అంతరాయం కలిగించేందుకు వాడుకోవడం విచారకరమని ధన్‌ఖడ్ వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి ధన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో విపక్ష సభ్యులు >>2

# సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

## ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంపిపిలు, జెడ్పీటిసిల సమావేశంలో మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన నడుస్తోందని. వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయిన పరిస్థితి ఉంది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎవరు పోస్టులు



చేసినా ఫార్వార్డ్ చేసినా కేసులు పెడుతున్నారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తున్నారని సీఎం చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టాలు ఉంటాయి.. నష్టాలు ఉంటాయి. ఆ సమయంలో నన్ను గుర్తు చేసుకోండి అంటూ పార్టీ శ్రేణులకు మాజీ సీఎం జగన్ సూచించారు.

**షర్మిలమ్మ మీకు తెలుగు అర్థం కాదా? ఇంగ్లీష్ అర్థం కాదా?:** ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్లతో శుక్రవారం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన అనంతరం వారికి స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఓటమి నుంచి కోలుకుని పూర్తి ధైర్యంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో క్రమపద్ధిలో వ్యవస్థల నిర్వీర్యం జరుగుతోంది అని వైఎస్ జగన్ తెలిపారు. మోసమే పరమావధిగా ఉన్న వాళ్లను ప్రజలు ఏం చేస్తారో వచ్చే ఎన్నికల్లో తాము చూస్తున్నామని చెప్పారు. ఖిమనకు అబద్ధాలు చెప్పడం చేతగాదు. మన పాలనలో చక్కగా బట్లన్లు నొక్కాం. చంద్రబాబు కూడా అలా చేస్తాడేమోనని ఆశపడిన ప్రజలకు ఆరు నెలలు తిరగకుండానే వాస్తవం అర్థమైంది అని వివరించారు. తమ ప్రభుత్వానికి, చంద్ర >>2



# 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!

## అవసరమైతే బయటి నుంచి మద్దతు ఇస్తామంటున్న షిండే వర్గీయులు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఎడతెగని ఉత్కంఠ నెలకొంటున్నది. శుక్రవారం నిర్వహించాల్సిన మహాయుతి భేటీ రద్దుచేసి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోవడంపై షిండే నిరసన వ్యక్తంచేస్తున్నట్లు అర్థం అయింది. బిజెపి అత్యధికసీట్లు గెలిచినందున ముఖ్యమంత్రి పదవి బిజెపినేతకు ఇవ్వడానికి తనకెలాంటి అభ్యంతరం లేదని, అయితేవ యాడు కీలక కేబినెట్ పదవులు ఇవ్వాలని, హోంశాఖ, రెవెన్యూ, ఆర్థికశాఖలను తమకే ఇవ్వాలని ఆ తర్వాత తమవైపునుంచి డిప్యూటి సిఎంను నిర్ణయిస్తామని షిండే అమిత్‌షా సమక్షంలోనే స్పష్టం చేసినట్లు సమాచారం. ముగ్గురి మధ్య సఖ్యత లేకపోవడంతో అమిత్‌షా మరోసారి మహాయుతి భేటీ నిర్వహించుకుని ఒక నిర్ణయానికి వచ్చి తనను కలవాలని చెప్పినట్లు సమాచారం. దీనితో ఢిల్లీనుంచి ముంబయి చేరుకున్న మహా సీఎం షిండే ఎలాంటి భేటీలేకుండానే తన స్వగ్రామానికి వెళ్లిపోయారు.
అసెంబ్లీ ఎన్నికలు తన నాయకత్వం >>2

# తుఫానుగా మారనున్న వాయుగుండం

## పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం వచ్చే ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారైకాల్ వద్ద తీరం దాటుతుందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారి కర్ణసాగర్ తెలిపారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్యదిశగా 270 నాగపట్టణానికి తూర్పుగా 300 పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340 చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. వాయవ్య దిశగా కదిలి బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా >>2




# 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!



## చర్యలకు సిద్ధమవుతున్న దర్యాప్తు బృందం

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా జరిగిన కల్తీనెయ్యి బాగోతంలో కీలకంగా దర్యాప్తు చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు బాధ్యులైన పెద్దలకు నోటీసులు జారీచేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు అవసరమైన ఆధారాలు గత వారం రోజులుగా సేకరించిన సిట్ అధికారులు నెయ్యిసరఫరాలో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతిపై కేసులు నమోదు చేయనున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు నెయ్యిసరఫరాకు తీసుకున్న నిర్ణయాలు, రివర్స్ టెండర్లు, సరఫరా చేసిన కాంట్రాక్టర్లు చివరకు కల్తీనెయ్యి ఉదంతంపై సమగ్ర దర్యాప్తులో భాగంగా సిట్ పూర్తిస్థాయిలో సమగ్రంగా ఆధారాలు సేకరించింది. ఇప్పటికే పాత్రధారులుగా ఉన్న ప్రైవేట్ పాల డైరీలకు సంబంధించిన కొందరిని విచారణచేసిన సిట్ కీలక సమాచారం సేకరించింది. నెయ్యి సరఫరాకు టెండర్లు కేటాయించినవిధానం, డైరీల నుండి నెయ్యి సరఫరా చేసిన తీరు దర్యాప్తులో కొన్ని విస్తుబోయే విషయాలు వెలుగుచూశాయి. నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నామమాత్రంగా ఆమోదించడం వంటి అంశాలలో గత టిటిడి ధర్మకర్తలమండలి కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణకు సోమవారం నుండి పిలవనున్నారు. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేశారని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏఆర్ డైరీపై తిరుపతి ఈస్టుపోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదుపై కూడా సిట్ ఆరా తీస్తోంది. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఏఆర్ డైరీకి ఈఏడాది మే15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20,25 తేదీల >>2

# సజ్జలకు హైకోర్టులో ఊరట

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట కలిగింది. ఆయనపై పోలీసులు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను న్యాయమూర్తి మరోసారి పొడిగించారు. తదుపరి విచారణను వచ్చే నెల9కి వాయిదా వేశారు. టీడీపీ కార్యాలయంపై దాడికి సజ్జల కీలకంగా వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆయనను పోలీసులు అరెస్ట్ చేస్తారనే క్రమంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. గతంలోనే ఆయనపై తొందరపడి ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. తాజాగా వాటిని కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

## విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విశాఖ డైరీ అవినీతి విచారణకు ప్రత్యేక హౌస్ కమిటీ ఏర్పాటు చేసారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. అవినీతికి పాల్పడిన ఎవ్వరిపైనా ఉపేక్ష ఉండకూడదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే విశాఖ డైరీ అవినీతి, అక్రమాలపై విచారణ కోసం ప్రత్యేక హౌస్ కమిటీని నియమించారు. నవంబరు >>2

## పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

### కొత్త విధానం అమలు

**విజయవాడ, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు ఏర్పడిన వెంటనే పదోన్నతిపై ఉద్యోగులకు ఆ పోస్టుల్లో నియమించే కొత్తవిధానాన్ని తీసుకొస్తున్న >>2



శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు

# గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు విచ్చేసిన భారత పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏపీరాజ్ భవన్‌లో బస చేసారు.ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ చక్కటి ఆతిథ్యమిచ్చారు. శుక్రవారం ఆయన అక్కడ నుండే అమరావతిలో శివాలయంతో సహాపలు ఆలయాలు కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈరోజు సాయంత్రం తరువాత గవర్నర్ అబ్దుల్ నజీర్,మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌ను రాజ్‌భవన్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఏపీకి కోవింద్ రావడం సంతోషంగా ఉందన్నారు.కోవింద్, అబ్దుల్ నజీర్‌లను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. విలువైన జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు.



మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను సత్కరిస్తున్న చంద్రబాబు

# నైజర్‌నదిలో పడవ మునక : 100 మందికిపైగా మృతి

**అబూజా, నవంబరు 29:** ఉత్తర నైజీరియాలోనినైజర్ నదిలో ఘోర విషాదం వెలుగులోకి వచ్చింది. 200 మంది ప్రయాణీకులతో వెళుతున్న పడవ బోల్తాపడింది. ఈ ఘటనలో 100 మంది మృతిచెందారు. మృతుల్లో ఎక్కువగా మహిళలున్నారు. కోగిరాష్ట్రంనుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మరో 100మంది గల్లంతయినట్లు నైజర్‌స్టేట్ ఉమర్జెన్సీ మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఇబ్రహీం తెలిపారు. సామర్థ్యానికి మంచి ప్రయాణం చేయడంవల్లే ఈప్రమాదంజరిగిందని తెలుస్తోంది. లైఫ్‌జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదంజరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కోగి రాష్ట్రంనుంచి నైజర్‌లో ఫుడ్‌మార్కెట్‌కు వెళుతుండగా ఈపడవ ప్రమాదానికి గురైంది. గల్లంతయిన వారిలో ఏడుగురు మృతిచెందారు. మిగిలిన వారిని రక్షించేందుకు స్థానిక డైవర్లు రంగంలోకి దిగి సహాయకచర్యలుచేపడుతున్నారు. బోటు మునగడానికి గల కారణాలుమాత్రం వెల్లడించకపోయినా ఓవర్‌లోడ్‌కారణంగానే ఈప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు పెరిగాయి.

# 2047కు ఏపిని నం-1 చేస్తా

>> ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచ నున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్య మంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించ వచ్చని సీఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సీఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం దీనికి ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. 2047 నాటికి మన దేశానికి స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల సెక్రటరీలు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

# 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!

>> లోనే ఏర్పాటుకానున్నామని, మహిళా ఓటర్లు, మరాఠాలు, ఓబీసీలు మహాయుతికి ఓటువేసారంటే తాను ప్రవేశపెట్టిన లాడ్లీ బెహనా స్కీంవల్లనేనని, అలాగే సహకార బోర్డుల్లో రిజర్వేషన్ వ్యవస్థ కూడా మహాయుతికి కలిసొచ్చిందని షిండే వివరించినట్లు సమాచారం. మళ్లీ తానే సీఎం అవుతానన్న నమ్మకంతోనే మహారాష్ట్రప్రజలు మహాయుతికి పట్టం కట్టారని, ఎక్కువ ఓటర్లు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం. బిజెపి 132 సీట్లుగెలిచినందున సీఎం పోస్టు తమ పార్టీకే రావాలంటే అంటే అంతకంటే మరో అవమానం మరోకటి ఉండదని ఫడ్నవిస్ కూడా వాదించారని చెబుతున్నారు. ఆయనకున్నరిపెట్టులో హోం, ఆర్థిక, రెవెన్యూ శాఖలు తమకే ఇవ్వాలని, ఫడ్నవిస్‌ను సీఎం చేసుకోవచ్చని షిండే డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.ఈ మూడు పోర్టుఫోలియోలు శివసేనకు ఇవ్వనిపక్షంలో తమ పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీలోనూ, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలోనూ ఉండదని, బయటినుంచి మాత్రమే మద్దతిస్తుందని కూడా అమిత్‌షాకు తేగేసి చెప్పినట్లు తెలుస్తోంది. దీనితో ఇపుడు షిండే బయటినుంచి మద్దతు ప్రతిపాదన తీసుకురావడంతో బిజెపికి మరింత చిక్కులు ఎదురవుతున్నట్లు తాజా సమాచారం తెలుస్తోంది. ఎటూ తేలకపోవడంవల్లనే షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఎప్పుడు రాజకీయంగా ట్విస్ట్ ఏర్పడినా షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోతుంటారని, తరచూ అలా జరుగుతుందని షిండే వర్గీయులే పేర్కొనడం గమనార్హం.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### ఆర్టీసి బస్సు బోల్తా: 9మంది దుర్మరణం, 25 మందికి గాయాలు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భండారా నుంచి గోండియా జిల్లాకు ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసి బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది ప్రయాణికులు మృతిచెందగా మరో 25 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ప్రాథమిక వివరాల ప్రకారం తుర్పు పరిధిలోని దవ్వా గ్రామం వద్ద హైవేపై వెళుతున్న ఆర్టీసి బస్సు మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తా పడింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరగ్గానే డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘటనపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గోండియా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఆయన క్షతగాత్రులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఎవరికైనా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి ప్రభుత్వ ఖర్చుతోనే ప్రత్యేక వైద్యం అందించాలని సూచించారు. బస్సు ప్రమాద ఘటనపై బిజెపి సీనియర్ నేత దేవేంద్రఫడ్నవీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోండియా జిల్లాలోని సడక్ అర్జుని సమీపంలో చోటుచేసుకున్న ఘటన దురదృష్టకర మన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు ఘటనా స్థలానికి చేరుకున్నారని, సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 345820
2nd Prize Rs.7000/- 03524
3rd Prize Rs.3500/-
04587 10818 26742 52066 52898
56705 57523 70546 82654 90497
4th Prize Rs.200/-
1170 2015 2459 3169 3631
3976 4836 6672 8796 9547
5th Prize Rs.100/-
0348 1437 2012 4279 5279
5294 5392 6567 8929 9841
6th Prize Rs.50/-
0044 1613 3873 5818 7590 8965
0120 1690 3887 5927 7611 9023
0208 1886 3888 5997 7627 9039
0289 1925 3912 6036 7782 9125
0627 1930 4030 6177 7806 9131
0716 1994 4207 6336 7854 9146
0732 2408 4281 6530 7922 9219
0802 2452 4393 6572 7958 9267
0808 2533 4582 6589 8010 9273
1114 2537 4603 6649 8121 9325
1118 2577 4787 6671 8153 9499
1234 2796 4943 6745 8188 9672
1317 2852 5004 6939 8342 9694
1318 2954 5007 6997 8494 9716
1367 3214 5381 7172 8539 9871
1418 3235 5585 7370 8736
1540 3419 5736 7588 8854

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 796745
2nd Prize Rs.7000/- 67586
3rd Prize Rs.3500/-
19983 21163 32757 39831 44278
48021 74878 77306 81661 95073
4th Prize Rs.200/-
0316 2444 5616 5873 6360
7394 7799 7935 8086 9937
5th Prize Rs.100/-
0223 1530 3948 5029 5663
6184 6767 6905 8612 8799
6th Prize Rs.50/-
0041 1498 3036 4929 7014 8752
0207 1499 3148 5159 7086 8878
0315 1555 3500 5323 7118 9043
0357 1611 3579 5451 7196 9072
0538 1784 3635 5661 7206 9183
0542 1889 3644 5667 7479 9229
0592 2007 3694 5869 7524 9323
0620 2016 3728 5909 7786 9345
0690 2029 3825 6052 7926 9359
0708 2167 3997 6100 7977 9365
0712 2207 4187 6173 8220 9477
0949 2343 4217 6320 8326 9586
1173 2353 4279 6642 8387 9636
1404 2438 4416 6693 8491 9695
1427 2576 4539 6855 8551 9700
1436 2728 4627 6924 8560
1442 2866 4665 6975 8597

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 786978
2nd Prize Rs.7000/- 21190
3rd Prize Rs.3500/-
13780 22456 37205 49355 49530
61252 67394 84052 90235 93778
4th Prize Rs.200/-
0022 0709 0959 2262 4054
6285 6755 7443 7682 8204
5th Prize Rs.100/-
0063 0544 0931 0953 2765
2856 3749 8152 8199 8356
6th Prize Rs.50/-
0090 1551 2816 4192 6537 8389
0102 1587 2826 4231 6596 8415
0344 1677 2851 4251 6703 8571
0373 1747 2958 4295 6726 8767
0409 1763 2994 4391 6808 8772
0618 1908 3005 4414 6927 8838
0721 1920 3127 4464 7167 8904
0793 1983 3151 4722 7295 8945
0858 2045 3227 4723 7303 8999
0999 2161 3264 4909 7311 9204
1013 2236 3314 4922 7358 9248
1077 2673 3553 4977 7363 9477
1095 2681 3565 5183 7439 9567
1156 2699 3598 5188 8088 9785
1392 2777 3765 5334 8117 9998
1453 2797 3888 5362 8125
1478 2805 4127 5501 8326

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 443819
2nd Prize Rs.7000/- 13933
3rd Prize Rs.3500/-
01163 04159 15918 17637 23498
51217 79221 88842 90028 94096
4th Prize Rs.200/-
0111 0535 1476 2372 4749
4905 5348 6629 7397 9178
5th Prize Rs.100/-
0211 1860 2065 2382 4264
4863 7964 8890 8990 9952
6th Prize Rs.50/-
0026 1553 2776 4308 6557 8147
0126 1584 2952 4355 6631 8188
0131 1599 3040 4383 7008 8256
0178 1733 3200 4384 7039 8297
0446 1771 3221 4502 7127 8381
0625 1915 3297 4637 7296 8557
0781 2015 3387 4712 7313 8607
0838 2017 3434 4853 7345 8624
0840 2063 3438 4890 7541 8857
0861 2078 3571 4898 7690 9075
0900 2142 3711 5103 7707 9132
1219 2259 3750 5255 7720 9141
1250 2318 3853 5418 7763 9458
1297 2419 3924 5571 7907 9621
1355 2581 4110 5871 8019 9830
1432 2647 4124 6181 8051
1449 2752 4303 6512 8123

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 737112
2nd Prize Rs.7000/- 35694
3rd Prize Rs.3500/-
02650 16405 52519 55644 62239
71284 78931 87802 88336 98288
4th Prize Rs.200/-
3370 3740 7324 7688 7705
7876 8145 8247 9329 9865
5th Prize Rs.100/-
0420 2609 4311 4768 5069
7711 8109 8146 8842 9831
6th Prize Rs.50/-
0018 1370 3387 5039 7385 8991
0087 1389 3600 5135 7636 9030
0171 1406 3662 5291 7655 9096
0215 1797 3680 5340 7659 9103
0330 1915 3792 5553 7691 9119
0440 2196 3908 5729 7792 9499
0627 2200 3923 5759 7883 9503
0667 2275 3930 5791 7930 9618
0675 2474 3953 5880 7978 9626
0699 2525 4048 6200 8150 9733
0818 2599 4088 6325 8303 9765
0895 2774 4140 6480 8410 9783
0952 2930 4179 6577 8640 9784
0954 3050 4290 6747 8670 9816
1037 3263 4565 6919 8923 9961
1221 3326 4608 7262 8965
1274 3356 4940 7376 8982

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 196588
2nd Prize Rs.7000/- 76402
3rd Prize Rs.3500/-
04386 09181 19884 33244 45034
56387 73378 85181 89269 99063
4th Prize Rs.200/-
0247 1667 2205 3298 4606
4877 5543 9226 9577 9669
5th Prize Rs.100/-
1237 2207 2976 5233 5726
5902 7714 8738 9274 9529
6th Prize Rs.50/-
0048 2041 3598 5173 7062 9084
0162 2166 3681 5193 7184 9129
0304 2167 3708 5351 7196 9250
0445 2168 3729 5417 7228 9257
0454 2447 3795 5610 7309 9267
0468 2534 3917 5690 7562 9418
0706 2658 3978 5825 7650 9426
0736 2672 4204 5829 7750 9483
1058 2707 4497 5899 7833 9613
1099 2777 4510 5951 7920 9646
1198 2934 4579 6088 8128 9750
1252 3037 4695 6279 8299 9767
1361 3038 4706 6316 8375 9879
1429 3217 4732 6351 8637 9963
1806 3241 4941 6624 8661 9968
1918 3258 4989 6710 8820
2011 3561 5007 6879 8848

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 315965
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
16274 36238 53600 54204 65936
81281 84052 88576 93577 95758
4th Prize Rs.200/-
0086 0870 2543 3243 3887
3954 8104 8167 8542 8871
5th Prize Rs.100/-
0156 1035 1393 2145 2190
4090 6094 7851 8440 8810
6th Prize Rs.50/-
0051 1299 2779 4728 6288 8307
0101 1348 2832 4896 6448 8397
0154 1508 2928 4944 6727 8537
0248 1533 3051 4984 6794 8574
0362 1633 3064 5047 6823 8638
0382 1711 3182 5118 6847 8652
0496 1915 3186 5365 6960 8731
0517 1960 3486 5416 7041 8861
0559 2062 3731 5461 7116 8864
0708 2076 3822 5646 7321 8877
0799 2138 3831 5815 7416 8980
0946 2341 3902 5893 7451 8991
0959 2351 3942 5921 7518 9581
0982 2365 4432 5942 7674 9889
1099 2471 4536 6206 7856 9991
1119 2649 4586 6239 8123
1297 2665 4612 6271 8182

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447674
2nd Prize Rs.7000/- 52013
3rd Prize Rs.3500/-
04335 17246 22463 25177 25372
30030 57382 57887 60563 69939
4th Prize Rs.200/-
0042 2976 3549 4039 4136
6578 7424 7476 9634 9851
5th Prize Rs.100/-
3385 5885 6103 7122 8190
9082 9517 9601 9643 9658
6th Prize Rs.50/-
0037 1255 3033 4498 6351 8448
0136 1317 3282 4662 6544 8512
0247 1359 3296 4749 6647 8693
0317 1410 3384 4809 6745 8788
0330 1419 3456 4894 6860 8823
0446 1595 3577 4935 6890 8980
0648 1652 3612 5226 7010 8981
0670 2000 3789 5359 7056 9189
0730 2021 3801 5520 7063 9303
0782 2022 3885 5617 7175 9354
0797 2101 3988 5653 7461 9398
0901 2255 4070 5717 7530 9403
0957 2276 4166 5843 7612 9886
0979 2493 4245 5877 7763 9953
1048 2662 4292 5971 7771 9955
1102 2726 4436 5983 7932
1175 2943 4489 6218 8169

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 752259
2nd Prize Rs.7000/- 34313
3rd Prize Rs.3500/-
01795 08336 18785 20285 27770
44908 75758 93377 95736 98514
4th Prize Rs.200/-
3454 3966 4125 4312 5655
6635 7080 7149 8527 9624
5th Prize Rs.100/-
1695 4080 7229 8108 8328
8618 8970 8997 9208 9296
6th Prize Rs.50/-
0040 1278 3020 4444 6678 8081
0062 1301 3099 4567 6748 8225
0180 1355 3226 4616 6937 8411
0270 1444 3263 4816 7081 8414
0332 1852 3349 5032 7094 8495
0358 2125 3437 5238 7119 8702
0393 2139 3740 5316 7197 8943
0410 2213 3776 5318 7200 8969
0546 2295 3827 5730 7211 9103
0682 2502 3898 6077 7214 9139
0777 2534 4052 6200 7429 9318
0827 2672 4063 6268 7620 9376
0874 2750 4162 6277 7645 9504
0975 2933 4216 6305 7774 9518
1131 2963 4238 6413 7902 9652
1221 2984 4409 6529 7985
1223 3014 4429 6634 8017

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 638115
2nd Prize Rs.7000/- 57753
3rd Prize Rs.3500/-
02812 04139 23751 25646 25899
33460 36900 39324 46711 63468
4th Prize Rs.200/-
1292 2208 2915 3176 3760
4050 4651 5530 7833 8635
5th Prize Rs.100/-
1121 1737 3343 3788 4174
4517 6555 7046 7434 8528
6th Prize Rs.50/-
0102 1652 3505 5322 7359 8922
0185 1939 3577 5447 7473 8974
0202 1966 3583 5481 7627 9084
0251 2050 3769 5521 7634 9150
0471 2167 3819 5543 7721 9163
0487 2201 3887 5714 7927 9228
0498 2224 3910 5840 7947 9593
0504 2368 4206 6000 7964 9750
0538 2438 4360 6168 8118 9767
0708 2534 4438 6267 8248 9787
0763 2678 4556 6323 8406 9812
1092 2817 4564 6534 8514 9828
1330 3039 4683 6602 8577 9893
1364 3240 4864 6680 8690 9919
1376 3261 4971 6713 8836 9968
1408 3447 5106 6818 8857
1533 3483 5134 7111 8888

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 169817
2nd Prize Rs.7000/- 71816
3rd Prize Rs.3500/-
14849 25548 36530 47195 58298
58606 69349 71334 82200 93265
4th Prize Rs.200/-
0430 0641 0753 1631 1719
2724 2897 3128 3191 3574
5th Prize Rs.100/-
0434 0447 3126 3973 4883
5322 6105 6381 7288 9310
6th Prize Rs.50/-
0020 1949 3670 5379 7040 8749
0047 1954 3680 5450 7068 9001
0192 2012 3812 5562 7103 9018
0198 2037 3859 5687 7206 9157
0317 2100 3882 5701 7460 9199
0497 2423 3891 5864 7492 9204
0687 2551 3933 6155 7502 9216
0923 2643 3954 6256 7591 9220
1107 2778 3957 6302 7751 9256
1344 2822 4287 6365 8080 9353
1400 2862 4538 6397 8137 9509
1483 2870 4566 6407 8189 9589
1534 2913 4677 6578 8235 9895
1641 3171 4683 6605 8364 9974
1835 3446 4826 6622 8404 9985
1911 3568 4875 6666 8499
1917 3582 5231 6672 8619

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 292567
2nd Prize Rs.7000/- 81602
3rd Prize Rs.3500/-
13176 13642 24379 24887 35514
46432 57779 68775 79198 79613
4th Prize Rs.200/-
0480 1130 1467 3059 3834
5390 5779 6147 6774 6933
5th Prize Rs.100/-
0303 1127 1711 3066 4917
5563 5829 5863 6036 9628
6th Prize Rs.50/-
0171 1350 3758 5334 6893 8567
0259 1374 3837 5393 6902 8620
0472 1552 3866 5517 7058 8705
0568 1650 3951 5542 7329 8715
0592 1681 4003 5927 7362 8878
0718 2051 4118 6032 7470 8957
0819 2201 4190 6137 7536 9134
0823 2520 4429 6208 7558 9235
0847 2621 4445 6397 7695 9377
0980 2895 4516 6518 7843 9506
1074 2921 4527 6623 8070 9510
1114 3207 4554 6783 8163 9572
1202 3360 4793 6795 8211 9676
1216 3395 4819 6802 8255 9693
1218 3437 4824 6847 8428 9892
1259 3513 4976 6866 8455
1291 3518 5282 6890 8494




మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కు దుర్గమ్మ చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఇఒ కెఎస్ రామారావు

# దుర్గమ్మ సన్నిధిలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**ఇంద్రకీలాద్రి, నవంబరు 29, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో సహా దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. వీరికి వేదాశీర్వచన మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం అందచేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్ రత్నరాజు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

# కుదిపేస్తున్న అదానీ

>> మొత్తం ధ్వజమెత్తారు. దేశం యావత్తుప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పెద్దలసభలో ఇలాంటిపరిణామాలు మంచి పద్ధతి కాదని ఈ వైఖరి ఎప్పటికీ ఆమోదనీయం కాదని పేర్కొంటూ ఛైర్మన్ రెండో తేదీకి అంటే సోమవారానికి వాయిదావేసారు. అదేవిధంగా లోక్‌సభలో కూడా ఇదే తీరు కొనసాగింది. సభ ప్రారంభంలోనే నిరసనలుచేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకువచ్చారు. అదానీ వివాదం, యుపి సంభాల్ హింసపై చర్చలు జరపాలంటూ ఇండియా కూటమి పట్టుబట్టింది. కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీల ఎంపిలు సభలో పెద్దఎత్తున నినాదాలుచేస్తూ అదానీని ప్రభుత్వం రక్షిస్తోందని, తక్షణమే విచారణచేపట్టాలని, ముందు అరెస్టుచేయాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాల సమయంలో రెండుప్రశ్నలను టేకప్ చేసినా పదినిమిషాలకే మళ్లీ సభను వాయిదావేసారు. పునఃప్రారంభం అయినప్పటికీ మళ్లీ అదే పరిస్థితి నెలకొనడంతో సోమవారానికి లోక్‌సభను వాయిదావేసినట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అమెరికాలో సాక్షాత్తూ న్యాయశాఖ అభియోగాలు నమోదుచేసినా కేంద్రప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని, తక్షణమే ఈ వ్యవహారంపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించడంతోపాటు జెపిసిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.

# తుఫానుగా మారనున్న వాయుగుండం

>> పయనించి నవంబర్30న మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి దగ్గర కారైకాల్ మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో తీరం దాటే అవకాశముందని పేర్కొన్నారు. తుపాను తీరందాటే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలువీచే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావంతో ఏపీలోని నెల్లూరు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్షసూచనలు ఉన్నాయన్నారు.తుపానుకు పెంగల్‌గా నామకరణం చేశారు. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక మిగిలిన అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

>> 20న శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడంతో ఈ కమిటీ ఏర్పాటుకు అడుగు పడినట్లు స్పీకర్ తెలిపారు.కమిటీ ఛైర్మన్: జ్యోతుల నెహ్రూ , కమిటీ సభ్యులు: బొండ ఉమామహేశ్వరరావు , వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కే.కె. రంగారావు, దాట్ల సుబ్బరాజు గార్లను నియమించారు. కమిటీ సమగ్ర విచారణ జరిపి, రెండు నెలల లోపు విచారణ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఇది ఒక కీలక అడుగుగా ఆయన అభిప్రాయపడ్డారు.

# పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

>> న్నారు. ఇప్పటివరకు ఖాళీల భర్తీలో ఉద్యోగుల నియామకంలో తీవ్ర జాప్యమవుతోంది. బేరం కుదిరేవరకు కమిషనర్ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులు ఖాళీలను భర్తీ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు అధికారులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ఉదాహరణకు పంచాయతీరాజ్ గ్రామీణీభివృద్ధిశాఖలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో వచ్చే ఏడాది ఏర్పడే పోస్టుల ఖాళీలపై ముందుగా నివేదిక సిద్ధం చేస్తారు. ఆయా ఖాళీల్లో పదోన్నతులపై నియమించబోయే ఉద్యోగులు అధికారులకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ల కమిటీ నుంచి ఆమోదం తీసుకుంటారు. ఉద్యోగ విరమణ ద్వారా పోస్ట్‌ఖాళీ అయిన స్థానంలో పదోన్నతిపై ఆ తరువాత స్థానంలోని వారిని నియమిస్తారు. ఈ విధంగా ఖాళీల భర్తీలో జాప్యాన్ని నివారిస్తారు.

# 7న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి లోకేష్



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ విద్యా, ఐటీ, మానవవనరు శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానిస్తూ ఆయన లేఖ విడుదల చేశారు. ఈ సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ, సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా..అంతా ఒకే పాఠశాలలో కాకుండా, వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. మీ పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం అని మంత్రి లోకేశ్ ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు.

# సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

>> బాబు ప్రభుత్వాన్ని ప్రజలు పోల్చి చూస్తున్నారని, ప్రతి ఇంట్లో ఈ అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఓటమితో నైరాశ్యంలో ఉన్న పార్టీ శ్రేణులకు భరోసానిస్తూ వైఎస్ జగన్ ఇలా మాట్లాడారు. మనలో పోరాట పటిమ సన్నగిల్లకూడదు. ప్రతిపక్షంలో ఉండడంతో కష్టాలు ఉంటాయి. నష్టాలు ఉంటాయి. కష్టకాలంలో ఉన్నప్పుడు మనకు ఒక పరీక్ష. కష్టమొచ్చిన సమయంలో నన్ను గుర్తు చేసుకోండి. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. బెయిల్ కూడా ఇవ్వలేదు. చివరకు ప్రజల అండగా ముఖ్యమంత్రి అయ్యా అని మాజీ సీఎం వైఎస్ జగన్ గుర్తుచేసుకున్నారు.భవిష్యత్ కార్యాచరణపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు.సంక్రాంతి తర్వాత పార్లమెంట్ యూనిట్‌గా జిల్లాల్లో పర్యటిస్తా. ప్రతి బుధ,గురువారం జిల్లాల్లోనే ఉంటా. రెండు రోజుల కార్యకర్తలతో మమేకం అవుతా. పూర్తిగా కార్యకర్తలకే కేటాయిస్తా అని ప్రకటించారు. కార్యకర్తలతో జగనన్న. పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం అనే పేరుతో కార్యక్రమం నిర్వహిస్తాం అని వెల్లడించారు.

# 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!

>>తోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసింది.ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశారు. సిట్ బృందం ఇప్పుడు చేపట్టే కీలక దర్యాప్తులో అక్రమాలు ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే. గత రెండేళ్ళలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనే ప్రశ్నలకు పోటు కార్మికుల నుండి సమాధానం రాబట్టిన సిట్ తదుపరి బాధ్యులను గుర్తించే పనిలో ఉంది.జంతువుల కొవ్వు పందికొవ్వు, గొడు కొవ్వు,చేపనూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తీసిన నూనె కలిపిన నెయ్యితో తిరుమల లడ్డూలు తయారుచేశారని గుజరాత్ ల్యాబ్ నివేదికలలో ఇప్పటికే వెలుగుచూడటం వరకు తిరుమల లోని ల్యాబ్‌లోని అధికారులుగానీ, పోటు కార్మికులు, మార్కెటింగ్ విభాగం ఎందుకు గుర్తించలేదనే కోణంలో సిట్ సమాచారం సేకరించింది.మరీ గత ఐదేళ్ళలో ఇంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినాతిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనే సమాధానాలు కోసం టిటిడిలో మార్కెటింగ్ విభాగం, పోటు విభాగం అధికారులను విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా తిరుమల లోని పోటులో బూంది, లడ్డూ తయారీలో ప్రస్తుతం కీలకంగా ఉన్న ఉద్యోగులపై వేటు వేస్తారా? లేక గతడిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది నెలకొన్న పెద్దట్విస్ట్.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చతుర్దశి ఉ.10.30
విశాఖ మ.12.34
వర్జ్యం సా.4.52-6.35
దు.ఉ.6.29-8.02
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కార్యరూపాన్ని ఏ మాత్రం సంతరించుకోవు. ముఖపరిచయస్తుల ద్వారా ఉపకరించే విషయాలను తెలుసుకొంటారు.

**వృషభం:** పెరుగుతున్న ధరలు, వనరులు రాబడి వంటి ఆర్థిక అంశాలు ఆలోచంప చేస్తాయి.విందు, వినోదాలు.

**మిథునం:** సంతాన క్షేమాన్ని వారి అవసరాను దృష్టిలో ఉంచుకొని కొంత ధనాన్ని వారిపేరు మీద మదుపుచేస్తారు.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెంపొందుతుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం:** అరచేత వైకుంఠం చూపి మిమ్మల్ని మోసగించాలనుకునేవారు భంగపడతారు.

**కన్య :** కట్టుదిట్టమైన ప్రణాళికలను రూపొందించు కోగలుగుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**తుల :** ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. ప్రభుత్వపరమైన కార్యక్రమాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** వెండి, బంగారం వంటి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** వ్యక్తిగత కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైన దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** విదేశాలలోని మీ వారి ఉన్నత స్థితి, వారు మీ పట్ల కనబరిచే ఆదరాభిమానాలు మిమ్మల్ని సంతోషపరుస్తాయి.

**కుంభం:** కుటుంబ సభ్యుల ప్రోద్బలం వలన ఒకరికి అయిష్టంగానే ఆర్థిక సహాయం చేయవలసి వచ్చే సూచనలు.

**మీనం :** ఒక వర్గంతో ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేసుకోవడానికి రాయబారాలను సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత , ప్రస్తుత సీఎం చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. సీఐడీ తరపున నేరుగా కోర్టుకు హాజరై వాదనలు వినిపించేందుకు కొంత సమయం ఇవ్వాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని గతంలో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది.




## జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది

### - సమాచార ప్రజా సంబంధాల మంత్రి కొలను పార్థసారథి

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు హెల్త్ కార్డులు వంటి సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు,ఇవ్వడమా, గృహాలు నిర్మించి రుణప్రతిపాదికని ఇవ్వడమా అనే విషయం ఆలోచిస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఒక స్థిరమైన ఆలోచనతో ఉన్నారన్నారు.గతంలో చంద్రబాబు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నారన్నారు.ఇప్పుడు అదే విధానం అవలంభించే అంశం ఆయన పరిశీలిస్తున్నారన్నారు.జశుక్రవారం సెక్రటేరియట్ లో జర్నలిస్టు సంఘాలు సంఘాల నాయకులతో జరిగిన విస్తృత సమావేశాలలో జర్నలిస్టు సంక్షేమానికి సంబంధించి విస్తృతంగా చర్చించారు. త్వరలో అక్రిడేషన్ పాలసీ రూపొందించి అర్హులైన వారికి అక్రిడేషన్ తో సహా ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తామని పి ఎం ఏ వై 2.0 లో అర్హులైన వారికి ఇల్లు కట్టించి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారికి విన్నవించి ప్రభుత్వంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హెల్త్ కార్డులు అందించడం జర్నలి స్టులపై దాడులను నిరోధించడం ఇతర సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. పత్రికలు ప్రసార సాధనాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడం ద్వారా సహకరించాలని కోరారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని నిర్వహించడంలో దానిపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆరోగ్యకరమైన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలని మీడియా ప్రతినిధులను ఆయన కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుచితంశాలను ప్రోత్సహించవద్దన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో జర్నలిస్టులను చేర్చాలనే ప్రతిపాదన కొందరు జర్నలిస్టులు తెచ్చారన్నారు. అయితే హెల్త్ కార్డు విధానం బాగుందనే వారు అధికంగా ఉన్నారన్నారు.హెల్త్ కార్డుకు సంబంధించి జర్నలిస్టుకు పూర్తిగా ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎన్‌డిపిఎస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి: ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** డ్రగ్స్ తీసుకున్నాం సరఫరా చేసినా నేరమేనని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. ఏపీలోగంజాయి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ పర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. డ్రగ్స్ గంజాయి నివారణపై అవగాహన అవసరం. నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి. విద్యార్థులు, యువతకు త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్నవారికి ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయి. రూ.2 లక్షలకు పైగా జరిమానా కూడా విధించే అవకాశముంది. ఒకసారి ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుంది అని వివరించారు.

## హంగు ఆర్భాటాలకు దూరంగా సిఎం పర్యటన: మంత్రి పయ్యావుల కేశవ్



**రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:** రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలో నేమకల్లు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన హంగు ఆర్బాటాలు లేకుండా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేమకల్లు గ్రామంలో ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటన ముఖ్యఉద్దేశం రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజలతో మమేకమై ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షుణంగా పరిశీలించి తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యఉద్దేశమన్నారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలు అంటే హంగు ఆర్బాటాలతో వేలాది మందిని జనాలను తరలించి వేల సంఖ్యలో డ్వాక్రా మహిళలను తరలించి అందుకు బిన్నంగా సాదా శీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల ఫించన్ల పంపిణీ సందర్భంగా ఒక గ్రామం ఎంపిక చేసుకుని దేవాలయం వద్దో, రచ్చబండ వద్దో సమావేశం నిర్వహించుకొని ప్రజలతో సంక్షేమ పథకాలపై వారికి ఉన్న సమస్యలపై పూర్తిగా క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో అని తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రిని చూడటానికి వేలాది మంది తరలివస్తుంటే వారిని రావద్దని చెప్పడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే సంక్షేమ కార్యక్రమాలైన ఫించన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి నెలలోనే ఫించన్లు రూ.7వేలు లబ్ధిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి పథకంలో భాగంగా గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన రోడ్ల మరమ్మత్తులను నిధులు విడుదలచేసి జనవరిలోగా గుంతలు లేని రోడ్లుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వమని , అభివృద్ధి సంక్షేమం సమానంగా తీసుకెళ్లే ప్రభుత్వమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన నియోజకవర్గం అభివద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో భైరవాణితిప్ప ప్రాజెక్టు, హెచ్చెల్సీ ఆదునీకరణ కోసం రూ.35కోట్లు నిధులు రాబట్టుకోవడంలో కృషి చేశారన్నారు. రాయదుర్గం అభివృద్ధి కోసం నేడు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా ముఖ్యమంత్రికి సమగ్ర నివేధిక అందించనున్నట్లు, ఆయనే కాకుండా జిల్లాలోని మంత్రిలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కాదులూరు మోహన్‌రెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పడంలో దిట్టగా నిలిచిన జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి :షర్మిల

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** అదానీతో జగన్ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగానూ చరిత్రే అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో జగన్‌పై పలు అభియోగాలు చేసారు. రూ.1750 కోట్లు సీఎంకు ముడుపులు ఇవ్వడం చరిత్రే అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అబద్దాలను అందంగా అల్లినందుకు జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని తీవ్రంగా వ్యాఖ్యానించారు.సన్మానాలు కోరుకునే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు జవాబివ్వాలని డిమాండ్ చేశారు. యూనిట్ ధర రూ.2.14 ఉంటే జగన్ రూ.2.49 కు కొన్నారని పేర్కొన్నారు. ఎక్కువ ధర చెల్లించి కొన్నందుకు జగన్‌ను సన్మానించాలా ? అని ప్రశ్నించారు. అదానీ వద్దగుజరాత్ రూ.1.99 పైసలకే విద్యుత్ కొనుగోలు చేసింది. మీరు యూనిట్‌కు 50 పైసలు ఎక్కువ పెట్టి కొన్నారు. అదానీతో ఒప్పందానికి మిగిలిన రాష్ట్రాలు ముందుకు రాలేదు. ఆగమేఘాలపై ఒప్పందం చేసుకున్న జగన్‌ను సన్మానించాలా? సీఎంను వ్యాపారవేత్తలు గోప్యంగా కలవడం ఎక్కడైనా ఉందా? ఎవరూ కొనని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్రే. గంటల్లోనే కేబినెట్ సమావేశం పెట్టడం చరిత్రే . ప్రజాభిప్రాయం లేకుండా ఒప్పందాలకు ఆమోదం చరిత్రే . అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడమూ చరిత్రే , ఒక వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్ర ప్రజలపై భారం మోపుతారా? ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్రే. ప్రపంచమంతా మీ అవినీతి గురించి మాట్లాడుకోవడం చరిత్రే. ప్రపంచ అవినీతిపరుల జాబితాలో మీ పేరు చేరడం పెద్ద చరిత్రే. అమెరికాలో కేసులో తన పేరు ఎక్కడుందని జగన్ బుకాయిస్తున్నారు. ఏపీ సీఎం అంటే ఆనాడు జగన్‌మోహన్‌రెడ్డి కాదా అంటూ ప్రశ్నించారు.

## సీమలో ప్రారంభమైన రైల్వే పోస్టల్ బ్యాలట్‌ల పోలింగ్



**గుంతకల్లు రైల్వే,నవంబరు 29,ప్రభాతవార్త** మహిమాన్విత బారతావణిలో అత్యధికంగా పన్నెండు లక్షల మందికిపైగా కార్మికులు పనిచేసే రైల్వే మంత్రిత్వ శాఖలో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రక్రియను డివిజనల్ ప్రిసైడింగ్ అధికారి సుధాకర్,సహాయ ప్రిసైడింగ్ అధికారి జయశంకర్ చౌహాన్,డిపిఓ క్యాప్రిల్ అరోరాలు శుక్రవారం లాంచనప్రాయంగా ప్రారంభించారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని 14,359మంది ఓటర్లు ఉండగా ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌కై 158మంది సిబ్బంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది,శిక్షణలో ఉన్న సిబ్బంది, రన్నింగ్,ఎస్కార్ట్,టిక్కెట్ చెకింగ్ సిబ్బంది,డిప్యూటేషన్‌లలో పనిచేస్తున్న రైల్వే సిబ్బంది తమ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా శుక్రవారం(ఈనెల 29)నుంచి డిసెంబరు 6వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్,ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున,రాజశేఖర్,ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే నదీహారతులు: ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహించే నదీ హారతులను నభూతో అన్నట్లు నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సుధీర్‌రెడ్డి ఆలయ అర్చకులు, ఇఓ టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డితో కలసి స్వర్ణముఖి నదీ తీరాన ఏర్పాట్లును అక్కడి వాతావరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరామమందిరం,రాఘవేంద్ర స్వామి మఠం మధ్యలో స్నానఘట్టాలకు సంబంధించి అపరిశుభ్రంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ అధికారులకు పలు సూచనలు చేసారు. ఓ వైపు పరిశీలనలు సూచనలు మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో భారీ వర్ష సూచనలతో అధికారులు బిక్కు బిక్కుమంటున్నారు. అయితే నదీ హారతులకు సంబంధించి మహిళల్లో ఉత్సాహం కనబడుతుంది. కార్తీక మాసం చివరి రోజు జీవనది స్వర్ణముఖి నదిలో దీపాలు వెలిగించుకొనుటకు దేవస్థానం అవకాశం కల్పించటంతో మహిళల్లో ఆనందం కనబడుతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్ర మాలు నదీ హారతులు. సాధా రణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్క ాలు నిర్వ హించటం ఆనవాయితి. కానీ శ్రీకాళహస్తీశ్వ రాలయానికి ఉత్తర వాహినిగా ప్రవహించే స్వర్ణముఖి నదిలో ప్రతి ఏడాది పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కొత్త ఇఓ టి.బాపిరెడ్డి, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు సారథ్యంలో నదీ హారతులు నిర్వహిస్తున్నారు. కాబట్టి భక్తులు మెచ్చె విధంగా మహిళలు నచ్చే విధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంత దూరం నుంచి అయినా భక్తులు నదీ హారతులు వీక్షించే విధంగా ఎల్ఇడి టివిలు, లేజర్‌బీంలను ఏర్పాటు చేయాలని దేశించిన ఎంఎల్ఏ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఇఓ ఎంఎల్ఏకు వివరించారు.ఇక భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఎల్ఏ మీడియాకు వివరించారు.ప్రతి పది అడుగులకు ఒక మఫ్టీ పోలీసు గస్తీ ఉంటుందన్నారు.ఈమేరకు జిల్లా ఎస్పి, స్థానిక డివైయస్‌పికి వివరించామని ఎంఎల్ఏ తెలిపారు. వాహనాలను పార్కింగ్ చేయటానికి ప్రత్యేక స్థలం కేటాయించినట్లు ఎంఎల్ఏ తెలిపారు.


నదీ హారతుల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు జెకె గ్రూప్ సుముఖత


సమావేశంలో మాట్లాడుతున్న కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి::** ప్రతిష్టాత్మక జెకె గ్రూప్ ప్రతినిధులు రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక, తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని జెకె గ్రూప్ బావించినప్పటికీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలోని ఐదో బ్లాక్ లో ఉన్న మంత్రి కార్యాలయంలో జెకె గ్రూప్ ప్రతినిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అవకాశాలు, తాము స్థాపించాలని అనుకుంటున్న పరిశ్రమలకు అనువైన వాతావరణం, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ సూచన మేరకు వారు పుట్టపర్తి జిల్లా లోని ఏరో స్పేస్ పార్క్ లో తాము పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్క్ లో ఉన్న అవకాశాలు భౌగోళిక పరిస్థితులు, రవాణా, ఇతర మోలిక సదుపాయాల గురించి చర్చించి తాము ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ శాఖ కార్యదర్శి యువరాజ్ ను జెకె గ్రూప్ ప్రతినిధులు ఏరో స్పేస్ పార్క్ లో భూమిని పరిశీలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్కులో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఫిలిప్స్ ఇండియా గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం గల సిబ్బందిని తయారు చేసేందుకు తాము సుముఖంగా ఉన్నామని తెలియజేశారని మంత్రి వివరించారు.

# తిరుపతి సమాచారం

## లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అంతా శుభం కలగాలి

### - ప్రత్యేక అభిషేకంలో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** మహిమాన్వితమైన లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి శుభాలు కలగాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కార్తీకమాసం స్వాతితిరునక్షత్రం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో అలిపిరి నడకదారిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని అలంకరించి కర్పూరహారతులు ఇచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పాల్గొన్నారు. తిరుమల ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం,భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వయంగా చౌదరి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

## డిసెంబర్ 11న గోవాలో నటి కీర్తి సురేష్ వివాహం

### -శ్రీవారి ఆశీస్సులు కోరానన్న నటి



**తిరుమల,నవంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** త్వరలోనే తాను పెళ్ళిచేసుకోబోతున్నానని, డిసెంబర్ 11,12తేదీల్లో గోవాలో తన వివాహం జరుగుతుందని సినీనటి కీర్తిసురేశ్ ప్రకటించారు. పెళ్ళి ముహూర్త సమయం దగ్గరపడుతుండ టంతో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కోవడానికి వచ్చానని ఆమె తెలిపారు. తాను నటించిన బేబీజాన్ చిత్రం త్వరలోనే విడుదల కానుందని వెల్లడించారు. ఇటీవల కీర్తి పెళ్ళిపై వస్తున్న వార్తల గురించి మీడియాప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పష్టంగా సమాదానమిచ్చారు. గోవాలో తన వివాహం చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీతో జరుగుతుందన్నారు. ఇప్పటికే తన కుటుంబం,పెద్దలను ఒప్పించినట్లు చెప్పారు. స్వామివారిని శుక్రవారం ఉదయం దర్శించుకుని ఆశీస్సులందుకోవడం శుభపరిణామమన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి ప్రవేశించిన కీర్తిసురేశ్ విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటితో అభిమానులు ఫోటోల కోసం ఎగబడ్డారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి

### - శాసనసభ ఉప సభాపతి రఘురామరాజు



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉండి ఎమ్మెల్యే, శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు తెలిపారు. శుక్రవారం వేకువజామున ఆయన శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి అభిషేకసేవలో దర్శన ఏర్పాట్లు చేశారు.రంగనాయకులమండపంలో వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉపసభాపతి హోదాలో తొలిసారిగా ఆయన శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.


## తిరుమలలో జోరువాన



**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం ఉదయం తిరుమలలో జోరువర్షం కురిసింది. గత రెండురోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. ఒక్కసారిగా జోరువానకురవడంతో భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో వాతావరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమలకొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## 'ఫెంగల్' తుఫానుతో భయాందోళనలో ప్రజలు!

### అన్నదాతల అందోళన



**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలు ఫెంగల్ తుఫానుతో వణికుతున్నాయి.ప్రస్తుతం ప్రకటించిన అల్పపీడనం తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ముందు నుంచి అప్రమత్తం చేస్తుండటంతో అధికారులు పరుగులు తీసి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల మొదటి వారమే బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను సమృద్ధిగా వర్షం కురుస్తుందని భావించిన రైతులకు నిరాశ మిగిల్చింది. అయితే ఫెంగల్ తుఫాను ప్రభావంతో శుక్రవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం అయినప్పటికి వర్షం జాడ తెలియలేదు. విపరీతమైన చలితో జనం గజ గజ వణుకుతున్నారు. మధ్యాహ్నం నుంచి అడపా దడపా వర్షం కురుస్తుంది. అయితే ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో నవంబర్ సాధారణ సగటు వర్షపాత 332 మి.మిలు వర్షం కురవాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు సగం కూడా నమోదు కాలేదు.నెల శనివారంతో పూర్తి అవుతుంది. అయితే సాధారణంగా ఇక్కడ నవంబర్ వర్షపాతం చివరి మూడు రోజుల్లో కురుస్తుంది. ప్రస్తుతం బంగాళా ఖాతంలో అల్పపీడనంతో వర్షాలని ప్రకటించారు.ఈ అల్ప పీడనం అయినా కాపాడుతుందో లేదో అని రైతులు ఎదురుచూస్తున్నారు.

అధ్వాన్నంగా మారిన రోడ్లు: శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాల్లో ఎటు చేసినా రోడ్లు ధ్వంసమయ్యాయి.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లపై గతుకులకు తట్టెడు మట్టి పోయలేదు. దాంతో అధ్వాన్నంగా మారిన రోడ్లు వర్షాలతో తటాకాలుగా మారాయి. శ్రీకాళహస్తిలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యాపాళెం, సత్యవేడు మండలాల్లో ఎటు చూసినా ధ్వంసమైన రోడ్లుతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

అన్నదాతల అందోళన: శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్టోబర్ మాసంలో సాధారణ సగటు వర్షపాతం నమోదు కాలేదు.దాంతో కొందరు నార్లు పోసుకోలేదు.

మరి కొందరు నాట్లు వేయలేదు. ఈ నెల 8 వ తేది నుంచి అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి.కానీ సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

వార్త

నువ్వు కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.

-వార్డ్ బగెహాట్

# పొంచి ఉన్న భూగర్భజల సంక్షోభం!

నీటిని నీలిబంగారం అంటారు. వాస్తవంగా చెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలి బంగారమే అత్యంత విలువైనది. గొంతు తడారి పోతున్న వ్యక్తికి కావలసిన గుక్కెడు నీళ్ల తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే ముఖ్యంగా వేసవిలో నీరు గగనమైపోతున్నది. వర్షాకాలంలో వానలు సమృద్ధిగా కురుస్తున్నా కొన్నిచోట్ల కుంభవృష్టి వానలకు వరదలు పొంగిపొర్లుతున్నా వేసవి వచ్చేసరికి నీటి కష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో భూగర్భమట్టాలు దిగజారిపోతున్నాయి.యేటేటా భూగర్భజల వినియోగం పెరిగిపోతుందనేందుకు ఊహించని రీతిలో కొత్తగా తవ్వుతున్న బోరుబావులను ఉదహరించవచ్చు. భూగర్భజలాల వాడకం ఎనభైశాతానికిపైగా వ్యవసాయానికి, పదిహేను శాతం పరిశ్రమలకు, తాగు నీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ పెరిగిపోతున్నా ఆ మేరకు భూగర్భజలాల పెంపునకు గట్టిప్రయత్నాలు జరగకపోవడం మట్టాలు భారీగా పడిపోతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా భూగర్భజలాల వినియోగం అంతకంతకు పెరుగుతున్నది. మరోకపక్క గోదావరి, కృష్ణా, గంగా, కావేరి,యమున లాంటి జీవన నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రాలపాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా యేటా దాదాపు మూడువందల ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలను దేశంలో వినియోగించుకుంటున్నారు. భారతదేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భ జలాల బ్లాకులు ఉండగా, వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగితా బ్లాకుల పరిధిలోకి చేరుకొని భూగర్భజలాలు మరింతగా అడుగంటిపోతాయి. దేశంలో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లకుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. ఇందువల్ల సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే. అయినా నీటి సంరక్షణ పద్ధతి పాటించకుండా నానాటికీ బోరుబావులు అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తుందని భూగర్భ శాస్త్రనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలను వృధాచేయడం కూడా జరుగుతున్నది. పంజాబ్‌లో డెబ్భైశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, తమిళనాడులో నలభైశాతంపైగా భూగర్భజలాలు వాడుతున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశవనరుల్లో అరవై శాతంపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకు గతంలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో యేటా నలభైలక్షల కోట్లలీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తుండడంతో సముద్రమట్టాల్లో దాదాపు ఐదు శాతం పెరుగుదల నమోదైందని గతంలో జరిగిన ఒక అధ్యయనంలోబయటపడింది. మరోకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రప్రభుత్వం అంగీకరించడం కలవరపరిచే పరిణామం. గతంలో పార్లమెంటులోనే ఒకప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224జిల్లాల్లో ఫ్లోరైడ్, 162జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లోని భూగర్భజలాల్లో పాషాణం స్థాయి అధిక శాతంలో ఉన్నదని వెలుగుచూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పరిస్థితిమరింత తీవ్రంగా ఉంది.ప్రధానంగా పాషాణంలాంటి లోహాలను భూగర్భజలాల నుంచి తొలగించడం కష్టంగా మారుతుందని అధికారవర్గాలుఅంగీకరిస్తున్నాయి. ఉచిత విద్యుత్ సరఫరా కూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. చట్టాలు నిబంధనలు ఎన్నిఉన్నా అంతగా అమలుకాకపోవడంమరో కారణంగా చెప్పొచ్చు. కొన్నిపరిశ్రమలు ప్రధానంగా శీతల పానీయాలు,మద్యం తయారీ కంపెనీలు భారీస్థాయిలో భూగర్భజలాలు వినియోగించుకుంటున్నాయి. ఇంకొకపక్క దేశవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో వాడకం పెరిగిపోతున్నది. అదేస్థాయిలో వృధా కూడా అదుపు లేకుండాపోతున్నది. పాలకుల్లో చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహనలోపంకారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతుందనే విమర్శలను కొట్టివేయలేం. భూగర్భజలాల మట్టాలను పెంపునకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్‌కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువుల్లో, కుంటల్లో పూడికలు తీ యించి మరమ్మతులు చేయించడంతో చాలా ప్రాంతాల్లో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు.కానీ అవి వాడుతున్న భూగర్భజలాల మట్టాలను భర్తీ చేయలేకపోతున్నాయి.అందుకే వేసవిలో తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజలాల మట్టాలు గణనీయంగా పడిపోతున్నాయి. సాగునీటి సంగతి దేవుడెరుగు గుక్కెడు మంచి నీళ్లకోసం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా పాలక పెద్దలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలు చేసి అమలైపోతాయని చేతులు దులుపుకుంటే సరిపోదు. ఆ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందు కు అవసరమైన సిబ్బందిని నియమించి పటిష్టమైన ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలి.

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్స్పియర్

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.



గౌతమ బుద్ధుడు

# జీతభత్యాల్లేని సేవలెన్నాళ్లు?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవచేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏకోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు,కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూఏళ్లతరబడి సేవలు అందిస్తున్నకార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినే అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదనేది ఎన్నోసార్లు రుజువైంది.**

దామెర్ల సాయిబాబ

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణా తరగతులంటారు, పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు, బహిరంగ సభలకుజనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతభత్యంలేని ఈ కంచిగరుడసేవ ఇంకెన్నాళ్లు అనుకునేవారి సంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇల్లు వళ్లూ గుల్ల చేసుకొంటున్నారు. ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనేఉన్నారు.గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగిన వారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాలుగా తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తూ.చతప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషి చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం,ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. మొన్న జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ఏమాత్రం యువకులకు ప్రాధాన్యత ఇచ్చారో తెలియంది కాదు. టిక్కెట్లు ఇచ్చిన కొద్దిమందిలో కూడా నేతల వారసులే తొంభై శాతం పైగా ఉన్నారు. ఇలా ఏ ఎన్నికలనైనా తీసుకోండి యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకులు ముందుపెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యేళ్ల తరబడి పార్టీ సేవలో మునిగి తేలుతున్న సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు.పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ,మండల స్థాయి పదవులకు కూడా ఈ సాంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవమేకావచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపిక చేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాల కోసమే అన్వేషణ.ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్ప ప్రజలకు,పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగ

## ఒక్క మాట

బలం ఉన్నవారు మాత్రమే ఈ విష వలయంలో నెగ్గుకు రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆ వైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధంలేనివారు నేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి.వార్డు మెంబర్‌గా కూడా పోటీచేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు.ఇదేదో కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. కానీ ఈసంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలుమార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది.ప్రత్యర్థి పార్టీలో ఉండి విమర్శలు కురిపించి తెల్లవారే సరికి పార్టీమార్చి అధికారం వైపు మొగ్గుచూపుతున్నారు. కప్పదాట్లకు కళ్లెం వేసేందుకు చట్టం తెచ్చారు. తాళం వేసితిమి గొళ్లెం పెట్టడం మరిచిపోయినట్లుగా ఉంది చట్టం పరిస్థితి. ఒక పథకం ప్రకారం ముందుచూపుతో చట్టాన్ని ఇలా చేశారేమోకానీ ప్రయోజనంలేకుండా పోతున్నది. కప్పదాట్లను కట్టడి చేయలేకపోతున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న కప్పదాట్లను పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కలుగుతుంది. ప్రత్యర్థి పార్టీలో ఉంటూ తమ పార్టీని, నేతలను ఇష్టానుసారంగా, చివరకు వ్యక్తిగతంగా విమర్శించిన నేతలు రాత్రికిరాత్రే పార్టీని మార్చి తమ పార్టీలోకి వచ్చి, పదవులు వెలగబెడుతుంటే వారిని మోయాల్సిరావడం కొందరు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలాంటి దురదృష్ట పరిస్థితుల్లో శిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలు ఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ,ప్రజాసేవల గురించి శిక్షణఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూగోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి.కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలు కూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమ వ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరి కొందరు వారసులపై వాత్సల్యంతో వారినిఎన్నికల్లో దింపేందుకు తమవంతు కృషిచేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీల మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమంటూ కార్యకర్తలతో అన్నిపార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంతమంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా?వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నోవాస్తవాలుతెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొని ఉంది.ఇక క్రమశిక్షణ అన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతి బీరకాయలోని నీతి చందంగా మారిపోయింది.ఒక్క విషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడేకదా అని సర్దుకుపోతే మళ్లీమళ్లీ ఇవిజరుగుతూనే ఉంటాయి.పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతికాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైన పార్టీలు, నేతలెందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యంవచ్చింది. ప్రతి నాయకుడి పార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్టవేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన,వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరునేతలే. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ వారెవరో? వారి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటి కైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి.పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవచేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏకోణంలో చూసినా ధర్మం కాదు.కనీసం మార్కెట్ కమిటీలు,అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు,కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవులఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకుప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్ప దాట్లకు పాల్పడిన వారినే అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి.కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియందికాదు.కార్యకర్తలులేని పార్టీపునాదుల్లేని భవనంలాగాఎప్పటికైనాకూలిపోయి కనుమరుగు కాకతప్పదనేది ఎన్నోసార్లు రుజువైంది. •

# ఉధృతం అవుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. శాంతి చొరవకు ఒక్క భారత్ తప్పా ఏ దేశం ముందుకు రావడం లేదు. ఉక్రెయిన్ మాత్రంయుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది. కాని రష్యా ఖండాంతర దాడితో ఉక్రెయిన్‌ను బెంబేలెత్తించింది. దీనికితోడు ఉత్తర కొరియా సేనలు కూడా రష్యాకు బాసటగా నిలిచాయి. ఉత్తర కొరియా సేనలు రష్యాకు రావడంతో యుద్ధం తీవ్రరూపం దాల్చింది. అమెరికా, ఉక్రెయిన్‌కు అండగా నిలబడటంతో రష్యా తెలివిగా ఉత్తర కొరియాను తెరపైకి తెచ్చింది. ఉత్తర కొరియాకు అమెరికా అంటే గిట్టదు. అందుకే పుతిన్ ఈ కార్యాచరణకు పూనుకున్నాడు. దానికి తగ్గట్లుగానే ఉత్తర కొరియా ఉక్రెయిన్‌పై దాడికి సహకరించింది. రష్యా ఎంత భయంకరమైన క్షిపణులు ప్రయోగిస్తే దానికి రెట్టింపుగా అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసింది. వాటితోనే ఉక్రెయిన్ రష్యాపై దాడి చేస్తోంది. ఇలా దేశాలు అభివృద్ధిపై దృష్టి సారించకుండా, పౌరుల సంక్షేమం పట్టించుకోకుండా దేశ ప్రగతికి ఆటంకం కలిగిస్తున్నాయి. ఉత్తర కొరియా ఎప్పుడైతే రష్యాకు మద్దతు ఇచ్చిందో చైనా కూడా రష్యాకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవచ్చు. ఉత్తర కొరియా, చైనాలు అమెరికాతో నేరుగా యుద్ధం చేసే సాహసం లేక పరోక్షంగా ఉక్రెయిన్‌కు సహాయపడుతూ యుద్ధాన్ని మూడవ ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లారు. ఇది చాలా ప్రమాదకరం. చైనా, ఉత్తర కొరియాకు సరిపడని దేశాలు ఉక్రెయిన్‌కు సహాయపడవచ్చు. ఇది ఊహించని పరిణామం. ఇటీవలే ఉత్తర కొరియా సైన్యం మా ప్రాంతంలోని అతి పెద్దదైనా నిప్రో నగరంపై దాడి చేసింది. నిప్రో ఉక్రెయిన్‌లో అతిపెద్ద ప్రాంతం. దానిపై ఉత్తర కొరియా, రష్యా సేనలు మిళితమై దాడి చేసి పరిస్థితులను అస్తవ్యస్తం చేశాయి. ఇది మాకు తీరని నష్టం అని జెలెన్స్కి వ్యాఖ్యానించాడు. రష్యా ఒక వైపు శాంతికి మేము సిద్ధం అంటూనే ఇలా దాడి చేయడం, నిజానికి రష్యాకు యుద్ధం ఆపాలని, శాంతికి బాటలు వేయాలని తలంపు లేనేలేదు. రష్యా శాంతికి విఘాతం కలిగిస్తుందని, యుద్ధ విస్తరణే దానికి ముఖ్యమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వాపోయారు. ఒక ప్రక్క భారత్ చేపట్టే చర్యలు ఓ కొలిక్కి రావడం లేదు. ప్రస్తుత అమెరికా నేత బైడెన్ రష్యాకు వ్యతిరేకంగానే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇస్తున్నారు. ఇదే యుద్ధ నివారణకు ఆటంకిగా తయారైంది. ఈ నిర్ణయంతోనే రష్యా భయంకరమైన క్షిపణి ప్రయోగించింది. రష్యా నిర్ణయం జెలెన్స్కికి ఆగ్రహం తెప్పించినట్లయింది. అంతటితో రష్యా ఆగక కివ్‌లోని అమెరికా కార్యాలయంపై దాడికి ఉపక్రమిస్తుందని పక్కా సమాచారంతోనే తమ కార్యాలయాన్ని అఘామేఘాలపై ఖాళీ చేసింది. ఇది ఇతర దేశాల కార్యాలయాల పై కూడా దాడి చేయవచ్చనే నెపంతోనే మిగతా దేశాలు కూడా తమ కార్యాలయాలను ఖాళీచేశారు. సంబంధాలు మెరుగుపరచుకోవాలనే సంకల్పంతో ఏర్పాటైనాకార్యాలయాలు ఇలా యుద్ధ భయంతో మూసుకుపోవటం శోచనీయం. వివిధ శిఖరాగ్ర సమావేశంలోను, దేశాలు పర్యటిస్తున్న నాయకులు తమ ప్రసంగాలలో అభివృద్ధే మా లక్ష్యమని చెప్పడం అంతా భూటకం అని తెలుస్తోంది. ఒక్క భారత్‌కే చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భయానకమే. నాయకులు పరిపాలనపై సమయం కేటాయించక దాడికి సమయం ఇచ్చి ఏ ప్రాంతంపై దాడి చేద్దామా అనే ఆలోచనతో ఉంటారు తప్పా ప్రగతి పట్టదు. అందుకే శాంతిని కాంక్షించే ప్రతి దేశం ముందుకు రావాలి. అందు నిమిత్తమే 2025, జనవరి 20 వ తేదీ అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేను అధికారంలోకి వచ్చిన తరువాత యుద్ధాన్ని ఆపి శాంతిబాట పట్టిస్తానని చెప్పడం గమనార్హం. ఆయన కృషి ద్వారా యుద్ధం తీవ్రంకాకుండ శాంతి ప్రక్రియకు మార్గం సుగమం అయితే అదే చాలు. ఇక యుద్ధం ఎంత మాత్రం ఉధృతం కాకుండా ట్రంప్ పైన గురుతరమైన బాధ్యత ఉంది. యుద్ధం ఆగిపోతే ప్రపంచ దేశాలు సైతం సంతోషిస్తాయి. ఆర్థికంగా బలపడతాయి. •

# రాజ్యాంగ నిర్మాతల ఆశలు అడియాశలేనా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్వతంత్ర భారతావనికి మూలస్తంభంగా మన రాజ్యాంగాన్ని భావిస్తాము. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించగా ప్రభుత్వాలకు కొన్నిఆదేశాలు కూడా ఇచ్చింది. ఈ మార్గదర్శకాలు లేదా ఆదేశాలు రాజ్యాంగం ప్రకటించిన పౌరులకు హక్కులైన ప్రాథమికహక్కులు కాపాడ్డానికి వాటిని సవ్యంగా అమలు జరపడానికి నిర్దేశింపబడినవి. నిర్దేశిక సూత్రాలు ఆర్టికల్ 38(2) ప్రకారం రాజ్యం లేదా ప్రభుత్వాలు ఆదాయ అసమానతను తొలగించాలి అందరికీ అవకాశాలు కల్పించాలి. ఈ అంశాలను పదేపదే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు అనేక సందర్భాలలో పదేపదే నొక్కిచెప్పింది. అయినప్పటికీ దీనికి భిన్నంగా దేశంలో బ్రిటిష్ రాజ్యాన్నిమరిపించే విధంగా బిలియనీర్ల రాజ్యం మనదేశంలో సంస్థాగతమైనది. ఇప్పుడు మనదేశం ఒకవైపు బిలినియర్ల రాజ్యంగామరొకవైపు నిరుపేదల అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం 2022 ప్రపంచ పేదలలో 14వంతు పేదలు మన దేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువ ఆదాయ అసమానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్ జపాన్ జర్మనీ సౌత్ ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమానతలు మనదేశంలో ఉన్నాయని ఆ రిపోర్ట్ తెలియజేసింది. ఉన్నత ఆదాయ వర్గాల ఒకశాతం జనాభా దగ్గర 22 శాతం జాతీయ ఆదాయం ఉండగా 10శాతం జనాభా దగ్గర 57శాతం జాతీయ ఆదాయం ఉన్నది. అల్పాదాయ వర్గాలు 50 దగ్గర ఉన్న ఆదాయాలు కేవలం 13శాతం మాత్రమే. ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం 2017లో 73 దేశ సంపద ఒక శాతం ధనికుల చేతుల్లోకి మాత్రమే పోయిందనీ తెలిపారు. వీరి దగ్గర 77దేశ సంపద ఉన్నట్లు అంచనా. బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారదోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయి. దేశంలో డెమోక్రసీ ప్లూటోగ్రఫీ గా మారిందా? దేశ పాలనలో అవినీతిపరులు కోటీశ్వరులు మహా కోటీశ్వరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారా? ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నాయి. మధ్య తరగతి పేదలుకొనే వస్తుసేవలపై పన్నులు పెరిగిపోతూ కార్పొరేట్లు కట్టేపన్నులు మాత్రం తగ్గిపోతున్నాయి. బిలియనీర్ల రాజ్యంలో పేదలకు ఉచితలేగా? మార్చి 2024లో వరల్డ్ యూనిక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధనా సంస్థ



వారు పరిశోధన పత్రాన్ని ప్రచురించారు. బ్రిటీష్ రాజ్యం నుంచి బిలియనీర్ల రాజ్యంగా భారత పరిణామం చెందుతున్నా దాన్ని వివరంగా తెలియజేసినారు. ఈ ప్రపంచ పరిశోధనా పత్రంద్వారా మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6శాతం పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1శాతం ధనికులు మనదేశ జాతి ఆదాయాన్ని 10శాతం చేజిక్కించుకుంటున్నారు.ఇది ప్రపంచ దేశాలలోనే ఎక్కువ. ఇంకా సంపద విషయానికొస్తే 2022-23లో ఒకేఒక శాతం ధనికుల దగ్గర 40.1శాతం సంపద ఉన్నది.అల్పాదాయ వర్గాలైన పేదలు 50శాతం, మధ్య తరగతి వర్గాలవారు 40శాతం మాత్రమే. వారి సంపద క్రమంగా దేశంలో తగ్గిపోతున్నది పేదలు నిరుపేదలుగాను ధనికులు మరింత ధనవంతులుగా మారుతున్నారు.1991లో నూతన ఆర్థిక విధానాలు చేపట్టినప్పుడు ఇద్దరేఇద్దరు ఉన్న మన బిలియనీర్లు ప్రస్తుతం 334మందికి చేరారు. ఆనాడు ఆ ఇద్దరు బిలియనీర్ల ఆస్తుల విలువ 26వేల కోట్లు మాత్రమే. నేడు ఉన్న 334 బిలియనీర్ల ఆస్తులు విలువ 159లక్షల కోట్లు. ఈ విధంగా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశలుఅడియాశలైనట్లే. ఆర్టికల్ 38(2), ఆర్టికల్ 39( సి) నిర్దేశిక సూత్రాలను మన పాలకులు నిర్లక్ష్యంచేసిన ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం ఆదాయఅసమానతలతో భారత్ ప్రపంచ దేశాలలో వెనుకబడిపోయినది. 1947లో దేశ తలసరి ఆదాయం250 రూపాయలు మాత్రమే నేడు ఒక లక్షాయాభై వేలరూపాయలుగా ఉన్నది. జాతీయ ఆదాయం మనదేశంలో పెరిగినందువలన తలసరిఆదాయం కూడా పెరిగినట్లు లెక్కలుంటాయి.కానీ ఆదాయం పొందనివారు దేశంలో 80కోట్లకు పైగా పేదలు ఉచితల వైపు పరు గులు పెడుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2022 ప్రకారం 121దేశాలలో 107వ స్థానం మనది. దేశంలో 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలకు ఆరోగ్యవంతమైన పోషక ఆహారం లభించలేదు. నేడు అత్యంత అసమానతలతో కూడుకున్న దేశం భారత దేశం 157 దేశాలలో 95వ స్థానంలో ఉన్నదని ప్రపంచ ఫేస్‌బుక్‌లో వివరంగా తెలియజేసినారు.తాగేందుకు మంచినీరు కూడా లభించిన దేశాలలో మన దేశం 122 దేశాలలో 120స్థానంలోఉంది. ఐదుట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదుగుతున్నదంటే ఇలాపెరుగుతున్న ఆదాయాలు ఎవరిజేబుల్లోకిపోతున్నాయి? 75వ రాజ్యాంగదినోత్సవం జరుపుకుంటున్న మన పాలకులు దేశ ప్రజలు ఎలా ఉన్నారో పాలకులు సాధించిందేమిటో సామ్యవాదతరహా సమాజం ఏమైందోడెమోక్రసీ ప్లూటోగ్రాసిగా మారుతున్నదో లేదో పాలకులు పరిశీలించకుంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ఆర్థికవ్యవస్థ వృద్ధిచెందినా తీరని ఆకలిబాధలు ఉన్నందున మన పాలకులు భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ముఖ్యంగా నిర్దేశిక సూత్రాలను పాటించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలుస్తున్నది. •

# ప్రజావాక్కు



### రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాలు రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న, రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాల కేంద్రాలలో ఇటీవల ఇద్దరు ఉపాధ్యాయులు మరణించారు. ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాలు వేసవిలో శిక్షణాతరగతులు నిర్వహించాలని, అదీ కూడా నాన్ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించాలని ఎన్నోసార్లు విన్నవించాయి. కానీ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పట్టించుకోకుండా రెసిడెన్షియల్ విధానంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.దీంతోఒత్తిడి,అనారోగ్య కారణాలతో ఉపాధ్యాయులు శిక్షణా కేంద్రాలలో చనిపోతున్నారు. రెసిడెన్షియల్‌శిక్షణా కార్యక్రమాలువద్దని కోరుతున్నప్పటికి ప్రభుత్వం మొండిగా నిర్వహిస్తూ ఉపాధ్యాయుల మరణాలకు కారణమవుతున్నది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### చదువుతోనే జీవితం

చదువుతోజ్ఞానంకలుగుతుంది,సమాజంలో గౌరవం పెరుగుతుందన్న నీతి వాక్యాలు సత్యదూరం కాకపోయినా డబ్బు సంపాదనకు ఇవే ముఖ్యమైనవికావు.అక్కినేని నాగేశ్వరరావు గారు విద్యలో రాణించలేకపోయినా నటనలో సరిపూర్ణతను సాధించి కీర్తిని గడించి కోట్లను కూడబెట్టుకున్నారు. ఇలా ఎన్నో రంగాలలో చదువులు లేకపోయినా రాణించారు. ఈ మధ్య సినీనటుల పారితోషికాలు ఎంతోవిని విస్తుపోయాము.అల్లుఅర్జున్‌నటన ఖరీదు సాక్షాత్తు మూడువందల కోట్ల రూపాయలట. తమిళనటుడు ఈ మధ్య రాజకీయ పార్టీని నెలకొల్పిన విజయ్ నటన విలువ రెండు వందల డబ్బై అయిదు కోట్లు.ఇలా పేరు పొందిన నటుల రెమ్యూనరేషన్లు వందల కోట్లలోనేఉన్నది. అంటే వీరు నటించిన సినిమాలు వేల కోట్లలో పాన్ ఇండియా పేరిట వసూలవుతున్నట్లేకదా.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### శాలువాల కప్పుడు కాలం!

ప్రస్తుతం రాష్ట్రంలో కండువాలు కప్పుడు తగ్గి శాలువాల కప్పుడు ఊపందుకుంది! అర్హతలేని వాళ్లకు పదవులు కట్టబెడితే నిబద్ధతలోపించి, బాధ్యత మరచి, పనికిమాలిన, పనిలేనివాళ్ల ఇళ్లకుపోయి మరీశాలువాలు కప్పుతున్నారు. ఈ కప్పుడు తంతుకి పరాయి రాష్ట్రాలకు, ఢిల్లీ వరకు కూడాపోతున్నారు!నేతలతీరు జుగుప్సాకరంగా మారింది.

-జి.ఆర్ కృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రత్యేక రైళ్లు పేరుకే

దక్షిణమధ్య రైల్వే అనేక రైళ్లను ఏళ్లుగా నడుపుతున్నా నేటికీ 'ప్రత్యేకమే'. ఇవి పేరుకే 'ప్రత్యేకం'. రైల్వే స్టేషన్లో ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తాయో చివరి నిమిషం వరకూ తెలియదు. తీరా రైలు వచ్చాక బ్యాగేజీ మోసుకుంటూ, పరుగెత్తుకుంటూ హడావుడిగా ప్లాట్ఫారంలు మారాలి.మార్గమధ్యంలోఎన్నిసార్లు ఆగుతుందో, ఆగినప్పుడు మళ్లీ ఎప్పుడు కదులుతుందో కూడా తెలియని పరిస్థితి. ప్రయాణికుడు అధిక చార్జీలు చెల్లించి మరీ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం చూడాల్సిన పరిస్థితులు ప్రత్యేక రైళ్లలో నెలకొన్నాయి. దక్షిణమధ్య రైల్వే మాత్రం వివిధ రూట్లలో అనేక సంవత్సరాలుగా "ప్రత్యేక" పేరుతో రైళ్లను నడిపి అదనపు చార్జీలు వసూలుచేస్తుంది. ఈప్రత్యేక రైళ్ల ప్రయాణంలో అంతులేని జాప్యం అవుతుండటంతో పిల్లలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దాసం వెంకటరెడ్డి , ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

### న్యాయ విచారణ జరిపించాలి!

రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం సెకి సంస్థతో చేసుకున్న సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అవినీతి జరిగినట్లు సామాన్యులకు సైతంఅవగతం అవుతుంది. ఇప్పటి వరకు పత్రికల్లో వస్తున్న సమాచారం పరిశీలిస్తే అసలు విద్యుత్ సరఫరా చేసేది అదానీసంస్థ మాత్రమే! కేంద్రప్రభుత్వ సంస్థ సెకి పాత్ర కేవలం కమిషన్ ఏజెంట్ అని స్పష్టమైంది.ఈ మేరకు జరిగిన అనుబంధ ఒప్పందాలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కూడా లేని వైనం బయటపడింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, అవినీతికి పాల్పడిన నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై గిరిజన ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. వారికి ప్రస్తుతం ఉన్న మౌలికవసతులు వారి జీవన విధానం, వారుచేస్తున్నవృత్తులు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, వివిధసంక్షేమ పథకాలు,గిరిజన ప్రజల విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై అవగాహన అవసరం. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమపథకాలు వినియోగించుకునే విధంగా విద్యా వైద్యం పొందే విధంగా పరిశోధనలు జరిపించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇంకా కొలిక్కిరాని 'మహా' సీఎం ఎంపిక



## షిండే అలక! సొంతూరికి పయనం..

### మహాయుతి శాసన సభాపక్ష భేటీ రద్దు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్య మంత్రి పదవిపై ఇప్పటికీ పీటముడి వీడలేదు. ఢిల్లీలో అత్యవసరంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన ముగ్గురునేతలు ఎవరికి వారు ముభావంగా ఉన్నారు. ఢిల్లీలో ఫడ్నవిస్, ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లు హోంమంత్రితో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆతర్వాత ఎటూ తేలకపోవడంతో ఒకటిరెండురోజుల్లోనే స్పష్టత వస్తుందని, సీఎం అభ్యర్థి ఖరారవుతారని అందరూ పేర్కొంటున్నారు. అయితే షిండే మాత్రం అలకబూనినట్లు స్పష్టం అవుతోంది. ఢిల్లీనుంచి రాగానే జరగాల్సిన మహాయుతి శాసనసభా పక్ష సమావేశం రద్దయింది. తిరిగి ఆదివారం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా సీఎం ఏక్‌నాథ్‌షిండే తన స్వగ్రామానికి బయలుదేరి వెళ్లిపోయారు. సతారా జిల్లాలో జావాలి తాలూకాలోని దారే గ్రామం షిండే స్వగ్రామం. ఇక సీఎం పదవి ఎటూ తేలకపోవడంతో అసహనం కూడా కేడర్‌లో పెరుగుతోంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఆశావహుల్లో కూడా మరింత నిరాశా నిస్పృహలు పెరిగిపోయాయి. శుక్రవారం నిర్వహిస్తామని ఢిల్లీలో చెప్పిన షిండే ముంబయికి చేరుకునేసరికి సమీకరణాలు మారిపోయాయి. దీనితో శాసనసభా పక్ష సమావేశం రద్దుచేసారు. ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కూడా షిండే ముఖ్యమంత్రి పదవి ఎంపికలో తానేమీ అడ్డంకిని కాబోనని, ప్రధానిమోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎలా చెపితే అలా నడుచుకుంటానని చెపుతూ వచ్చారు. అదే పంథాలో కొనసాగుతున్నారు. షిండేస్థానంలో బిజెపి నాయకుడు ఫడ్నవిస్ అవుతారని, ఎందుకంటే ఎక్కువ సీట్లు సాధించడంతో ఆపార్టీ నాయకుడే సీఎం కావాలని చెపుతున్నారు. శివసేనలో కూడా బిజెపి ఆఫర్‌చేస్తే షిండే డిప్యూటిసిఎం పదవి కూడాచేపడతారని చెపుతున్నారు. సేనలోనే రెండో గ్రూపు ఎట్టిపరిస్థితుల్లోను నంబర్‌టూ స్థానాన్ని అంగీకరించబోమని, రెండున్నరేళ్లకుపైగా సీఎం చేసి సమర్ధవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న తమ నాయకుడిని నంబర్‌టూలో చూడలేమని ఆయన విధేయులు చెప్పుకొస్తున్నారు. బిజెపి తన శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకున్న తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని చెపుతున్నారు. ఢిల్లీ ట్రిప్‌లో షిండే అమిత్‌షాను కలిసి తదుపరి ప్రభుత్వం ఏర్పాటు ప్రకియపై చర్చలు జరిపారు. ఆయనతోపాటే డిప్యూటీలు ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు కూడా అమిత్‌షాను కలిసి తమతమ అభిప్రాయాలను వివరించారు. అక్కడే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కూడా కలిసి చర్చలు జరిపారు. చర్చలు ఫలప్రదంగా ముగిసాయని ముగ్గురు నేతలు వివరించడం గమనార్హం.



# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ కష్ణదాస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్

**ఢాకా, నవంబరు 29:** ఇస్కాన్‌కు చెందిన ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన కేసులో అక్కడి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఆయన బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనతోపాటు ఇస్కాన్‌తో సంబంధమున్న మరో 17 మందికి చెందిన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను నెల రోజులపాటు నిలిపివేయనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఈ మేరకు బంగ్లాదేశ్ బ్యాంక్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బిఎఫ్ఐయు) వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. 17 మంది వ్యక్తులు చేస్తున్న వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల సమాచారం, లావాదేవీల వివరాలను బ్యాంకులు మూడు రోజుల్లోగా తమకు పంపాలని బిఎఫ్ఐయు కోరింది.

అక్టోబరు 25న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న కృష్ణదాస్ ఆ దేశ జెండాను అగౌరవపరిచారని ఆరోపణలు వస్తున్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అదే నెల 30న కృష్ణదాస్‌తోపాట9ఉ 18 మందిపై కేసు నమోదు చేశారు. ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు.

ఈ నేపథ్యంలో చెలరేగిన ఘర్షణల్లో ఓ న్యాయవాది ప్రాణాలు కోల్పోయారు. దీంతో అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఓ న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు దానిని కొట్టివేసింది.

# పోలింగ్ ముగిసాక ఓటింగ్ శాతం ఎలా పెరిగింది?




## 76 లక్షల ఓట్లు ఒక్క గంటలోనే వేయడం సాధ్యమా?

### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం

**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. పోలింగ్‌ముగిసిన తర్వాత ఒక్కసారిగా ఏడుశాతం పోలింగ్ ఎలా పెరిగిందని అనుమానం వ్యక్తం చేసింది. తమ అనుమానాలు స్పష్టం చేస్తూ మొత్తం 12 పేజీల డాక్యుమెంట్‌ను కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల కమిషన్‌కు అందించారు. మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషి వ్యక్తం చేసిన అనుమానాలు కూడా నివృత్తి చేయాలని కోరారు. ఏకపక్షంగా ఓటర్ల తొలగింపు జరిగిందని, వెనువెంటనే ప్రతి నియోజకవర్గంలో 10వేల ఓటర్లను చేర్చారని, రెండో అంశం ఓటింగ్ శాతం అనుకోకుండా హటాత్తుగా అనూహ్యంగా ఎలా పెరుగుతుందని ప్రశ్నలు వేసారు. ఎన్నికల సంఘం ఈ ఓటర్ల అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. మహా వికాస్ అగాఢి సానుభూతిపరుల ఓట్లను తొలగించి ఆ ఖాళీలో బిజెపి తరపున ఓట్లు చేర్పించారని అనుమానం వ్యక్తం చేసారు. మహాయుతి ఓటర్లు పెరగడంతోనే ఈ విజయం సాధ్యం అయిందని అన్నారు. ఈ అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఏకపక్షంగా ఓటర్ల చేర్పు, మార్పులు, ఓట్ల తొలగింపులపై విచారణ జరగాలని, అలాగే ఒక్కసారిగా 47 లక్షలమంది ఓటర్లుపెరిగారని, జులై 2024నుంచి నవంబరు 2024 మధ్య కాలంలో భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపు, అలాగే మహాయుతికి అనుకూలంగా ఓట్ల చేర్పు జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలో మొత్తం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సగటున 50వేల మంది ఓటర్లుపెరిగారని, అధికార కూటమి ఎత్తుగడలకు అనుగుణంగానే ఈ ఓటర్లచేర్పు జరిగిందని అందువల్లనే మహాయుతి 47 స్థానాలనుంచి భారీవిజయం సాధించ గలిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. తుల్జాపూర్ స్థానంలో ఓటర్ల జాబితాలను తారుమారు చేసారని, బోగస్ ఋధార్ కార్డులను సృష్టించారని, ఫోటోలు, పేర్లు మార్చివేసారని,దీనివల్ల అక్రమ ఓట్లకు తావిచ్చారని ఆరోపించారు. తుల్జాపూర్ స్థానం కాంగ్రెస్ ప్రతినిది మధుకర్‌రావుచవాన్ 1999 నుంచి 2014వరకూ కాంగ్రెస్ వైపే ఉండేదని గుర్తుచేసారు.

ఈసారి బిజెపికి చెందిన రాణాజగత్‌సిన్హ పాటిల్ 37 వేల ఓట్ల తేడాతో గెలిచారని, బిజెపి గతంలో ఎన్నడూ ఈ సీటును గెలవలేదని అన్నారు. అలాగే ఎన్నికల్లో పోలింగ్‌పూర్తిఅయిన ఐదు గంటల సమయానికి 58.22శాతం పోలింగ్‌జరిగిందని చెప్పిన ఈసీ తర్వాత రాత్రి 11.30 గంటలకు 65.2శాతం నమోదయిందని వెల్లడించిందని గుర్తుచేసారు. ఆ తర్వాత చివరకు 66.5శాతం నమోదయినట్లు ప్రకటించారు. అదికూడా ఓట్లలెక్కింపునకు కొద్ది గంటలముందు మాత్రమే జరిగిందని ఆరోపించారు. 70 లక్షల ఓట్లు చివరి గంట సమయంలో పోల్ అయ్యాయనంటే నమ్మశక్యం కాదని కాంగ్రెస్ ఆరోపించింది. ఓటరుకు సగటున రెండునిమిషాలు తీసుకున్నా 76 లక్షల మంది ఓటర్లు ఒకే గంటలో ఎలా పోల్ చేస్తారని ప్రశ్నలు కుమ్మరించింది. ఈ అవకతవకలు, లోపాల దృష్ట్యానే మహారాష్ట్ర ఎన్నికలపై అనేక అనుమానాలున్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. అయితే గతంలో హర్యానా ఎన్నికలపై ఇచ్చిన ఫిర్యాదుపై ఈసీ స్పందించింది.

ఇవన్నీ నిరాధార ఆరోపణలని, ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా రావడంతోనే అనవసర అనుమానాలు వస్తున్నా యని, రాజకీయ పార్టీలు కొన్ని నిరాధార ఆరో పణలు చేసి సంచలనాలు సృష్టించేందుకు తాపత్రయ పడుతున్నాయని ఆరోపించింది. ఎన్నికల్లో ఇకపై ఈవీఎంలు వద్దని బ్యాలట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని పట్టు బట్టిన కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘం ఈ వాదనలన్నింటినీ తోసిపుచ్చింది.



# డొనాల్డ్ ట్రంప్‌కు ప్రాణహాని..రష్యా ప్రెసిడెంట్ పుతిన్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యాఅధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయనేత అని అన్నారు.అయితే, ఇటీవల ఆయనపై జరిగిన హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయన్న పుతిన్ ప్రస్తుతం ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

కజకిస్థాన్‌లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న రష్యా అధినేత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ప్రచారంలో జరిగిన ఘటనలను గుర్తుచేసుకున్నారు. 'అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్‌పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది ఒకటికంటే ఎక్కువసార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా ఆలోచన ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకుని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా' అని పుతిన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఇటీవల దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇచ్చిన అనుమతుపై పుతిన్ తీవ్రంగా స్పందించారు. ఇది ఉద్రికత్తలను మరింత పెంచే నిర్ణయమని ఆగ్రహించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక దీనికి పరిష్కారం కనుగొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. చర్చలకు మాస్కో సిద్ధంగా ఉందన్నారు.

ఉక్రెయిన్‌కు తాము అందిస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు అనుమతిస్తున్నట్లు బైడెన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని మాస్కో తీవ్రంగా ఖండించింది. తమ దేశంపైకి క్షిపణులు వస్తే తగిన విధంగా బదులిస్తామని హెచ్చరించింది. అన్నట్లుగానే ఇటీవల కీవ్‌పై రష్యా సేనలు దూకుడు పెంచాయి.క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో ఉద్రికత్తలు మరింత తీవ్రమయ్యాయి.



## బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి

### ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్‌యాదవ్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం)ల ద్వారా ఎన్నికలు నిర్వహించం వల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఇవిఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చనేది రుజువు కూడా అయ్యిందని ఆర్‌జెడి చీఫ్, కేంద్ర మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్ అన్నారు. ఇవిఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. ఇవిఎంలకు బదులుగా మునుపటిలా బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని లూలూప్రసాద్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన బ్యాలట్‌తో ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందన్నారు.అదేవిధంగా వచ్చే యేడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడి ఘనవిజయంసాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు.

# అంతర్గత లోపాల వల్లనే కాంగ్రెస్ ఓటమి

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో దిగ్గజనేతల అభిప్రాయం


**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానాల్లో ఎదురయిన ఘోర ఓటమిని విశ్లేషించుకున్న కాంగ్రెస్ అగ్రనేతలు అంతర్గతంగా వచ్చిన లోపాలే కారణమని తేల్చారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన వర్కింగ్‌కమిటీ సమావేశంలో నేతల్లో నెలకొన్న ఐక్యత, అంతర్గత కుమ్ములాటలు, ఒకరిపై ఒకరువిమర్శలు చేసుకోవడంవల్లనే ఓటమి ఎదురయిందని ఇలా అయితే ఎన్నికల్లో ఎలా సమైక్యంగా పనిచేస్తామని నేతలు సమావేశంలో ప్రశ్నలు లేవనెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోవడంవంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని ఈ విషయంలోనే కఠిన క్రమశిక్షణ అవసరమని అన్నారు. కలిసికట్టుగా పోరాడకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలమని అన్నారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే ఈ ఫలితాలనుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. పార్టీలోక్రమశిక్షణ ఎంతోముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలని,అదే మన ఆయుధమని, పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ భావించాలని, పార్టీ బలంపైనా మనశక్తి పెరుగుతుందని భావించాలని ఖర్గే సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనంచేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలునాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లోప్రభుత్వాలను ఏర్పాటుచేసాయని కానీ మన పనితీరు ఆశించిన విదంగా లేదని ఇదిభవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుందని అన్నారు. పార్టీని పరిస్థితులకు అనుగుణంగా మార్చాలని, అందుకు నేతలంతా మరింత కష్టపడాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిముందునుంచే సిద్ధం కావాలని, ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, ఈవీఎం ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని, ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలని లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ సాధించిన ఫలితాల తర్వాత అసెంబ్లీ ఎ న్నికల్లో ఫలితాలు చూసిన విశ్లేషకులు సందిగ్ధంలో ఉన్నారన్నారు. ఎన్నికలకు వ్యూహాలు ముందే రూపొందించాలని, ప్రచారం మెరుగుపరిచేందుకు తప్పుడు సమాచారం ఎదుర్కొనేందుకు మెరుగైన మార్గాలను అభివృద్ధిచేసుకోవాలని, దేశవ్యా ప్తంగా ప్రజల అజెండాను అమలుచేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలాముఖ్య మన్నారు. లోక్‌సభ ఎ న్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు మాకు ఎంతోనిరాశ కలిగించా యన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఎఐసిసి వరకూ మార్పులు తీసుకు రావాలని ఖర్గే సూచించారు.



# టార్చ్‌ర్యాలీలో ఎగిసిపడిన మంటలు

## 30 మందికి గాయాలు

**భోపాల్, నవంబరు 29:** పదిహేనేళ్లక్రితం నిషేధిత సిమి సభ్యులచేతిలో హత్యకు గురయిన ముగ్గురు అమరవీరుల సంస్మరణార్థం నిర్వహించిన జ్యోతిర్యాలీ 30 మందిని గాయపరిచింది. ప్రతి ఏటా నవంబరు 28వ తేదీ ఈ ముగ్గురుయువకుల సంస్మరణార్థం వారికి నివాళులర్పిస్తూ ఆ ప్రాంత వాసులు ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా నిర్వహించిన ర్యాలీలో ముగింపు దశకు వచ్చేసరికి వికటించి 30మందికికాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో ఈసంఘటన చోటుచేసుకుంది. టార్చ్ ర్యాలీ నగరంలోని క్లౌ టవర్ వద్దముగస్తుంది. ఈ టార్చ్‌లన్నింటినీ నీటితో నింపిన ఒక ట్యాంక్‌లో పడేస్తారు. ముగింపు సమయంలోనే ఏర్పడిన తొక్కిసలాట అయితేనేమి కోలాహలం అయితేనేమి మంటలు ఎగిసపడి 30 మందిని గాయపరిచాయి. నీళ్లనింపిన కంటైనర్‌లో వీటిని ఉంచి మంటలను ఆర్పివేస్తారు. ఈతరుణంలోనే మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు వెనువెంటనే మంటలు తాకాయి. 30 మందిలో మహిళలు,చిన్నారులు కూడా ఉన్నారు. వీరందరిని జిల్లాఆసుపత్రికి తరలించామని, 18మందికి చికిత్సచేసి డిశ్చార్జి చేసినట్లు ఎస్పీ రాయ్ తెలిపారు.మిగిలిన 12మందికి కూడా చికిత్స జరుగుతోందని, వీరికిప్రాణాపాయం లేదని ప్రస్తుతం నిలకడగానే ఉందన్నారు. హైదరాబాద్ బిజెపి ఎమ్మెల్యే టి.రాజా ర్యాలీ ప్రారంభంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. 26/11 ముంబయి దాడుల మృతులకు సంతాపసూచకంగా నివాళులు కూడా అర్పించారు.



## మహిళలను కించపరిస్తే రూ.500 జరిమానా

### మహారాష్ట్రలోని సౌందాలా గ్రామంలో పంచాయతీ తీర్మానం

**ముంబయి, నవంబరు 29:** ఆగ్రామంలో ఎవరైనా సరే మహిళలపట్ల అసభ్యపదజాలం ఉపయోగించినా అసభ్యకర వైఖరిని ప్రదర్శించినా 500 రూపాయలు జరిమానా విధిస్తారు. మహారాష్ట్రలోని సౌందల గ్రామంలో గ్రామసర్పంచ్ తీసుకున్న నిర్ణయాన్ని ఇపుడు గ్రామంలో అందరూ వేయినోళ్ల కొనియాడుతున్నారు. అహల్యనగర్ జిల్లాలోని నేవాసా తహసీల్‌లో ఉన్న ఈగ్రామం ముందురోజు గ్రామసభ నిర్వహించి తీర్మానాన్ని ఆమోదించింది. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేవిధంగా ఉండాలని, హుందాగా వ్యవహరించాలని, వారి హుందాతనాన్ని అగౌరవ పరిచినా ఎవ్వరైనా సరే వారికి 500 రూపాయలు జరిమానా విదించాలనినిర్ణయించినట్లు సర్పంచ్ శరద్ అర్గాడే వెల్లడించారు. మన తల్లులు, సోదరీలపట్ల అసభ్యపదజాలం కట్టడిచేసేందుకు ఈనిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ముంబయికి 300 కిలోమీటర్ల దూరంలో ఈగ్రామం ఉంది. ఎవరు ఇలా అగౌరవ పరిచినాసరే వారు ముందు తమ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారన్నది గుర్తుంచుకో వాలని ఇలాంటి పదజాలాన్ని తాము నిషేధి స్తున్నామని, ఎవరు అతిక్రమించి అసభ్యపదాలు వాడినా రూ.500జరిమానా విధిస్తారన్నారు.

# రెండో త్రైమాసికంలో తగ్గిన ఆర్థికవృద్ధి



## జులై-సెప్టెంబరు మధ్య కాలంలో 5.4% నమోదు

**న్యూఢిల్లీ,నవంబరు 29:** భారత్ ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరు త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. రెండేళ్ల కనిష్టానికి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. 5.4శాతంమాత్రమే ఉందని తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో 8.1శాతం నమోదయిన ఆర్థిక వృద్ధి ఒక్కసారిగా తగ్గింది. ఉత్పత్తిరంగం మందగించడంవల్లనే వృద్ధి మందగించిందని ఆర్థికశాఖ వెల్లడించింది. జులై సెప్టెంబరు త్రైమాసికంలోచైనాజిడిపి వృద్ధి కూడా 4.6శాతంగా నమోదయింది. భారత్‌చైనా ఆర్థిక వృద్ధిని అధిగమించడంతో శరవేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా ఇప్పటికీ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో 2022 మూడోత్రైమాసికంలో 4.3శాతంగా కనిష్ట వృద్ధిని నమోదు చేసింది. కేంద్ర అర్థగణాంకశాఖ వివరాలప్రకారం స్థూల ఆర్థిక విలువలజోడింపుఎను చూస్తే వ్యవసాయ రంగం 3.5శాతం జులై సెప్టెంబరుత్రైమాసికంలోనమోదుకాగా గత ఏడాది 1.7శాతంనుంచి గణనీయంగా వృద్ధిని నమోదుచేసిందని ఆర్థికవేత్తలుచెపుతున్నారు. ఏప్రిల్‌సెప్టెంబరు మాసాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆరుశాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో కేవలం 8.2శాతం ఆర్థికవృద్ధినమోదయింది. ఈ ఏడాది స్వల్పంగా తగ్గిందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. ఇక ఉత్పత్తిరంగం వృద్ధి 2.2శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రెండోత్రైమాసికంలోనే ఈ క్షీణత నమోదయింది. ఏడాది క్రితం ఇదే కాలంలో 14.3శాతం వృద్ధి ఉందని, కొంతమేర తగ్గిందని చెపుతున్నారు. ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో జిడిపి వృద్ధి 8.2 శాతం నుంచి 6శాతానికి తగ్గింది. అయితే మొదటి త్రైమాసికంలో ఆర్థికవృద్ధి మాత్రం 6.7శాతం వద్దనే స్థిరంగా ఉందని ఎన్ఎస్‌ఒ వెల్లడించింది.

# ఎన్నికలముందు తొలగించిన ఐఎఎస్‌కు రీపోస్టింగ్

## జార్ఖండ్‌లో సోరెన్ ప్రభుత్వం తక్షణ చర్యలు



**రాంచి, నవంబరు 29:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల విధులనుంచి తొలగించిన ఐఎఎస్ అధికారి మంజునాథ్ భజంత్రిని హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం రాంచి జిల్లా డిప్యూటి కమిషనర్‌గా నియమించింది. బిజెపి ఫిర్యాదుతో ఆయన్ను ఎన్నికల సంఘం తొలగిస్తూ ఆదేశాలు జారీచేసింది. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ప్రమాణస్వీకారంచేసిన కొన్ని గంటలకే ముందు ఐఎఎస్ అధికారిని పునర్నియమించారు. 2011 బ్యాచ్ ఐఎఎస్ అధికారి రాంచి డిసిగా నియమించారు. ఎన్నికల కోసమని గత సెప్టెంబరు 30వ తేదీ ఆయన్ను డిసిగా నియమించారు. అక్టోబరు 15వ తేదీ ఆయన్ను ఎన్నికల సంఘం తొలగించింది. బిజెపి లీగల్‌సెల్ సిఇఒకు ఫిర్యాదు చేయడంతో జార్ఖండ్‌రాష్ట్ర జీవనోపాధి ప్రోత్సాహక సొసైటి సిఇఒగా మార్చింది. తిరిగి సోరెన్ బాధ్యతలు స్వీకరించిన వెంటనేఐఎఎస్ భజంత్రిని డిప్యూటి కలెక్టర్‌గా మళ్లీ నియమించారు. 2014 ఐఎఎస్ అధికారి అయిన రాంచి ప్రస్తుత డిసి వరుణ్‌రంజన్‌ను జార్ఖండ్ పారిశ్రామిక మౌలికవసరుల అభివృద్ధి సంస్థకు బదిలీచేసారు.అలాగే గనులశాఖ అదనపు కమిషనర్‌గా బాధ్యలు అప్పగించారు. దేవ్‌ఘర్ డిసిగా ఉన్నకాలంలో భజంత్రిపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే,మరో ఎనిమిది మంది ఫిర్యాదులుచేసారు. వీరంతా దేవెయిర్‌పోర్టులోని ఎటిసి గదిలోకి ప్రవేశించి బలవంతంగా తమ ఛార్టర్డ్ విమానం టేకాఫ్‌కు క్లియరెన్సులు తీసుకున్నారని అప్పట్లో ఫిర్యాదులు వచ్చాయి. దీనితో ఇరువురిమధ్య ట్విట్టర్ వార్ కొనసాగింది. ఐఎఎస్ అధికారిపై నిషికాంత్ దూబే కూడా ఫిర్యాదులు చేసారు. అధికార రహస్యాల చట్టాన్ని దుర్వినియోగంచేసి దేశద్రోహనేరానికి పాల్పడ్డారని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తే జార్ఖండ్‌హైకోర్టు ఈ ఎఫ్‌ఐఆర్‌ను ఈ ఏడాది ఆగస్టులో కొట్టివేసింది.

# అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, నవంబరు 29:** అరేబియా సముద్ర జలాల్లో ఇటీవలికాలంలో భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. సముద్రజలాల్లో గస్తీనౌకలు పెరగడంతో ఎక్కడికక్కడ స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నారు. తాజాగా సముద్రంలో రెండు ఫిషింగ్ బోట్లలో ఏకంగా 500 కిలోల డ్రగ్స్‌ను అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు నౌకాదళం ప్రకటించింది. శుక్రవారం నౌకాదళం ఎక్స్‌లో పోస్టుచేసింది. శ్రీలంకకు చెందిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమరవాణాచేస్తున్న 500 కిలోల డ్రగ్స్‌ను ఇండియన్ నేవీ సీజ్‌చేసింది. శ్రీలంకనేవీ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ ఎప్పటికప్పుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన ఇండియన్ నేవీ డ్రగ్స్ అక్రమ రవాణాచేస్తున్న బోట్లను అడ్డగించింది. డ్రగ్స్ ఉన్న బోట్లను గుర్తించడానికి విస్తృత ఏరియల్ సర్వేనిర్వహించామని, డ్రగ్స్ రవాణాచేస్తున్న రెండు బోట్లను అందులో ఉన్న సిబ్బందిని శ్రీలంకకు అప్పగించామని ఇండియన్‌నేవీ ట్వీట్ చేసింది. ఈ ఆపరేషన్‌డ్రగ్స్ రవాణాను అరికట్టడంలో భారత్ శ్రీలంక మధ్య ఉన్న పటిష్ట సంబందాలను మరింత బలోపేతం చేస్తుందని భారతీయ నౌకాదళం వెల్లడించింది. అంతేకాకుండా భారతీయ నౌకాదళం ఒక యుద్ధ నౌకను కూడా రంగంలోకి దించింది. వైమానిక గస్తీతోపాటు జలవనరుల్లో ఈ నౌకలు నిరంతరంగస్తీ తిరుగుతాయి. ప్రస్తుతం ఆపరేషన్‌లో 500 కిలోల వజ్రపురంగులో ఉన్న మత్తు పదార్థాన్ని స్వాధీనంచేసున్నారు. అరెస్టుచేసిన వీరందరినీ శ్రీలంక అధికారులకు అప్పగించామని అన్నారు. సముద్రజలాల్లో భద్రతను పెంపొందించి గస్తీని పెంచిన తర్వాత భారత్ నార్కొటిక్స్ బ్యూరో, నౌకాదళం, పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో 11,098 కిలోమీటర్ల మేర నిరంతరం గస్తీ తిరుగుతున్నారు. ఆరు మంత్రిత్వశాఖలపరిధిలో మొత్తం 21 ఏజెన్సీలు సంయుక్తకార్యాచరణ అమలు చేస్తున్నాయి. నౌకాదళం, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, కోస్టుగార్డ్, రాష్ట్ర మెరైన్ పోలీసులు, కస్టమ్స్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, పోర్టు అథారిటీలు, ఫిషరీస్ శాఖ తదితర శాఖలు వీటిలో ఉమ్మడి కార్యాచరణను అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# రాష్ట్రంలో క్రమంగా తగ్గుతోన్న మద్యం ధరలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం ధరలు తగ్గుతున్నాయి, ఐదేళ్లుగా చుక్కలనంటుతున్న మద్యం ధరలతో ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్న ప్రజల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. 2019 జూన్ ధరలతో పోలిస్తే 2024 జూన్‌కు మద్యం ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. గత ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలు నిలిపివేసింది. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేసింది. ఈ దుకాణాలో చవక బారు బ్రాండ్లుతో మద్యం అమ్మారనే విమర్శలు వచ్చాయి, అంతేకాకుండా ఆ మద్యం ఎందరో ప్రాణాలు తీయడంతో పాటు ఆరోగ్యాన్ని దెబ్బతీసిందనే విమర్శలు వచ్చాయి, కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలు నిలిపివేపింది, ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో వేలంలో దక్కించుకున్న వారి ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. ఏపీలో అక్టోబర్ 16నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని గత ప్రభుత్వ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

## వైఎస్సార్సీ హయాంలో టిడ్కో ఇళ్లల్లో అవకతవకలు

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ళల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి 2019-24 మధ్య టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల జాబితా మార్పివేత ఆరోపణలపై విచారణ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. 2017-19లో ఎంపిక చేసిన లబ్ధిదారులను మార్చేసి 2019-24లో కొత్తవారిని జాబితాలో చేర్చడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ అర్బన్ క్రింద లబ్ధిదారుల డీడీలను బ్యాంకుల్లో సమర్పించకపోవడంపై కూడ విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2019-24లో టిడ్కో ఇళ్ళ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అసెంబ్లీలోనూ ప్రకటన చేశారు. ఈ నేపథ్యలోనే ప్రభుత్వం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్, మెప్మా మిషన్ డైరెక్టర్, ఏపీ టిడ్కో ఎండీల అధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నెల రోజుల్లోగా ఈ వ్యవహారలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

## రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ కు సన్మానం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంస్కృతిక వైభవానికి చిరునామాగా మారుతోందని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఛైర్మన్ కోగంటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తాడేపల్లి బైపాస్ రోడ్ లోని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడి గోపాలకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కమిటీ కార్యదర్శి క్రొత్తపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళారంగానికి టీడీపీ పక్షాన గుమ్మడి గోపాలకృష్ణ చేసిన సేవలను గుర్తించి నాటక అకాడమీ ఛైర్మన్ గా నియమించడం గొప్ఒ విషయమన్నారు. గుమ్మడి ప్రసంగిస్తూ తాడేపల్లి ప్రాంగణాన్ని లోకేష్ కళా క్రీడా ప్రాంగణం అని నామకరణం చేయడం విశేషమన్నారు. కళ అనేది మానవాళికి క్రమశిక్షణ, వివేకం, విచక్షణ అలవరుస్తుందన్నారు. తనకు నాటక అకాడమీ చైర్మన్ గా పదవినిచ్చి... రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోగంటి ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమౌతాయని ఆలయ కార్యనిర్వహాణాధికారి టి.బాపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వరకు జరుగుతాయని వివరించారు. 21న భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. 22న దేవరాత్రి శ్రీ స్వామి వారి ధ్వజారోహణం అంబారి ఉత్సవం, 23న భూత రాత్రి భూత శుక వాహనాల సేవ, 24న గంధర్వరాత్రి రావణ బ్రహ్మ వాహన సేవ, 25న నాగరాత్రి శేష వాహన సేవ, 26న మహాశివరాత్రి, రాత్రి నందిసేవ, లింగోద్భవం ఉంటుందన్నారు. 27న బ్రహ్మరాత్రి, రథోత్సవం,

రాత్రి తెప్పోత్సవం 28న స్కందరాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, మార్చి 1న ఆనందరాత్రి సభాపతి కళ్యాణం, 2న రుషి రాత్రి, కైలాసగిరి ప్రదక్షిణం 3న తీర్థా వారి ధ్వజావరోహణం, 2న పల్లకి సేవ 5న ఏకాంత సేవ, 6న శాంతి అభిషేకాలు నిర్వహించబడుతాయని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.

## సిఎం చంద్రబాబు వద్దకు చేరిన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం

### - నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి** :వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపుపై నెలకొన్న వివాదానికి తెరదించే ప్రయత్నం జరుగుతోంది. వైఎస్సార్ జిల్లాలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం సచివాలయానికి చేరిందిఈ మేరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తాడిపత్రి పురపాలక అధ్యక్షుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి జమ్మలమడుగు తెదేపాఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి ముఖ్యమంత్రికార్యాలయం నుంచి గురువారం వర్తమానం అందింది. ముగ్గురు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం కలవాలంటూ ఆదేశాలు వచ్చాయి. ఈ క్రమంలో వారు సీఎంవో వచ్చారు. అనారోగ్య కారణంగా తాను రాలేనని జేసీ దివాకర్‌రెడ్డి చంద్రబాబు తెలిపారు.ఎ. సీఎం చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్‌రెడ్డి సచి. ఆర్టీపీపీ నుంచి వచ్చే ఫ్లైయాష్ ఉచితమని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిఅన్నారు. స్థానికులకు ఉపాధి కలిగించేందుకు ఈ బూడిదను తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ అంశాలపై సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. జేసీ ప్రభాకర్ మాత్రం పెద్ద లేఖ రాశారని, లెటర్ రాసిన వారు స్వయంగా రావాలి కదా అని అన్నారు. స్థానికుల తరవాతే ఇతరులకు ఇవ్వాలని సీఎం కు చెప్పినట్లు ఆదినారాయణరెడ్డి వెల్లడించారు. పోలీసు, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదాన్ని సీఎం చంద్రబాబు పరిష్కరిస్తారని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పెద్దారెడ్డి సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి పురపాలక సంఘం ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం సిమెంటు పరిశ్రమలకు బూడిద తరలించే విషయంలో జేసి, ఆదినారాయణరెడ్డి వర్గీయుల మధ్య వివాదం తలెత్తింది. ఇది వరకు జేసీ వర్గీయులే బూడిద తరలించుకుపోతుండగా రవాణాలో తమకు వాటా కావాలని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో బూడిదను వాహనాల్లో నింపకుండా జమ్మలమడుగు ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఆదినారయణరెడ్డి వర్గీయుల బూడిద లారీలు తాడిపత్రి రాకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డగించారు. ఈ వివాదం ముదరడం వద్ద ఆర్టీపీపీ వద్ద యుద్ధ వాతావరణం నెలకొనడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడబోమంటూ నేతలను హెచ్చరించారు ఈ తరుణంలో ముఖ్యమంత్రి వద్ద జరిగే సమావేశానికి ముగ్గురు నాయకులకు సమాచారం అందింది. బూడిద తరలింపు వివాదం నేపథ్యంలో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని వైఎస్సార్ జిల్లా కొండాపురం మండలం కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు బందోబస్తు కొనసాగించారు. కొండాపురం తాళ్లప్రొద్దుటూరు ఠాణాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

## ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**శివ్వంపేట, నవంబరు 29, ప్రభాతవార్త:** ఉరివేసుకొని ఇంటర్‌విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వం పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన చుక్క స్వామిప్రదీప్ (18) తూప్రాన్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి మూడేళ్ల క్రితం సైకిల్ పైనుండి పడడంతో అతని మెదడులో రక్తం గడ్డక ట్టింది. కొద్దిరోజుల నుండి ప్రదీప్ కళాశాలకు కూడా వెళ్లడంలేదు. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్వామి ప్రదీప్ తల్లి చూసేసరికి బాత్రూంలో పైపునకు ఉరివేసుకొని కనిపించాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ శాఖల్లో నూతన రైజింగ్ లోగో

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాదవుతున్న సందర్భంగా ప్రభుత్వం కొత్త లోగోను తీసుకువచ్చింది. ప్రజా విజయోత్సవాలకు చిహ్నంగా ఈ లోగోను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావడంతో పాటు, దేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఎదుగుతున్నదనే విషయాన్ని తెలిపేలా ఉందన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

# హామీలను అమలు చేయని చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా?

## హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలు వద్దు : తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేని చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను 10 శాతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలినవి అమలుచేసేవి కావు గాలిమాటలేనని వారే ఒప్పుకొంటున్నారన్నారు. రాష్ట్రానికి భారంగా మారిన టిడిపి హాయంలో విద్యుత్ సంస్థలతో కుదుర్చుకున్న పిపిఏలను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రద్దు చేశారన్నారు. రద్దు సమయంలో అనేక రాష్ట్రాలతోపాటు పలు కంపెనీల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా రాష్ట్రానికి భారంగా ఉన్న వాటిని రద్దు చేయడం వల్ల రూ.2 లక్షల కోట్లు ఆదాయం చేకూర్చి సంపద సృష్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సికి రూ.2.49 కి ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి ఆర్థిక భారాన్ని తగ్గించుకున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం చేసుకుంటే ఆదానితో అదే విధంగా లబ్ది జగన్ పొందినట్లా అని ఆయన ప్రశ్నించారు. సికి ప్రభుత్వ సంస్థ అని అప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉందని, సికి అధికారులను ప్రశ్నించ గలిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఏపి ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తే జగన్ చేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు వర ప్రసాది అయిన హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలను తీసుకోవద్దని టిడిపి ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారు. నిన్నటి డిఆర్‌సి సమావేశంలో హంద్రీనీవా మొదటి ఫేస్‌ను వెడల్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే రెండో ఫేజ్‌లో కాలవ లైనింగ్ చేపట్టాలంటే తీసుకున్న నిర్ణయం వల్ల భూ గర్భ జలాలు తగ్గిపోవడమే కాకుండా భవిష్యత్తులో కాలువ వెడల్పుకు అడ్డంకిగా మారుతుందన్నారు. అనాలోచితంగా అధికారులు ఎవరైనా నిర్ణయాలు తీసుకున్నా జిల్లాప్రజా ప్రతినిధులు ఆమోదించ వద్దని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# వెంకట్రాం నీ అంతు చూస్తా.. మా అన్న దయా దాక్షిణ్యాల మీద నీవు రాజకీయాల్లోకి వచ్చావ్..

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పై జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్



**అనంతపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైన, టిడిపి ఎమ్మెల్యేలు ఎంపీలపై మళ్లీ ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తారని, నీ అంతు చూస్తానని , మీ ఇంటికి వచ్చి బడిత పూజ చేస్తా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటూ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తాడపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలను వెనుకేసుకొస్తే సహించేది లేదని ఆయన హెచ్చరికలు చేశారు. శుక్రవారం తాడపత్రిలో జేసు ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఘాటైన వ్యాఖ్యలు చేశారు .. శుక్రవారం విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పలు విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లను ఎత్తి చూపుడంతో పాటు పలువురు టిడిపి ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, మందు, బూడిద అమ్ముకుంటున్నారని ఆరోపణ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే , తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి జేసి దివాకర్ రెడ్డి దయ దక్షిణ్యాలతో అనంత వెంకటరామిరెడ్డి పదవులు అనుభవించారని మా వల్ల లబ్ధి పొంది మా గురించే ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి పత్రికల్లో రాయలేని విధంగా బూతులు తిట్టారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనంతపురం మున్సిపాలిటీలో 24 కోట్లు ఎలా తీసుకున్నావు మీ అబ్బ సొమ్మా అని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అనంతపురం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రతినెల 5 లక్షల రూపాయలు తీసుకున్నావని ఆయన ఆరోపించారు. మీ ఇంటి దగ్గరికి వచ్చి కొట్టినా దిక్కు లేదని ఆయన అనంత వెంకట్రావ్ ని ఉద్దేశించి విమర్శించారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి వచ్చి ఏమైనా ఆదుకుంటాడా అని ప్రశ్నించారు. గతంలో ముచ్చుకోట మా గనిలో అక్రమంగా మైనింగ్ చేసుకున్నావన్నారు. నీ అక్రమాలపై విచారణ చేయించి ఆధారాలు బయటపెడతానన్నారు. అనంతపురం ప్రభుత్వఐటిఐ వద్ద ఆక్రమించిన రోడ్డు ఆధారాలతో బహిర్గతం చేస్తానన్నారు. డిసెంబర్ 5 మీ ఇంటికి వస్తానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని ఆయన హెచ్చరించారు. హెచ్చరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పై అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని లాలూచి పడ్డారేమోనని అనుమానం వస్తుందన్నారు .

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన, టిడిపి ఎమ్మెల్యేలపై అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపణలు చేసినా అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు.. .టిడిపి జనసేన నాయకులపై ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకోమన్నారు.

# ఉద్యోగ భద్రత కోసం ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్లు డా బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం



**విజయవాడ, నవంబర్ 29, ప్రభాత'వార్త' :** తమకు ఉద్యోగ భద్రత కలిగించాలని వేడుకుంటూ డా. బిఆర్. అంబేద్కర్‌కు గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ టీచర్లు వినతిపత్రమిచ్చారు. శుక్రవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ప్రెసిడెంట్ కె లక్ష్మి నాయక్ మాట్లాడుతూ మా సమస్యలను జూన్ 28 నుండి శాంతియుతంగా ప్రజావేదిక వద్ద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణివిన్నవించుకున్నామని, మంత్రి తమ సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో విధులకు హాజరయ్యామన్నారు. అయినా నేటికి తమకు ఉద్యోగభద్రత, జీతాల పెంపు, డిఎస్‌సి నుండి మా పోస్టులు మినహాయింపు చేయలేదన్నారు. శాంతియుతంగా తాము చేసిన 6రోజుల నిరసనకు జీతం కట్‌చేశారని వాపోయారు. నవంబర్ 25న ప్రజావేదిక వద్ద సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లను కలవటానికి వెళ్ళగా అక్కడ గిరిజన గురుకుల సెక్రటరి సదా భార్గవి తమ సమస్యలపై 3 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలల్లోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా మన్నారు. ఈ ఏపిటిడబు ్యఆర్ఐఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదన చెందారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ చింతా నాగేశ్వరరావు, పలువురు యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎ తార, మహదాబి, పీటర్‌పాల్, రమణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బ్రహ్మనాయక్, షకీరా, బ్రహ్మయ్య, రవికుమాం పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

# సినీఫక్కీలో దోపిడీకి యత్నించిన నిందితుల ముఠా అరెస్ట్


మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, పోలీస్ సిబ్బంది

## మూడు రూ.కోట్లు డిమాండ్.. రూ.20 లక్షలకు రాజీ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 29, ప్రభాతవార్త :** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 21న ఓ బట్టల వ్యాపారిని సినీ ఫక్కీలో కిడ్నాప్ చేసి దోపిడీకి యత్నించిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన నిందితుడు కొరివి ధనరాజ్ అలియాస్ అర్జున్ అర్జున్ రెడ్డిది స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, చర్లపటేల్ గూడ కాగా ప్రస్తుతం హయత్ నగర్ మండలం వైదేహి నగర్ లో ఓ అపార్ట్మెంట్ లో నివాసముంటున్నాడు. ఎంబిబిఎస్ చదువు మధ్యలో వదిలేసి కొన్ని రోజులు ఇబ్రహీంపట్నంలో పలు ఆసుపత్రుల్లో ప్రాక్టీస్ చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత రియల్ వ్యాపారం చేస్తూ తన కుటుంబ ఆస్తులను అమ్ముకొని విలాసవంతమైన ఖరీదైన జీవితానికి అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలానే దురుద్దేశంతో హానీ ట్రాప్ కు స్కెచ్ వేశాడు. ఒక ఫోన్ చేస్తే 30వేలు..రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉద్యోగం ఇస్తానని స్పాలో పరిచయమైన సికింద్రాబాద్, మోలాలిలో నివాసం ఉండే ఒక బ్యూటీ షియన్ మక్కల భవనితో ఇబ్రహీంపట్నానికి చెందిన బట్టల వ్యాపారి రచ్చ నారాయణకు ఫోన్ చేయిం చాడు.

అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగుళూరు వద్ద ఉన్న మెట్రో సిటీ లో ప్లాట్స్ ఉన్నాయని నమ్మించేవిధంగా ఫోన్ చేయించాడు. ఈ నెల 23న రచ్చ నారాయణ, అతని డ్రైవర్ ముజీబ్ ను అక్కడికి రప్పించాడు. ప్లాన్ ప్రకారం ఆన్ లైన్ లో కొన్న పోలీస్ యూనిఫాం వేసుకున్న కొరివి ధనరాజ్, డబ్బులు ఇస్తానని చెప్పి వైదేహి నగర్ కి చెందిన శివ కుమార్, కర్ణం గూడా కు చెందిన దేరంగుల శ్రీకాంత్, అనాజ్ పూర్ కు చెందిన సుర్వే శేఖర్ లతో కలిసి నేరానికి పాల్పడినట్లు తెలిపారు. రచ్చ నారాయణ ప్లాట్లు చూడడానికి రాగానే ముందుగానే దారి మధ్యలో ఉన్న ఈ నలుగురు డ్రైవర్ మజీబ్ ను బెదిరించి అక్కడి నుండి వెళ్లగొట్టి సత్యనారాయణకు మాస్క్ కప్పి కారులో ఇబ్రహీంపట్నం చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో తిప్పుతూ గన్ పెట్టి నువ్వు అమ్మాయిలతో ఉన్న ఫోటోల తమ వద్ద ఉన్నాయని అవి పబ్లిక్‌లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి ముందుగా రూ.3 కోట్ల డిమాండ్ చేశారు.

తన వద్ద డబ్బు లేదని అనగా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు అవి కూడా లేవనగా,

ఆ తర్వాత ముందుగానే రచ్చ నారాయణ పేరుపై తీసుకున్న నాలుగు వంద రూపాయలు నాన్ జ్యుడీషియల్ బాండ్ పేపర్లపై రూ.20 లక్షలు రెండు రోజుల్లో ఇస్తానని వ్రాయించుకొని సంతకాలు తీసుకున్నారు.

తరువాత ఔటర్ సమీపంలో వదిలేశారు. రచ్చ నారాయణ ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 21న ఫిర్యాదు చేయడంతో నిందితులను అరెస్ట్ చేశారు.

నిందితుల నుండి ఏడు సెల్‌ఫోన్లు, పోలీస్ యూనిఫాం, పిస్టల్, కత్తి, పోలీస్ బూట్లు, నాన్ జ్యుడీషల్ బాండ్ పేపర్లను స్వాధీనం చేసుకున్నారు.

# రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికాకు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నిందితుడుగా వుండి ఎనిమిది నెలలకు పైగా పరారీలో వుంటూ అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తెలంగాణ ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను అన్యాయంగా ఇరికించి వేధించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతున్నందున రాజకీయ శరణార్థిగా గుర్తించి, అమెరికాలో శాశ్వతంగా వుండేందుకు అనుమతిం చాలని అమెరికా ప్రభుత్వానికి ఆయన లేఖ రాశారు. ఇది ఇప్పుడు తెలంగాణ పోలీసు శాఖలో దుమారం రేపుతోంది. గత మార్చి నెలలో ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూ డగా అంతకు నెల రోజుల ముందుగా అంటే ఫిబ్రవరి నెలలోనే ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోవడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయనను భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ అనేక రకాలుగా ప్రయత్నిస్తుండడం విదితమే. అయితే ప్రభాకర్ రావు భారత్ రాకుండా నాంపల్లి కోర్టులో పలు రకాల పిటిషన్లను దాఖలు చేసి విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు.

ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్‌ను ఆశ్రయించి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయిం చేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఈ ప్రక్రియ తుది దశలో వుంది. ఇదే సమయంలో ప్రభాకర్ రావుపై నాంపల్లి కోర్టు అరెస్టు వారంట్ కూడా జారీ చేసింది. ఓవైపు ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండగా ఆయన పాస్‌పోర్టును విదేశాంత శాఖ రద్దు చేసింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభాకర్ రావు అమెరికాలోని తన బంధువుల సహకారంతో గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసినట్లు వార్తలు రాగా వీటిని పోలీసు అధికారులు ధృవీకరించలేదు. మరోవైపు తాజాగా ప్ర భా కర్ రావు అమెరికాకు లేఖ రాస్తూ తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను అమాయకుడినని,

తెలంగాణ సర్కారు తనను అన్యాయంగా ఇరికించి వేధిస్తోందని ఆయన తన లేఖలో వెల్లడించారు. తాను ఫ్లోరిడాలోని తన కుమారుడి వద్ద వుం టున్నానని, క్యాన్సర్ వ్యాధితో తాను తీ వ్రంగా ఇబ్బంది పడుతున్నానని ఆయన తన లేఖలో వివరించారు. అయితే ఇందులో నిజం ఏమిటన్నది తమకు తెలియదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

# రైతు ఖాతాల్లో రుణ మాఫీ సొమ్ము

**పెండింగ్‌లో ఉన్న 3 లక్షల మందికి జమ**

**త్వరలో నిధుల విడుదలకు ఏర్పాట్లు**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రైతులకు 2 లక్షల మేర రుణాలను మాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన మిగిలిన రైతుల అకౌంట్ల లోనూ డబ్బులేసేందుకు సిద్ధమైంది. రకరకాల కారణాలతో మాఫీ జరగని సుమారు 3 లక్షల మందికి పైగా రైతుల రుణాలు పెండింగ్‌లో వున్నాయి. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగం గా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా అన్నదాతల అకౌంట్లలో పెడింగ్‌లో ఉన్న రుణమాఫీ డబ్బులు జమ చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది.

రుణాలను మాఫీ చేసే క్రమంలో భాగంగా ఆగస్టు 15 లోపల రైతు రుణమాఫీని పూర్తి చేసేందుకు మూడు దశల్లో అన్నదాతల అకౌంట్లోకి డబ్బులు జమ చేసింది సర్కార్. ఈ పథకంలో భాగంగా రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లుగా ఇప్పటికే ప్రకటించింది.

అయితే సాంకేతిక కారణాలతో, ఆధార్ కార్డు నెంబర్లు, పాస్ పుస్తకాల్లో పేర్లు మ్యాచ్ కాకపోవడం లాంటి రకరకాల కారణాల వల్ల చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రుణమాఫీ కాని రైతుల నుంచే కాకుండా విపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.

తెలంగాణలో మొత్తం 42 లక్షల మంది రైతులు 31 వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు. ఎన్నికల హామీ మేరకు 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3 విడతల్లో డబ్బు జమ చేసింది. దాంతో 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల మేర ప్రయోజనం కలిగింది. అయితే 2 లక్షల రూపాయలకు పైగా రుణాలు తీసుకున్న రైతులు మరో 20 లక్షల మంది వరకూ ఉన్నారు. వారికి కూడా రుణమాఫీ అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని భావిస్తోంది.

ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన వ్యవసాయ శాఖాధికారులు 3 నెలలుగా రుణమాఫీ జరగని రైతుల వివరాలు, కాకపోవడానికి కారణాలు సేకరించడంతో పాటు ఆ తప్పులన్నింటినీ సరిచేసి సర్కారుకు తుది నివేదిక ఇచ్చినట్టు ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో రాష్ట్రంలోని సుమారు 3 లక్షలకు పైగా రుణమాఫీ కాని రైతుల ఖాతాల్లోకి ఈ నెలాఖరున లేదా డిసెంబరు మొదటి వారం లోపుగా డబ్బులు జమ చేసేందుకు చర్యలు చేపట్టనట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## తెలంగాణ తల్లి విగ్రహ తయారీ పనులను పరిశీలించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ (హయత్‌నగర్), నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయం ఆవరణలో డిసెంబరు 9న ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దఅంబర్‌పేట సమీపంలో కొనసాగుతున్న తెలంగాణతల్లి విగ్రహ తయారీ పనులను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. తయారీ పనుల వివరాలను శిల్పిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుది మెరుగులపై వారికి పలు సూచనలను చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు కూడా డిసెంబరు 9 కావడంతో విగ్రహ ప్రతిష్ఠాపనతోపాటు ఆ రెండు వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. విగ్రహపరిశీలనలో సీఎంతోపాటు ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. కాగా.. విగ్రహపరిశీలన కార్యక్రమాన్ని పూర్తి గోప్యంగా ఉంచారు. సీఎం విగ్రహపరిశీలన కార్యక్రమం ఆసాంతం పోలీసు బందోబస్తు మినహా ఇతర ఆర్భాటాలు లేకుండా కొనసాగింది.



## కేంద్ర ఒబిసి జాబితాలో లేని కులాలను చేర్చాలి

**తీర్మానం చేసిన బిసి కమిషన్**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాలో ఉండి కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను వెంటనే కేంద్ర జాబితాలో కలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని బీసీ కమిషన్ తీర్మానించింది. ఇటీవల 10 ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జరిపిన బహిరంగ విచారణలలో వచ్చిన విన తులను కమిషన్ శుక్రవారం ఖైరతాబాదులోని కార్యాలయంలో సమీక్షించి నిర్ణయం తీసుకుందని బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబిసి జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను కేంద్ర జాబితాలో కలి పేందుకు రాష్ట్రం ఇదివరకే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. తొలి విడతలో అక్టోబరు 28 నుండి నవంబరు 2 వరకు, రెండవ విడతలో నవంబరు 18 నుండి 26 వరకు కమిషన్ బహిరంగ విచారణ జరిపిందన్నారు. విచారణలో దొమ్మర, పిచ్చకుంట్ల, బుడబుక్కల, తమ్మలి తదితర కులాల పేర్లలో మార్పులను కోరుతూ వచ్చిన వినతులపట్ల సానుకూలంగా స్పందించిన కమిషన్ ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ప్రభుత్వానికి తమ సిఫారసులు అందించాలని నిర్ణయించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాలు కోరుతూ కమిషన్ ఒక నోటిఫికేషన్ జారీచేసి నెలరోజుల పాటు అభిప్రాయాలను స్వీకరించనుంది. ఇంకా వివిధ అంశాలపై తగు పరిశీలనలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని కమిషన్ నిర్ణయించింది.

## మొక్కలకు రక్షణగా రొయ్యపొట్టు

**జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ వినూత్న ఆవిష్కరణ**



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రొయ్య పొట్టు మొక్కలకు రక్షా కవచంగా ఉపయోగపడుతుందని జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు నిరూపించారు. వృధాగా పడేసే రొయ్య పొట్టుకు పలు సేంద్రీయ పదార్థాలు కలిపి విత్తనాలపై ఫిల్మ్ కోటింగ్‌గా చేసి వాటిని నాటడం ద్వారా మొక్కలను సంరక్షించ వచ్చని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జాతీ నూనె గింజల పరిశోధన సంస్థ (ఐఐఓఆర్) శాస్త్రవేత్తలు ఆర్‌డి ప్రసాద్, కేఎస్‌వీ పూర్ణచంద్రిక ఐదేళ్ల పాటు పరిశోధన చేసి బయోపాలిమర్ ఆధారిత విత్తనోత్పత్తి విధానాన్ని అభివృద్ధి చేశారు. వీటిని శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ విత్తనాలను నాటడం వల్ల అధిక దిగుబడితో పాటు, చీడ పీడల నివారణ, భూసార సంరక్షణతో మొక్కలకు రక్షణగా నిలుస్తుందని వీరు తేల్చారు. ఈ మేరకు జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) డిప్యూటీ డైరక్టర్ జనరల్ టీఆర్ శర్మ, ఐఐఓఆర్ డైరక్టర్ ఆర్‌కే మాథుర్‌లు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఈ బయోపాలిమర్‌ను ఆవిష్కరించారు. రొయ్య పొట్టును శుద్ధి చేసి దాన్ని ద్రవంగా మార్చి మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా, ఇతర సూక్ష్మ పోషకాలు, జీవ, సేంద్రీయ పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని విత్తనాలకు కోటింగ్ చేసి శాస్త్రవేత్తలు అమర్చారు. వాటిని రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాలో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా, మంచి ఫలితాలు వచ్చాయి. దీంతో బయోపాలిమర్ ఆధారిత సీడ్ కోటింగ్ విధానానికి బయోపాలిమర్ పేరిట దరఖాస్తు చేసుకోగా వినూత్న ఆవిష్కరణగా పేటెంట్ లభించింది.

## నేటితో ముగియనున్న ఒటిఎస్ గడువు

**డిసెంబరు 1 నుంచి బకాయిదారులపై చర్యలు**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నీటి బిల్లుల బకాయింపుల చెల్లింపునకు ప్రభుత్వం ప్రకటించిన వన్ టైమ్ సెటిల్ మెంట్-2024 (ఓటీఎస్) పథకం శనివారంతో ముగియనుంది. ఈ లోపు ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. గడువులోపు పెండింగ్ లో ఉన్న అసలు మొత్తం కడితే ఎలాంటి వడ్డీ, ఆలస్య రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. గడువు పూర్తయిన తర్వాత చెల్లిస్తే, పెండింగ్ బిల్లుల మీద వడ్డీతో పాటు పెనాల్టీ కట్టాల్సి వస్తుందన్నారు. అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ పథకం ఆ నెల చివరి వరకు కొనసాగింది. అయితే పండగలు రావడం, ప్రజలు సొంతూళ్లకు వెళ్లడం, ఆర్థిక భారం పడటంతో పథకాన్ని సరిగా వినియోగించు లేకపోయారు. మరోసారి పథకం గడువును పెంచాలని వారి నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో జలమండలి పథకం గడువును పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం మరో నెల అంటే నవంబర్ ఆఖరి వరకు పొడిగించేందుకు అనుమతి ఇచ్చింది. ప్రజల నుంచి వినతులు రావడంతో ఇప్పటికే ఒకసారి గడువు పెంచిన ప్రభుత్వం, ఈ పథకాన్ని మరోసారి పెంచే అవకాశం లేదు. పథకం గడువు ముగిసిన అనంతరం బిల్లులు పెండింగులో ఉన్న వినియోగదారులపై డిసంబర్ 1వ తేది నుంచి చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అవసరమైతే వారి నల్లా కనెక్షన్ సైతం తొలగించనున్నారు. బిల్లులు చెల్లించాలనుకునే వారు జలమండలి కార్యాలయాలు, ఆన్ లైన్ విధానంలో మీసేవ, ఆన్ లైన్ కేంద్రాలు, ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం, ఎన్ఈఎఫ్, ఆర్‌టిజిఎస్, బిపిపిఎస్, జలమండలి అధికారిక వెబ్ సైట్, లైన్ మెన్ల ద్వారా చెల్లించవచ్చునని తెలిపారు.

### ఫుడ్ పాయిజనింగ్ ఘటనల బాధ్యులపై

# కఠినచర్యలు తీసుకోవాలి

**మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వాలి**

**గురుకులాలు, కెజిబివిలపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహించాలి**

**నేడు ప్రభుత్వ పాఠశాలలు బంద్-విద్యార్థి సంఘాల డిమాండ్**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే సమీక్షించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వరుస ఘటనలు జరిగినా అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, నారాయణపేట్ జిల్లాలో ఘటన జరగిన వెంటనే డిఇఓను సస్పెండ్ చేసి వనపర్తి డిఇఓగా నియమించారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని తక్షణమే నిధులు పెంచాలని..సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలుల, ఆశ్రమ పాఠశాలలో నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదని.. డైలీవేజ్ వర్కర్లకి ప్రభుత్వం జీతాలు కూడా విడుదల చేయడం లేదన్నారు.

రాష్ట్రంలో ఆర్.ఓ. ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయని.. వాటికి మరమ్మత్తులు చేయించాలని... అలాగే నాసిరకం భోజనం, సరిపడా సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారని.. తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తూ నేడు(నవంబర్30న) రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్నట్లు సంఘాల నేతలు టి.నాగరాజు, ఆర్.ఎల్.మూర్తి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, గ్యార నరేష్, ఎం.నవీన్, టి.శ్యామ్, అనిల్, నాగరాజు, కె.అశోక్ రెడ్డి, జె.రమేష్ తెలిపారు.

## బాలానగర్ సీతాఫలానికి భౌగోళిక గుర్తింపు

**దరఖాస్తు చేసేందుకు ఉద్యాన 'వర్సిటీ కసరత్తు**



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త :** మహ బూబ్‌నగర్ జిల్లా బాలా నగర్‌లో పండే సీతా ఫలం భౌగోళిక గుర్తింపు (జీఐ) కోసం దరఖాస్తు చేయాలని తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాల యం నిర్ణయించింది. భౌగోళిక గుర్తింపు దక్కితే చట్టబద్ధ రక్షణ లభిస్తుందని భావిస్తోంది. ప్రాచుర్యం పొందిన బాలానగర్ సీతాఫలాలకు పోటీగా హైబ్రిడ్ పండ్లు మార్కెట్లోకి వస్తున్నాయి. దీంతో బాలానగర్ సీతాఫలాల విశిష్టతను కాపాడు కునేం దుకు జీఐకి దరఖాస్తు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు అందుకు అవసరమైన కరసత్తు ప్రారంభించింది. ఇప్పటికే దీని కోసం అధ్యయనాలు చేపట్టి గణాంకాలు సేకరించింది. కాగా ఈ ప్రాజెక్టు కోసం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు సుమారు రూ.12.70 లక్షలు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. బాలానగర్ అడవుల్లో పుట్టిన సీతాఫలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు విస్తరించింది. ఆగస్టు నెలాఖరు నుంచి నవంబర్ చివరి వరకు ఆ ప్రాంతాల్లోని ఉన్న ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి కల్పిస్తుంది.

## నేటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

**డిసెంబరు 2 వరకు దరఖాస్తులకు అవకాశం**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2024లో భాగంగా ఎంఈడీ, ఎంపీఈడీ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(శనివారం) నుంచి ప్రారంభం కానుంది. అభ్యర్థులు డిసెంబర్ 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శుక్రవారం తెలిపారు. డిసెంబర్ 3న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించ నున్నారు. డిసెంబరు 3, 4 తేదిల్లో అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థులకి డిసెంబర్ 5న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన అభ్యర్థులు డిసెంబర్ 9 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. అయితే ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సులకి సంబంధించిన సెకండ్ ఫేజ్ సీట్లను గత శుక్రవారం కేటాయించారు. 819 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 340 సీట్లను కేటాయించారు. సీటు పొందిన అభ్యర్థులు ఈ నెల 26లోపుగా ఒరిజినల్ ట్రాన్స్‌పర్ సర్టిఫికెట్(టీసీ)తోపాటు మిగిలిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంబంధిత కాలేజీల్లో చేరాలని సూచించారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలోని కాలేజీల్లో ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో విద్యార్థులు చేరాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

## స్కిల్ వర్సిటీలో విప్రో భాగస్వామి కావాలి

**మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విప్రో భాగ స్వామి కావాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో విప్రో సంస్థ కార్యకలాపాల పురోగతిని వివరించేందుకు శుక్ర వారం ఆ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి రాఘవన్ స్వామినాథన్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఐటి, ఎఫ్ఎంసిజి రంగాల్లో పేరు గడించిన విప్రో తమ సంస్థకు అవసరమయ్యే మానవ వనరులకు స్కిల్ యూనివర్సిటీలో స్వయంగా శిక్షణ ఇచ్చి(ఇండస్ట్రీ డ్రివెన్ ట్రెయినింగ్) నియమించుకోవాలని సూచించారు. డా. రెడ్డీస్ ల్యాబ్స్ ఇదే తరహాలో 80 మంది నిరుద్యోగ యువతకు తమ అవసరాలకు తగినట్లుగా శిక్షణ ఇస్తోందని ఆయన తెలిపారు. ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల పరిశ్రమలను ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలోని 117 శాసనసభ నియోజక వర్గాల్లో మహిళల కోసం మినీ పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అక్కడి మౌలిక సదుపాయాలను వినియోగించుకుని పరిశ్రలకు ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. సమావేశంలో విప్రో కార్పొరేట్ వ్యవహారాల ప్రతినిధి వినయ్ రావత్, టిజిఐఐసి సిఇఓ వి.మధుసూదన్‌లు పాల్గొన్నారు.

## శ్రవణ్‌రావు కేసుపై పోలీసు శాఖ మల్లగుల్లాలు

**ఫోన్ ట్యాపింగ్ కేసు..**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వుండి అమెరికాలో పారిపోయిన మీడియా అధినేత శ్రవణ్‌రావు విషయంలో ఎలా ముందుకు సాగాలనే దానిపై పోలీసు శాఖ మల్ల గుల్లాలు పడుతోంది. ఎనిమిది నెలలకు పైగా పరారీలో వున్న శ్రవణ్‌రావు అమెరికాలోని చికాగోలో తలదాచుకున్నాడని తాజాగా వెలుగు చూడడం తెలిసిందే. ముందస్తు బెయిల్ కోసం శ్రవణ్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణకు రాగా ఈ సందర్భంగా శ్రవణ్‌రావు తరపు న్యాయవాది హైకోర్టు మధ్య ఆసక్తికర వాదనలు జరిగాయి. తన క్లయింట్ ఎక్కడికి పారిపోలేదని, పోలీసులు కావాలని ఫోన్ టా ్యపింగ్ కేసులో ఇరికించారని శ్రవణ్‌రావు తరపు న్యాయవాది తెలపగా,నేరం చేయనపుడు పారిపోవడం ఎందుకు? ధైర్యంగా ముందుకు వచ్చి విచారణకు హాజరుకావచ్చుకదా...పోలీసులకు సహకరించవచ్చు కదా అని హైకోర్టు పేర్కొంది. అరెస్టు చేస్తారనే భయంతోనే తన క్లయింట్ రావ డం లేదని శ్రవణ్‌రావు తరపు న్యాయవాది తెలిపారు. అయితే పోలీసులు అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారణ చేస్తే మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నాయా...? అని పోలీసు శాఖ తర పున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో తాను ఉన్నతా ధికారులను అడిగిన తరువాతే చెబుతానని ఆయన బదులివ్వడంతో ఈ కే సు విచారణ వాయిదా పడింది. అయితే ఈ కేసులో హైకోర్టు చెబుతున్నట్లుగా శ్రవణ్‌రావును అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారణ జరి పేందుకు ఉన్న సానుకూలతలను పోలీసు శాఖ న్యాయ నిపుణులతో చర్చిస్తోందని సమాచారం. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం శ్రవణ రావుకు ముందస్తు బెయిల్ ఇవ్వకూడ దని పోలీసు శాఖ వాదిస్తోంది. ఇదే విషయాన్ని హై కోర్టుకు కూడా స్పష్టం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావు కీలక నిందితుడైనందున ఆయనను అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారిస్తే ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి ఏడున్నర నెలలుగా జైల్లో వున్న నలుగురు తమకు వెంటనే బెయిల్ కావాలని కోర్టును కోరే వీలుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

## తెలంగాణ నుండి వివిధ దేశాలకు 60 శాతం బల్క్‌డ్రగ్ ఉత్పత్తులు ఎగుమతి

**మంత్రి దామోదర రాజనర్సింహాతో టర్కీ రాయబారి ఫిరాట్ సునెల్ భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఇండియాలోని టర్కీ రాయబారి ఫిరాట్ సునెల్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. హైదరాబాద్ టర్కీ దేశాల మధ్య నిజాం కాలం నుండి మెరుగైన సంబంధాలు ఉండేవ న్నారు. టర్కీ రాయబారి హైదరాబాదులోని సంస్కృతి, సాంప్రదాయాలను చూసి తాను సొంత దేశంలో ఉన్న అభిప్రాయం కలిగింద న్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ టర్కీ దేశపు రాయబారి ఫిరాట్ సునెల్ కు వెల్లడించారు. ముఖ్యంగా సామాన్యులకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 34 ప్రభుత్వ మెడికల్ కళాశాల తో పాటు 28 నర్సింగ్ కళాశాలలు, పారా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 74 ట్రామా కేర్ సెంటర్లుతో పాటు మెరుగైన హెల్త్ ఎడ్యుకేషన్ ను రాష్ట్రంలో అందించేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. 60 శాతం బల్క్ డ్రగ్ ఉత్పత్తులు తెలంగాణ నుండి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా టర్కీ తెలంగాణల మధ్య మెరుగైన సంబంధాలను పునరుద్ధరణ జరగాలని కోరుకున్నారు. మెడికల్ ఫ్యాకల్టీ, మెడికల్, మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ టర్కీ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడాలని కోరుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, టిజిఎంఎస్ఐడిసి ఎండీ హేమంత్ సహదేవ్‌రావ్‌లు పాల్గొన్నారు.

## ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తివేతకు కుట్ర

- మంత్రులు, ఎమ్మెల్యేలను రాష్ట్రంలో తిరగనీయం
- జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక




విద్యార్థుల సభలో ప్రసంగిస్తున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీసభ్యుడు ఆర్.కృష్ణయ్య. చిత్రంలో వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాత వార్త:** విద్యార్థుల భవి ష్యత్తును అంధకారం లోకి నెట్టేందుకు ప్రభుత్వం ఫీజుల రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నదని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు విద్యార్థి లోకం మరో ఉద్యమానికి సిద్ధం కావా లని ఆయన పిలుపు నిచ్చారు.

తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్ర వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'విద్యార్థుల ఫీజుల పోరు సభ'లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ నిధులు ఖర్చుచేసిందని, మరో 80 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకు వచ్చిందని, కాని విద్యార్థుల ఫీజుల రీయంబర్స్ మెంట్ కోసం కేవలం 4 వేల కోట్ల రూపాయలు కేటాయించ కుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఆరోపించారు.

విద్యార్థులు తిరగబడితే ప్రభుత్వాలు కూలి పోతాయని, గతంలో రుజువైందని ఆయన గుర్తు చేశా రు. తక్షణమే ఫీజుల రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనీయబోమని హెచ్చరించారు. సభలో బిసి నాయకులు నీల వెంకటేశ్, గుజ్జ సత్యం, మల్లేష్‌యాదవ్, నంద గోపాల్, పగిళ్ల సతీస్, బాలయ్యముదిరాజ్, రాందేవ్ మోదీ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి తదితరులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 416

**హైదరాబాద్ (బేగంపేట), నవంబరు 29, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 416 దరఖాస్తులు అందాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 158,పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 73, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 60, విద్యుత్ శాఖ కు సంబంధించి 53,హోం శాఖకు సంబంధించి 17, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 02, ఇతర శాఖలకు సంబంధించి 53 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి,దివ్యలు పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు.ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది పేరుకే ప్రజాపాలన

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానిది పేరుకే ప్రజాపాలన, కాని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబరు 7తో ఏడాది పాలన పూర్తవుతోంది. ఈ సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో రైతు సదస్సు నిర్వహిస్తున్నదని, రాజ్యాంగాన్ని చేతపట్టుకుని ప్రమాణస్వీకారం చేసి.. ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులను అరెస్టులు చేయిస్తున్నారని అన్నారు. మహబూబ్‌నగర్‌లో ప్రజాపాలన విజయోత్సవాలతో పేరుతో రైతు సభ పెట్టుకుని, నల్లగొండ జిల్లాలో నాయకులను అరెస్టు చేయిస్తున్నది అన్నారు. యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, వరంగల్, నిజామాబాద్, మిర్యాలగూడ, నల్లగొండ, హైదరాబాద్, రంగారెడ్డిలో ఎక్కడికక్కడ బిజెపి కార్యకర్తలను అక్రమ అరె స్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు ఆహారం సరిగ్గా అందకపోవడంతో, అస్వస్థతకు గురవు తున్నా రు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, సీనియర్ నేతలు నాగూ రావు నామాజిని హౌస్‌అరెస్ట్ చేయడం దుర్మార్గచర్య అంటూ మండిపడ్డారు.

# అంచనాలు పెంచుతోన్న 'విడాముయర్చి' టీజర్

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం విడాముయర్చి. ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతికి విడుదలవుతుంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కంప్లీజ్ చేసుకుంటోంది.



తాజాగా విడాముయర్చి టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమాలో హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరావా లేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో సినిమా యాక్షన్ బేస్డ్ మూవీగా తెరకెక్కింది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తున్నారు. చివరకు తనకు కావాల్సిన దాని కోసం విలన్స్ భరతం పడుతున్నారు. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో ఆయన మెప్పించబోతున్నారు అజిత్. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..విడాముయర్చి సినిమాను నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో ఈ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మంగాత (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్ కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడి యెన్స్‌ను మెప్పించనున్నారు. అలాగే విడాము యర్చిలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. వారి పాత్రలను కూడా టీజర్‌లో రివీల్ చేశారు. అలాగే సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతాన్ని అందిస్తుండగా ఓం ప్రకాష్ ఈచిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్‌ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్‌చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అనువర్దన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్‌కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహర సుతన్(వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒ.తమిల్), నాయుడు సురేంద్ర కుమార్ ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ తెలుగు) సినిమాలో భాగమయ్యారు.

# 'గేమ్ ఛేంజర్' నుంచి మెలోడి సాంగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్. భారీ అంచనాల నడుమ 2025లో విడుదలవుతున్న పాన్ ఇండియా మూవీ. ఈచిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. విడుదల తేదీ దగ్గరవుతున్న కొద్దీ రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని స్టార్ డైరెక్టర్ శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడింది. ఈ చిత్రం నుంచి రొమాంటిక్ సాంగ్ విడుదలైంది. తెలుగులో నా నా హైరానా.. హిందీలో జానా హైరాన్ సా.. తమిళంలో లై రానా అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామ జోగయ్య శాస్త్రి రాశారు. ప్రేమలో ఉన్న హీరోహీరోయిన్లు ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలు పదాల రూపంలో అందంగా అమర్చినట్లు కుదిరాయి. ఇక మేకింగ్ విషయానికి వస్తే శంకర్ మరోసారి పాటలను చిత్రీకరించటంలో తనకు తానే సాటి అని మరోసారి నా నా హైరానా పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇండియాలోనే ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్‌ఫ్రా కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో పాట మనసుని తేలిక పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్ణాటిక్ కాంబో)గా ట్యూన్ చేశారు. అలాగే బర్న్ టోన్స్‌ను ఉపయోగించారు. రెండు మోనో టోన్స్‌ను ఓ స్టీరియో సౌండ్‌గా మార్చి ఈ పాటలో ఉపయోగించటం విశేషం. సారెగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్నగేమ్ చేంజర్ సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిస్ కొరియోగ్రఫీని అందించారు. ఈ పాటను విడుదల చేస్తున్నట్లుగా అనౌన్స్ చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో పాటపై అంచనాలను ఎంతగానో పెంచింది. ఇప్పుడు పాట విడుదలయ్యాక పాట వారి అంచనాలను మించి ఉందని అందరూ భావిస్తున్నారు. ఇప్పటి వరకు గేమ్ చేంజర్ సినిమా నుంచి విడుదలైన జరగండి జరగండి... రా మచ్చా రా.. పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు విడుదలైన మూడో సాంగ్ నా నా హైరానా ఈ అంచనాలను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లింది. రీసెంట్‌గా విడుదలైన గేమ్ చేంజర్ టీజర్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ను ఇప్పటి వరకు చూపించనటువంటి ఓ సరికొత్త అవతార్‌లో శంకర్ ఆవిష్కరిస్తున్నారు. ఇందులో చరణ్ పవర్‌ఫుల్ ఐఏఎస్ ఆఫీసర్ పాత్ర చేయటంతో పాటు సమాజానికి సేవ చేయాలనుకునే ఉత్సాహవంతుడైన యువకుడి పాత్రలోనూ కనిపించనున్నారు. సినిమాలో హై రేంజ్ యాక్షన్ సన్నివేశాలు, పొలిటికల్ ఎలిమెంట్స్, ఆకట్టుకునే కథనం, నటీనటుల అద్భుతమైన పనితీరు ఇవన్నీ ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతినిస్తాయి. ఎస్.తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య, సముద్రఖని, అంజలి, నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్‌గా మూవీ అలరించనుంది. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్ సినిమా ను తమిళంలో ఎస్‌వీసీ, ఆదిత్య రామ్ మూవీస్ విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిల్మ్స్ అనీల్ తడానీ విడుదల చేస్తున్నారు.



# 'బచ్చల మల్లి' టీజర్ లాంచ్

హీరో అల్లరి నరేష్ తన అప్‌కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఖిబచ్చల మల్లిఖిలో కంప్లీట్ మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ మెయిన్‌గా అల్లరి నరేష్ పాత్రపై ఫోకస్ చేస్తోంది. అల్లరి నరేష్ క్యారెక్టర్‌ని కేర్ ఫ్రీ, మొండిపట్టుదల, మూర్ఖత్వం వ్యక్తిగా టీజర్ హైలెట్ చేస్తోంది. అమృత అయ్యర్ క్యారెక్టర రిజెక్ట్ చేసినప్పటికీ ధైర్యంగా ఆమెతో ఫ్లర్ట్ చేస్తాడు. టీజర్ అతని రెబల్, నిర్లక్ష్య వైఖరి చూపిస్తోంది. అతను ఇతరుల అభిప్రాయాలని పట్టించుకోకుండా తన స్వంత నిబంధనలపై జీవితాన్ని గడపాలని నిశ్చయించుకున్నాడు. నరేష్ పాత్ర పిల్లల నుంచి విరాళాల పెట్టెను తీసుకున్నప్పుడు, అతని రియల్ నేచర్‌ని ప్రజెంట్ చేసే మూమెంట్ తో టీజర్ ఎండ్ అయ్యింది. నరేష్ మాస్ లుక్, అతని పెర్ఫార్మెన్స్ కంప్లీట్ చేస్తూ ఈ మాస్ క్యారెక్టర్‌కి డెప్త్ తీసుకొచ్చింది. టీజర్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. బచ్చలమల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, తెలుగు సినిమా అభిమానులందరికీ నమస్కారం. మీడియా మిత్రులకు ధన్యవాదాలు. డైరెక్టర్ సుబ్బు గారు మూడేళ్లు ఈ సినిమాతో జర్నీ చేశారు. ఈ సినిమా గురించి తప్ప దేని గురించి ఆలోచించలేదు. అది నాకు చాలా నచ్చింది. ఆయన కథ ఎంత అద్భుతంగా చెప్పారో అంతకంటే అద్భుతంగా సినిమా తీశారు. సినిమా చూశాను కాబట్టి అంత కాన్ఫిడెంట్ గా చెప్తున్నాను. ఈ సినిమాలో సాంగ్స్ చాలా స్పెషల్‌గా ఉండబోతున్నాయి. విశాల్ అండ్ డైరెక్టర్ సుబ్బు గారు దాదాపు 6 నెలలు కూర్చుని ఈ సినిమా కోసం పాటల్ని సిద్ధం చేశారు. చాలా కష్టపడి ఇష్టపడి చేశారు. ఎడిటింగ్ చోటా, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి అందరూ కలిసి ఒక టీం ఎఫర్ట్‌గా ఈ సినిమా చేశాం. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఆర్టిస్టు టెక్నీషియన్ గురించి మాట్లాడతారు. ప్రసాద్ బెహరా చాలా మంచి యాక్టర్. చాలా సెటిల్ గా చేస్తాడు. తను పెద్ద స్టార్ కావాలని కోరుకుంటున్నాను. మధుగారు తెర వెనక చాలా కీలక పాత్ర పోషించారు. అమృత దగ్గర్నుంచి ఈ సినిమాలో నటించిన అందరికీ చాలా మంచి పేరు వస్తుంది. బచ్చల మల్లి.. గమ్యం, నాందిలా ప్రేక్షకుల మనసులో నిలిచిపోయే సినిమా అవుతుంది. నాంది చేసినప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నానో, ఈ సినిమా చేస్తున్నప్పుడు కూడా అంతే హ్యాపీగా ఉన్నాను. బచ్చలమల్లి డిసెంబర్ 20 తేదీన మీ ముందుకు వస్తుంది. థియేటర్లో అందరూ తప్పకుండా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ అమృత అయ్యర్ మాట్లాడుతూ, టీజర్ రెస్పాన్స్ చూసినప్పుడు డిసెంబర్ 20 బిగ్ హిట్ అనే కాన్ఫిడెన్స్ వచ్చేసింది. బచ్చలమల్లి సినిమాకి వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. నరేష్ చాలా అగ్రెసివ్ క్యారెక్టర్ చేశారు. అంత మంచి క్యారెక్టర్ రాసిన డైరెక్టర్‌కి థాంక్యూ సో మచ్ అన్నారు. డైరెక్టర్ సుబ్బు మంగదేవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా మూడేళ్ల కష్టం. నా డైరెక్షన్ టీంకి థాంక్యూ. నాతో పాటు సమానంగా కష్టపడ్డారు. ఈ



సినిమా సక్సెస్‌లో సగం క్రెడిట్ ఆయనకి దక్కుతుంది. కరోనా సమయంలో హాస్పిటల్లో ఉన్న మాఅమ్మని చూడ్డానికి సరైనసమయంలో వెళ్లలేకపోయాను. నేను వెళ్లేటప్పుడు అదే చివరి చూపు అయింది. అప్పుడు నాకు అర్థమైంది జీవితంలో ఏ విషయాన్ని కూడా టేక్ ఇట్ ఫర్ గ్రాంటెడ్‌గా తీసుకోకూడదు.

# ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ 'వికటకవి'


ఓటీటీల్లో, వెబ్ సిరీస్‌లకు పని చేయటం అనేది యంగ్ టాలెంట్, యంగ్ టెక్నీషియన్స్‌కు గుడ్ ఫ్లాట్‌ఫామ్స్. అయితే వర్క్ పరంగా ఎప్పటికప్పుడు హిందీ, ఫ్రెంచ్, కొరియన్ వంటి ప్రాజెక్ట్స్‌ను చూస్తుంటాను. బిజీగా ఉన్నామని అప్‌డేట్ కావటం మానుకోలేం అని అన్నారు. **ఫ్యాషన్ డిజైనర్‌గా ఎలా మారారు?** జాబ్ రిజైన్ చేసిన తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఆ సమయంలోనే ఫ్యాషన్ డిజైనింగ్‌లో జాయిన్ అయ్యాను. ఇంట్లో కుట్లు, అల్లికలు నేర్పించటం వల్ల అయితే కూడా ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తే బిజినెస్ పెట్టటానికి బావుంటుందని పించింది. నలభై ఏళ్లు వచ్చిన తర్వాత బోటిక్ బిజినెస్ పెడదామని అనుకుంటుండేదాన్ని. కానీ.. ఎలాగూ జాబ్ రిజైన్ చేశాం కదా.. ఇప్పుడు బోటిక్ బిజినెస్ పెడదామని నిర్ణయానికి వచ్చాను. దాంతో హాంస్టెగ్‌లో ఏడాదిపాటు ఫ్యాషన్ డిజైనింగ్ డిప్లొమా కోర్స్ చేశాను. **సినీ ఇండస్ట్రీలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు?** రెగ్యులర్‌గా ఇతర డిజైనర్స్ వచ్చి నా దగ్గర స్టిచింగ్ చేసుకుని వెళుతుండేవారు. అలా మొదలైన ఈప్రయాణంతో నేను కూడా మెల్లగా సినీఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. పలాస మూవీకి నేను డిజైనింగ్ మాత్రమే చేసిచ్చాను. షూట్‌కి వెళ్లలేదు. ఎందుకంటే ఓ ఫుల్ ఔట్‌డోర్ ప్రాజెక్ట్‌ని తక్కువ బడ్జెట్‌తక్కువ మ్యాన్ పవర్‌తో ఎలా హ్యాండిల్ చేయాలి అని తెలుసుకున్నాను. **పీరియాడిక్ సిరీస్ వికటకవికి వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**




సర్వం శక్తి మయం సిరీస్‌కు పని చేయటం నాకు వికటకవి సిరీస్‌కు వర్క్ చేయటానికి ఎంతగానో హెల్ప్‌అయ్యింది. నిజానికి సర్వం శక్తిమయంసిరీస్ తర్వాత పీపుల్ మీడియా బ్యానర్ సంస్థ నిర్మించిన సిరీస్ హరికథకు వర్క్ చేశాను. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. **సినిమాలు..సిరీస్‌లు.. రెండింటికి వర్క్ చేయటంలో ఉన్న వత్యాసం ఏంటి?** సిరీస్‌లకు వర్క్ చేసే సమయంలో బడ్జెట్‌కు సంబంధించిన పరిమితులుంటాయి. తక్కువ బడ్జెట్‌లో ఎక్కువ ఔట్‌పుట్ ఎదురు చూస్తారు. అయితే సినిమాల విషయానికి వచ్చే సరికి బడ్జెట్ విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది. సిరీస్‌లకు వర్క్ చేసేటప్పుడు డైరెక్టర్‌తో పాటు ఓటీటీలకు సంబంధించిన ఇన్‌పుట్స్ చాలానే ఉంటాయి. కానీ సినిమాల్లో మాత్రం డైరెక్టరే ఫైనల్ డిసిషన్ మేకర్. **టెక్నీషియన్‌గా ఎలా అప్‌డేట్ అవుతుంటారు?** టెక్నిషియన్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి. నేను సినిమాలు చేసిన తర్వాత వెబ్ సిరీస్‌లకు వర్క్ చేయలేదు. సిరీస్‌లకు వర్క్ చేయటంతోనే కెరీర్ స్టార్ట్ అయ్యింది.

# 'ప్రొడక్షన్ నం1' యాక్షన్ షెడ్యూల్

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని డెబ్యూటెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పనిచేస్తుండగా హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రం 60శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేయడానికి టీం సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: నాగ శౌర్య, సముద్ర ఖని, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వి, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్), నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి, బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ డీవోపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రాజీవ్ నాయర్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వర రావు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పృథ్వీ కొరియోగ్రాఫర్లు: రాజు సుందరం, ప్రేమ్ రక్షిత్, విజె శేఖర్, శోబి పాల్రాజ్, లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్, పిఆర్వో: వంశీ-శేఖర్.



# మోక్షజ్ఞ చరిష్మాటిక్ న్యూ స్టిల్ రిలీజ్


విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, అగ్రహీరోపొలిటీషియన్ నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ డైరెక్టర్ క్రియేటివ్ జెమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించే క్రేజీ ప్రాజెక్ట్‌తో గ్రాండ్‌గా అరంగేట్రం చేయబోతున్నారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)లో భాగం అవుతుంది. మెమరబుల్ పెర్ఫార్మెన్స్‌తో అలరించడానికి మోక్షజ్ఞ నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో ఇంటెన్స్ ట్రైనింగ్ పొందారు. మోడరన్, స్టైలిష్ లుక్‌లో అద్దంలోకి చూస్తున్న మోక్షజ్ఞ కొత్త స్టిల్ విడుదలైంది. ఈ స్టిల్ అతని నేచురల్ చరిస్మా, కాన్ఫిడెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. పర్ఫెక్ట్ స్టైల్ చేసిన హెయిర్, గడ్డంతో, చెక్ షర్ట్ ధరించి అద్భుతంగా కనిపించారు. అతని స్లీక్ ఎప్పిరియన్స్ తెలుగు చిత్ర పరిశ్రమలో కాబోయే ప్రామిసింగ్ స్టార్‌ని సూచిస్తుంది. ఎమ్ తేజస్విని నందమూరి ప్రెజెంటర్‌గా, లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నారు. మోక్షజ్ఞ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. పౌరాణిక ఇతిహాసం నుంచి ప్రేరణ పొందిన ఈ చిత్రం ప్రీప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.



# 'కేశవ చంద్ర రమావత్' చాలా అద్భుతం

విభూది ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ ద్వారా ఈనెల 22వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం కేశవ చంద్ర రమావత్. గరుడవేగ అంజి సినిమాటోగ్రఫీ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందించారు. జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్, అనన్య కృష్ణన్ ప్రధాన పాత్రలుగా తాగుబోతురమేష్, జోర్దార్‌సుజాత, తనికెళ్ల భరణి ధనరాజ్, మైమ్ మధు తదితరులు కీలకపాత్రలో పోషించారు. అయితే ఈ చిత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ హరీష్ రావు మరికొందరు పార్టీ కార్యకర్తలతో కలిసి చూడడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, జబర్దస్త్‌తో అందరికీ పరిచయమై ఈరోజు వెండితెరకు చేరిన రాకేష్‌కి, అలాగే ఈచిత్రంలో పని చేసినకళాకారులకు, సినిమా టీంకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ చిత్రం చాలా అద్భుతంగా తీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకి ఆ తర్వాతకి ప్రజల జీవితాలు ఎలా ఉన్నాయి అనేది చూపిస్తూ ఓ మంచి ప్రేమ కథతో తెలంగాణ గ్రామీణ వాతావరణానికి జోడించి ఈ చిత్రం తీయడం జరిగింది. సెంటిమెంటులతో మంచి ఎమోషన్ తో ఈ చిత్రాన్ని ఎక్కడ బోర్ కొట్టకుండా చిత్రం తెరకెక్కించారు. ఒక వైపు తెలంగాణ అభివృద్ధి చేసిన తీరును చూపిస్తూ గ్రామీణ వాతావరణం జీవితాలను వారి జీవనశైలి చాలా అద్భుతంగా చూపించారు. మరొకసారి ఈ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. రాకేష్ ముందు ముందు మరెన్నో సందేశాత్మక సినిమాలను తీయాలని కోరుకుంటున్నాను అన్నారు. రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ, ఈ సినిమాను మొదటి నుండి ఆదరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమాకు ఎంత పెద్దఅవార్డు వచ్చిన హరీష్‌రావు రావడం అనేది అంతకంటే ఎంతో పెద్ద అవార్డు. హరీష్‌రావు వచ్చి ఈ సినిమాని చూడటమే ఈ సినిమాకు వచ్చిన ఆస్కార్ అవార్డుగా భావిస్తున్నాను. హరీష్ రావు వచ్చి ఈ సినిమాను చూడటమే ఒక అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. బిఆర్ఎస్‌పార్టీకి సంబంధించిన నాయకులు మాట్లాడుతూ, కెసిఆర్ సినిమా చూడటం జరిగింది. చిత్రబృందం ఏంతోఅందంగా గ్రామీణ వాతావరణం, అలాగే హైదరాబాద్‌లో చిత్రీకరించారు. కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరంలో తెలంగాణను ఎంతగా అభివృద్ధి చేశారో చూపిస్తూ ఈ సినిమా తీశారు.





# ఆరోగ్యకరమైన బిడ్డగా..



తల్లి కాబోతున్నానని తెలిసినప్పట్నుంచీ.. బిడ్డ గురించి అమ్మకి ఎన్నెన్ని కలలో! ఎప్పుడెప్పుడు బిడ్డని చూస్తానా.. తనివితీరా ఎత్తుకుందామా అనిప్రతి తల్లీ ఆరాటపడుతుంది. బిడ్డ క్షేమం కోసం తీసుకునే జాగ్రత్తలకైతే కాదనే ఉండదు. మరి ఆరోగ్యకరమైన బిడ్డగా ఎదగాలంటే అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. పాపాయి రాకకోసం అంతలా ఎదురుచూస్తామా.. చిన్న ముఖం, చిట్టి చిట్టి చేతులు, పాదాలతో అరచేతుల్లో పట్టే చిన్నారిని చూస్తే కాస్త సందేహం! ముట్టుకుంటే ఎక్కడ కందిపోతారో.. మరీ గట్టిగా ఎక్కడ పట్టేసుకుంటామో అన్న భయం మరి.కానీ అధ్యయనాలేం చెబుతున్నాయో తెలుసా.. పసివాళ్లని కనీసం 2 గంటలైనా ఎత్తుకోవాలని. అప్పుడే భయం లేకుండా పెరుగుతారు.కాకపోతే మెడ కండరాలు ఇంకా గట్టిపడవు కాబట్టి, ఎత్తుకునేటప్పుడు మెడ కింద చేయి ఉంచి జాగ్రత్తగా ఎత్తుకోవాలి. ఈ విషయంలో నిపుణుల సలహా తీసుకుంటే సరిపోతుంది.

**శుభ్రత ముఖ్యం...** పసివాళ్లకి రోగనిరోధకత చాలా తక్కువ. దీంతో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, పాపాయికి సంబంధించి ఏ పనులు చేస్తున్నా నీళ్లతోకానీ, శానిటైజర్ తోకానీ చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. చిన్నారి రాక ఎవరికైనా ఆనందమే. అభినందనలతో స్నేహితులు, బంధువులు రావడమూ సహజమే. బయటి నుంచి వచ్చేవారు కాళ్లూచేతులూ కడుక్కునేలా చూడండి. తొమ్మిది నెలల ఎదురుచూపులు... పాపాయితో ఆడుకోవాలని చాలామందికి ఉంటుంది అలాగని వాళ్లని పట్టి ఊపడం, నవ్వించాలనే ప్రయత్నంలో ఎగరేయడం లాంటివి వద్దు.... ప్రమాదం. నిద్ర లేపాలంటే పాదాలను మృదువుగా రుద్దండి... చాలు.

**అసలే... చలికాలం:** పసివాళ్లకి వెచ్చదనం చాలా అవసరం. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం మనతో ప్రస్తుత పిల్లలకు మందమైన దుస్తులు వేయాలి. అందంగా కనిపించాలని బిగుతుగా ఉన్నవీ, చర్మానికి రాసుకుపోయేవీ వేయొద్దు. మృదువుగా, గాలి తగిలే లాంటివే ఎంచాలి. అసలే చలికాలం.... అలాగని మరీ మందమైన దుస్తులు వేసినా అతి వేడితో ఇబ్బంది పడతారు. గది వెచ్చగా, తక్కువ వెలుతురుతో ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్రపోతారు. హ్యూమిడిఫయర్ పెడితే చర్మం పొడిబారకుండా ఉంటుంది. జలుబు సమస్య ఉండదు. తల్లిపాలు పిల్లలను అనే అనారోగ్యాల నుంచి కాపాడతాయి. కాబట్టి, తల్లీ ఆరోగ్యంగా, వారి రోగనిరోధకత పెంచేవి తింటే ఈ విషయంలో పథ్యం అంటూ కూర్చోక వైద్యుల సలహా మేలు.

**. ఇవి చూసుకోవాలి**చర్మసంరక్షణ కోసమనీ... తాజాగా అనిపించాలనీ క్రీములూ పెర్ఫ్యూమ్లూ వాడుతుంటాం. కానీ వాటిల్లోని పరిమళాలు చిన్నారికి వాటిని కలిగిస్తాయి. అలర్జీలకు కారణం. కాబట్టి పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వారివే కాదు మీరు ఉత్పత్తులూ పరిమళాలు, రసాయనాలు ఆయుండాలి. అస్తమానూ వసాలు మార్చలేక ఇప్పుడు డైపర్లు వాడుతునవారే ఎక్కువ అయితే వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఈ కాలం అవీ త్వరగా పీల్చలేవు. అసలే లేత శరీరం.. ఇన్ఫెక్షన్లు వస్తాయి., ర్యాష్‌క్రీమ్ దగ్గరుంచుకోవాలి. పాపాయి ఆరోగ్యమే మన అంతిమ లక్ష్యం. అది నెరవేరాలంటే వ్యాక్సిన్లనూ సకాలంలో వేయించాలి. □

# పర్యావరణ పరిరక్షనే ఆశయం..



**సహజ వనరుల విధ్వంసాన్ని చూసినప్పుడు... పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని మధనపడుతుంది. కానీ అది ఎంతటి నష్టమో మనకు అర్థం కాదు. ఆ నష్టం విలువ రూపాయితో సహా లెక్కకట్టి చెబుతారు డాక్టర్ హరిప్రియ గుండిమెడ. ఓ వైపు ఐఐటియు ఆర్థికశాస్త్రం బోధిస్తూనే, గ్రీన్ అకౌంటింగ్ నిపుణురాలిగా పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తుచేస్తున్నారీమె!**

విజయవాడ నుంచి భీమవరం వెళ్లి ఇంజినీరింగ్ చేయడానికి.. అంత దూరం వెళ్లగలనా, సివిల్ ఇంజినీరింగ్ కష్టమేమో.. ఇలా ఆలోచించి ఉండిపోయా. అలాంటి నేను... తర్వాత కాలంలో కెరియర్ కోసం విదేశాలకూ వెళ్లాను. నాన్న కేశవ రామయ్య ఈనాడులో జర్నలిస్టుగా చేసేవారు సివిల్స్ విజేతల వార్తల్ని చూపిస్తూ వాళ్లను మెచ్చుకునేవారు. అలా నాకూ సివిల్స్ లక్ష్యం ఉంది. విజయవాడలోని ఎన్ఎస్ఎమ్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నా. సిద్దార్థ మహిళా కళాశాల నుంచి బీఎస్సీ పూర్తిచేశా. పీజీ చేస్తూనే సివిల్స్‌కు సిద్ధమవ్వాలనుకున్నా. వరంగల్ ఆర్ఈసీ(ఇప్పుడు నిట్)లో ఎమ్మెస్సీ మ్యాథ్స్ చేరారు. అక్కడి వాతావరణం నన్ను జీవితం గురించి పెద్దగా ఆలోచించేలా చేసింది.

**గణితం నుంచి...** పిజి చేస్తున్నప్పుడే ముంబయిలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రిసెర్చ్ (ఐజీఐడీర్) గురించి తెలిసింది. ఆర్థిక రంగంలో పరిశోధనల్ని ప్రోత్సహించడానికి దీన్ని ఆర్బీ ప్రారంభించింది. ప్రవేశానికి మ్యాప్ జనరల్ అవేర్నెస్, పరిజ్ఞానం అవసరమన్నారు. ఆ పరీక్షలో మొదటిస్థానం వచ్చింది. రూ.3500 స్టైపెండ్, వెంటనే చేరిపోయా. ఆ కోర్సుపైనే పూర్తిగా దృష్టిపెట్టాల్సి రావడంతో సివిల్స్ ప్రిపరేషన్‌ను ఆపేశా. అప్పుడే 'క్లైమేట్ చేంజ్' గురించి మాటలు మొదలుపెట్టారంతా. పీహెచ్‌కి ఖఎన్విరాన్‌మెంటల్ ఎకనామిక్స్ఖ ను ఎంచుకోవచ్చు. ప్రత్యేకించి గ్రీ అకౌంటింగ్పైన దృష్టి పెట్టా. 1998లో వెనిస్ వెళ్లి సర్ ప్రెజెంట్ చేశా. మొదటిసారి విమానం ఎసింది అపుడే పీహెచ్ డీ పూర్తికాకముందే ప్రముఖ 'మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా చేరా. మధ్యలో స్వీడన్ యూనివర్సిటీ, లండన్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పోస్ట్ డాక్టోరల్ కోర్సులు చేశా. కొన్నాళ్లు అమెరికాలోనూ ఉన్నా. .2007లో ఐఐటీ బాంబేలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం రావడంతో చేరారు. ప్రస్తుతం అక్కడ ఎకనామిక్స్ ఛైర్ ప్రొఫెసర్గా ఉన్నా. పాఠాలు చెబుతూనే అధ్యయనాలు చేస్తుంటారు. జీడీపీని చూసి వృద్ధి సాధిస్తామని అనుకుంటాం. దాని వెనక పర్యావరణానికి ఎంత నష్టం జరుగుతుందో లెక్కించేదే గ్రీన్ అకౌంటింగ్. ఒక చెట్టు విలువంటి. కలప ధరనే చెబుతాం. కానీ పర్యావరణపరం గా అదిచ్చే ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకోవడం, మృత్తికా క్రమక్షయాన్ని తగ్గించడం, భూగర్భ జలాలను పెంచడం.. ఇవన్నీ చూడాలి, మన్మోహన్‌సింగ్ ప్రధానిగా మనదేశంలో గ్రీన్ అకౌంటింగ్ లెక్కించడం పైన వేసిన కమిటీలో సభ్యురాల్ని. మావారు వినేశ్ కుమార్ ఐఐటీ బాంబేలోనే ప్రొఫెసర్, ఐజీఐడీఆర్‌లో బ్యాచ్‌మెట్, మాకో అబ్బాయి, ప్రస్తుతం ట్వెల్త్ చదువుతున్నాడు.

**అందుకే డిమాండ్..**సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా... ఆర్థిక వ్యవస్థ సరిగ్గా లేకపోతే ప్రయోజనం లేదు. అందుకే ఎకానమీ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఐఐటీల్లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎకనామిక్స్ తప్పనిసరి సబ్జెక్ట్. 2017లో ఖబీఎస్ ఇన్ ఎకనామిక్స్ఖ కోర్సు తెచ్చాం. దీనికీ డిమాండ్ పెరిగింది. దీంట్లో ఐఐ, డేటా సైన్స్ నేర్చుకోవచ్చు. ఈ డిగ్రీ ఉన్నవాళ్లకే కన్సల్టెన్సీ కంపెనీలు అత్యధిక జీతాలు ఇస్తున్నాయి. ఈ ఏడాది టాపర్లు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ తర్వాత బీఎస్ ఎకనామిక్స్న ఎక్కువగా ఎంపిక చేస్తారు.

**పార్కు విలువ రూ.15 లక్షల కోట్లు!** ముంబయిలోని సంజయ్ గాంధీ నేషనల్ పార్క్. 87 చ.కి.మీ. మేర విస్తరించిన సహజమైన అడవి. దీని విలువ రూ.15 లక్షల కోట్లు, భూమి విలువ కాకుండానే. మిలీనియం ఎకోసిస్టమ్ అసెస్‌మెంట్ విధానంలో దీన్ని లెక్కించా. దీన్నుంచి లభించే ఆహారం, వంటచెరకు, జల వనరులు, కాలుష్య నివారణ, వరదల నివారణ, చెట్లు నిక్షి కర్బన నిల్వలు... తదితరాల్ని పరిగణనలోకి తీసుకున్నా. ఆ లెక్కన పార్కుతో ఏటా పర్యావరణానికి రూ.63వేల కోట్ల విలువైన మేలు జరుగుతుంది. ప్రజలను హృదయ, శ్వాససంబంధ వ్యాధుల నుంచి రక్షిస్తూ రూ.514 కోట్ల ఖర్చును తగ్గిస్తోంది. నగర గరిష్ఠ ఉష్ణోగ్రతని 1.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గిస్తోంది. పార్కులూ, పచ్చదనం ప్రాముఖ్యతని చెబుతోంది అధ్యయనం. □

# ఆకర్షణీయమైన లుంగీ ఫ్యాషన్



ఆ మధ్య ఎవరో ఒకమ్మాయి లండన్ వీధుల్లో లుంగీ చుట్టుకుని తిరిగింది. ఆ వీడియో అప్పట్లో వైరల్ అయ్యింది కూడా. ఇక స్టేజి మీద 'లుంగి డ్యాన్స్' వేసినప్పుడు కట్టిన అమ్మాయిలూ చాలామందే! అన్నీ సరదాకి. ఫ్యాషన్‌గా ఎప్పుడైనా ప్రయత్నించారా? అమ్మాయిలు... లుంగీనా! అది అబ్బాయిలది కదా అని ఆశ్చర్యమేస్తోందా? కానీ మార్కెట్లో బోలెడు డిజైన్లు సందడి చేస్తున్నాయి. రాత్రుళ్లు అనుకూలంగా ఉంటాయని వేసుకోవడము కాదు... వేడుకల కోసమూ ప్రత్యేకంగా డిజైన్ చేసినవి ఎక్కువే ఈ ఫ్యాషన్ కొత్తగా మనకోసం పుట్టుక రాలేదు. పూర్వం... కొన్ని శతాబ్దాల క్రితం మహిళలూ లుంగీలను ధరించినవారే. ఈశాన్య రాష్ట్రాల్లోనే కాదు, ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లో మహిళల ఫ్యాషన్‌లో ఇప్పటికీ భాగమే. సరంగ్, ముందు, థామి... ఇలా బోలెడు పేర్లతో పిలుస్తారు. అసలు ఈ సంస్కృతి మొదలైందీ మన దేశంలోనే అని చెబుతారు. ఇప్పుడు పర్యావరణహితం, సస్టెయినబిలిటీ, ఎథికల్ ఫ్యాషన్ అంటూ మరోసారి తెరమీదకి వచ్చాయంతే! లుంగీ అంటున్నారు కదా అని అబ్బాయిల్లా చుట్టుకోవాలేమో అన్న కంకరొద్దు. చూడ్డానికే అలా కనిపిస్తుంది కానీ... చాలావరకూ స్కర్టే ఉంటాయి. క్రాప్, త్రీ ఫోర్త్, షార్ట్ టాప్లు అంతెందుకు కొట్టో కూడా వేసుకునేలా భిన్నరకాలెన్నో దొరుకుతున్నాయి! ఏ వాతావరణంలో అయినా సౌకర్యాలను అందించడం ఈ లుంగీ స్టైల్ ప్రత్యేకత. అందుకే నా సులువుగా మన మనసు దోచేస్తున్నాయి. ఆసక్తి కలిగిందా... అయితే వీటినోసారి చూసేయండి. నచ్చిన స్టైల్ని ప్రయత్నించు. □

ఫ్యాషన్ ఫ్యాషన్












# ఫేస్‌ప్యాక్ ఎందుకిక?



చూడచక్కని రంగే కాదు... అమోఘమైన పోషకాలూ కమలాల సొంతం. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటే ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో ముందుంటాయి..అవసరం లేదికి: గాయాలు త్వరగా మానేట్లు చేయడంతోపాటు చర్మానికి సాగే గుణాన్ని అందించి ముడతలు రాకుండా చేస్తుంది. యాభై తర్వాతా యవ్వనంతో మెరిసి పోవడానికి సహకరిస్తాయి.

**పాపాయికోసం:** గర్భిణులకు తొలినాళ్లలో ఫొలెట్ కీలకమైన పోషకం. ఇది గర్భస్థ శిశువు మానసిక ఎదుగుదలకు సహకరిస్తుంది. కమలాలని సరైన మోతాదులో తినడం వల్ల తల్లీబిడ్డలకు ఫొలెట్‌తోపాటు, కావాల్సినంత బి విటమిన్ కూడా అందుతుంది.గుండెజబ్బు ఎంత ప్రమాదకారో తెలుసు కదా! కమలాల్లోని హెస్పిరిడిన్ అనే ఫ్లవనాయిడ్ గుండెజబ్బుల నుంచి రక్షణగా ఉంటుంది. వారంలో నాలుగుసార్లయినా ఆరెంజ్ జ్యూస్ రూపంలో కానీ నేరుగా తీసుకోవడంవల్ల రక్తం గడ్డకట్టకుండా ఉండి రక్తపోటుపై ఒత్తిడి ఉండదు.

**ఈ కాలంలో నిరోధక శక్తి తగ్గి...** జలుబు, దగ్గు స్థిర దాడిచేస్తాయి. కమలాలు వాటిని రక్షి స్తాయి. చెవి ఇన్ఫెక్షన్ల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి.

**నొప్పులు దూరం:** కమలాలు క్యాల్షియాకి పెట్టింది పేరు. కండరాలను ఆరోగ్యంగా ఉంచి... ఎముకలు గుల్ల బారిపోకుండా చూస్తాయి. □

# నోడ్యులార్ టి.బి.


ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది ఊపిరితిత్తులలో ముఖ్యంగా పై భాగంలో కన్పించే ఒక గుండ్రని పెరుగుదల వంటి భాగం. ఇది కొన్ని మిల్లీ మీటర్ల నుండి సెం.మీ. వరకు చుట్టుకొలత కల్గి ఉంటాయి. ఇవి పెద్దవిగా ఉంటే ట్యూబర్క్యులోమా అని, చిన్నవిగా ఉంటే నోడ్యుల్ అని అంటారు. దీన్నే లంగ్ నోడ్యూల్, పల్మోనరీ నోడ్యూల్, నగ్రాన్యులోమా, కాల్సిఫైడ్ నోడ్యూల్, కాల్సిఫైడ్ లింఫ్‌నోడ్ అన వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. ఇది కొద్దిగా గ్రే కలర్‌లో ఉంటాయి. ఇది లంగ్స్‌లోని కొంత లోకలైజ్డ్ ఏరియాలో మాత్రమే టి.బి. వచ్చినప్పుడు ఏర్పడుతుంది. మిగిలిన భాగం నార్మల్‌గా ఉంటుంది. ఇవి చూడడానికి చిన్నకాయలాగా గుండ్రంగా ఉండి లోపల ద్రవంగా ఉండి, తర్వాత కేషయేషన్ నెక్రోసిస్ వల్ల గట్టిగా మారుతాయి. పెద్దవాటికన్న మూడురెట్లు ఎక్కువగా చిన్న చిన్న నోడ్యుల్స్ ఉంటాయి. ఇవి ఒక దానితో ఒకటి అతుక్కొని ఉంటాయి. ప్రైమరీ కాంప్లెక్స్‌లోగా వీటిలో లింఫ్ గ్రంథుల వాపు ఉండకపోవడం గమనర్హం. ఇవి చాలా వరకు (95%) బినైన్ ట్యూమర్స్‌గా ఉంటాయి. అరుదుగా 15.2% మందిలో ఇవి లంగ్ కేన్సర్‌గా మారుతాయి.

**వ్యాప్తి :** కొందరిలో ఇవి గాలి ద్వారా, రక్తం ద్వారా, టి.బి. బాసిల్లై వ్యాపించినపుడు ఊపిరితిత్తుల్లో నోడ్యుల్స్‌లాగా ఏర్పడు అవకాశ ముంది.



**కారణాలు :** క్షయవ్యాధి తిరగబెట్టినపుడు లంగ్ టిస్యూలో మార్పు వచ్చినపుడు ఫైబ్రస్ గోడలతో నిర్మితమైన నోడ్యూల్స్ ఏర్పడతాయి. ఇవేగాకుండా రికరెంట్ టి.బి. వచ్చినప్పుడు, ధూమపానం వల్ల, ఆటోఇమ్యూన్ వ్యాధులునప్పుడు రుమాటాయిడ్ ఆర్థ్రయిటిస్, సార్కాయిడోసిస్, ఫంగల్ డిసీజెస్ వచ్చినప్పుడు కాక్సిడియోమైకోసిస్, నక్రిప్టోకాక్కోసిస్, హిస్టోప్లాస్మోసిస్, ఆస్పర్జిల్లోసిస్, గాయాలు, పొట్యాషన్, క్రానిక్ ఇరిటెంట్స్ ఉన్నప్పుడు, శ్వాసకోశవ్యాధులు, ఎంఫైసిమా, ఇంటర్‌స్టేషియల్ లంగ్ డిసీజ్, కొన్ని రకాల రసాయనాలు, ఆస్‌బెస్టోసిస్, యురేనియం, వంటి రేడియో ధార్మికత కల్గిన వాటికి గురైనపుడు, ఫ్లూరల్ ఎఫ్యూజన్, సిస్టమిక్ వ్యాపస్ ఎరిథిమాటోసిస్, ట్యూబర్క్యులస్ న్యూమోనియా వల్ల, కేన్సర్స్, గుండె జబ్బులు వంటి వివిధ కారణాల వల్ల లంగ్ కణజాలంలో వాపు, పాత ఇన్ఫెక్షన్స్ వల్ల, మచ్చల వల్ల,సరైన క్షయ చికిత్స సకాలంలో, సక్రమంగా తీసుకోకపోవడం వల్ల నోడ్యుల్స్ ఏర్పడతాయి. కేన్సర్ కణాలు మూసుకొనిపోయి, తరుచుగా కేన్సర్ కారకాలకు గురికావడం వల్ల కూడా నోడ్యుల్స్ ఏర్పడతాయి. ఇవి నిదానంగా ఏర్పడతాయి.

ఇవి ఏర్పడడానికి దాదాపు 2 సంవత్సరాల పైన పడతాయి. చిన్నదిగా ఉంటే నిరుపాయంగా ఉండి ఎటువంటి హాని కల్గించవు. అరుదుగా పెద్దవిగా ఉన్నప్పుడు నోడ్యుల్స్ సిరలు లేదా ధమనుల్నినిరోధించడం ద్వారా రక్త ప్రవాహాన్ని నిరోధించడం వల్ల శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ఇవి తరుచుగా సంవత్సరాల తరబడి ఉండి గుర్తించబడవు. ఇవి శ్వాస లేదా రక్త ప్రసరణ సామర్థ్యాన్ని ప్రభావితం చేయలేవు. వీటిని సామాన్యంగా ఎక్స్ రే, సిటిస్కాన్‌లో గుర్తించడం జరుగుతుంది. అందుకే వీటినే ఇన్సిడెంటల్ పలోశనరీ నోడుల్స్ అంటారు. □

# ఫోను వదలాంటే భయం..



సెలవు పెట్టమని ప్రశాంతిని తన ఫ్రెండ్స్ ఎప్పట్నుంచో పోరాడుతున్నారు. ఇంకెప్పటికీ నీతో మాట్లాడమనే స్థాయికి వచ్చేసరికి సర్లెమ్మని పెట్టింది. చక్కగా టూర్ ప్లాన్ చేసుకున్నారు. అంతా ఎంజాయ్ చేస్తున్నారు. పేరుకే ప్రశాంతి ఉంటుంది. ధ్యాస మాత్రం అస్తమానూ ఫోన్‌మీదే మెసేజ్‌లు, ఈమెయిల్స్ చెక్ చేసుకోవడం లేదంటే తన కొలీగ్‌కి ఫోన్ చేసి ఆఫీసులో పనంతా సజావుగా సాగు తోందా అని కనుక్కోవడం. విసిగిపోయిన స్నేహితులు కొద్దిసేపు ఫోన్ పక్కన పెట్టమంటారు. తనేమో కష్టమంటుంది.ఇల్లంతా బంధువులతో సందడిగా ఉంది. అంతా ఆటలు ఆడుతున్నారు. పాటలు, డ్యాన్స్‌లతో ఉత్సాహంగా ఉంది. కానీ హరిణి చూపు మాత్రం బెడ్రూమ్ వైపే బాత్రూమ్ అని ఓసారి, వాటర్, స్నాక్స్ తోచడం లేదు... ఇలా ఒక్కో కారణం చెప్పడం, నెమ్మదిగా గదిలోకి ఫోన్ చెక్ చేసుకోవడం. అమ్మ చూస్తుందేమో అని భయంతో మళ్లీ తిరిగి రావడం. 'ఫోన్ పిచ్చి' అని చాలాసార్లు అనేస్తాం కానీ... అది భయం. దాన్నే ఫోసో... ఖిఫెయర్ ఆఫ్ స్విచింగ్ ఆఫ్ఖి (ఎస్ఓఎస్టి) అంటారు నిపుణులు. ఇటీవల దీని బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఆఫీసులో తన స్థానానికి ఏమైనా ఇబ్బంది అవుతుందేమో... ముఖ్యమైన విషయం మిస్ అవుతున్నామేమో.. స్నేహితులు, క్లయింట్ల నుంచి మెసేజ్‌లు వచ్చాయేమో. వాళ్ల జీవితాల్లో ముఖ్యమైన సంఘటనలు తెలుసుకోవడంలో **వెనకబడతామేమో....** చెప్పుకొంటూపోతే దీనికి బోలెడు కారణాలు. అందుకే కాసేపు ఫోన్, కంప్యూటర్ వదలాలంటే భయపడిపోతారు. అందుకే పదే పదే మెసేజ్ లు, ఈమెయిల్స్, సోషల్ మీడియా చూస్తూ గడిపేస్తుంటారు. సిగ్నల్ లేకపోయినా, ఇంటర్నెట్ పనిచేయకపోయినా ప్రపంచమే మునిగిపోతోందా అన్నట్లు కంగారుపడిపోతారు. సెలవు తీసుకోండి కానీ... ఫోన్‌లో ఉండండి అన్న పైవాళ్ల సూచన ఇందుకు కారణమవొచ్చు. అయితే కెరియర్, స్నేహం, ముందు జాగ్రత్త... ఇలా ఎన్ని సమాధానాలు ఇచ్చినా దీర్ఘకాలంలో ఈ భయం సమస్యగా మారుతుందని తెలుసా! □

# తల్లిదండ్రుల సేవ

ఆధ్యాత్మికం

కంసుడి చెరసాల నుంచి దేవకీ వసుదేవులను విడిపించిన తరవాత బలరామకృష్ణులు వారికి పాదభివందనం చేసి, మేము ఇన్నాళ్లు మీ ప్రేమ, ఆప్యాయతలను పొందే అదృష్టం లేదు. ధర్మార్థకామ మోక్షాలంటే పురుషార్థాలను సాధించడానికి అవసరమైన ఈ దేహాన్ని కాదించినవారు మీరు. అలాంటి దుర్లభమైన మానవదేహాన్ని ఇచ్చిన మీ రుణం తీర్చుకోవడానికి నూరేళ్లయినా సరిపోవు అని కృతజ్ఞతలు చెప్పారు. శ్రీకృష్ణుడు రేపల్లెలో తనను పెంచి పెద్ద చేసిన నందుడు, యశోదలపైనా అపారమైన ప్రేమాభిమానాలను చాటుకొన్నాడు. వారిని వదిలి ఆస్తినకు పయనమైనప్పుడు యశోద, నందుడు ఏకధాటిగా రోదించారు. స్థితప్రజ్ఞతకు మారుపేరైన కృష్ణుడు సైతం ఆ పెంచిన ప్రేమకు, వారి పరివేదనకు కదిలిపోయాడు. అదే భావనను తన ఐదు ఉద్ధవుడితో పంచుకుంటూ ఉద్ధవా! నా కన్నయ్య భోజనం చేస్తేగానీ నేను పచ్చి చినీళ్లయినా ముట్టను అని మొండి పట్టుదలతో కూర్చొనే నా తల్లి యశోదమ్మను అలాగే భుజాలపై మోసిన నా తండ్రి నందుడిని మరవలేకపోతున్నాను అని మధనపడిపోయాడు. అవతార పురుషులు సైతం తల్లిదండ్రులకు మహోన్నతమైనవారు. కన్నవారిని బిస్తే ఆ భగవంతుణ్ణి ఆరాధించి నట్లేనని నిరూపించారు. శ్రవణుడు ఆదర్శం.. కన్నవారిని సేవించి కైవల్యాన్ని పొందిన శ్రవణుడి లాంటి పాత్రను ప్రపంచ ఆధ్యాత్మిక సారస్వతంలో ఎక్కడా దర్శించలేం. అంధులైన తల్లిదండ్రులను కావడిలో మోసుకొని అతడు తీర్థయాత్రలు చేయించాడు. తను జీవితంలో ఎలాంటి ఆసక్తికరమైన ఆధ్యాత్మిక సాధనలు చేయకున్నా, కేవలం ఈ 'ఒక్క సేవ అతడి జన్మను ధన్యం చేసింది. శ్రవణుడి అడుగుజాడల్లో నడుస్తూ కన్నవారిని కంటికిరెప్పలా కాపాడుకొంటున్న బిడ్డల గురించి సామాజిక మాధ్యమాల్లో తరచుగా చూస్తుంటాం. అలాంటి వారు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిప్రదాతలు. మన పురాణకథల్లో సాక్షాత్తు వినాయకుడు తల్లిదండ్రులైన శివపార్వతులకు ప్రదక్షిణం చేసి, జన్మనిచ్చినవారిని సేవించుకోవడాన్ని మించిన తీర్థయాత్ర మరొకటి లేదని చెప్పకనే చెప్పాడు. □

# కరివేపాకు చెక్కలు



**కావలసిన పదార్థాలు**

గోధుమపిండి: ఒక కప్పు, తరిగిన కరివేపాకు: అర కప్పు, కారం: రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: సరిపడినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో గోధుమపిండి, ఉప్పు, కారం, ధనియాల పొడి, పసుపు, ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని నూనె, తరిగిన కరివేపాకు వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లి కాస్త గట్టిగా ముద్ద చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. పిండి ముద్దను చపాతీలా ఒత్తి చాకుతో కావాల్సిన పరిమాణంలో ముక్కలు చేసి పెట్టుకోవాలి. వీటిని కాగిన నూనెలో దోరగా కాల్చుకుంటే కరకరలాడే కరివేపాకు చెక్కలు సిద్ధం. □

# పింక్ బాల్ టెస్ట్‌కి రెడీ





## 6 నుండి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా

### టీమిండియాలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంట్రీ

### పింక్ బాల్ టెస్ట్‌లో గెలిచేందుకు ఆసీస్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ:** భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి శుభారంభం చేసింది. ఈ విజయంతో భారత జట్టు సిరీస్‌లో 10 ఆధిక్యంలో నిలిచింది. ఇప్పుడు రెండో టెస్టుమ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో వేదికగా జరగనున్న ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ డే/నైట్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు హిట్‌మ్యాన్ అందుబాటులో లేడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తన గైర్హాజరీలో టీమ్ ఇండియాను విజయవంతంగా నడిపించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ జట్టులోకి రావడంతో కెప్టెన్ స్థానంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపించనున్నాడు.

హిట్ మ్యాన్ రాకతో తొలి మ్యాచ్ ఆడిన దేవదత్ పడిక్కల్ ఔట్ తప్పుకోనున్నాడు. ఇక తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఘోర పరాభం చవిచూసిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులో ఆధిక్యం సంపాదించాలనే దిశగా బిగ్ స్కెచ్‌వేసింది. ఇందుకోసం జట్టులో కీలక మార్పులు చేసింది. భారత్‌పై సెంచరీ చేసిన ఆటగాడికి జట్టులో చోటు కల్పించింది. దీంతో పింక్ బాల్ టెస్ట్‌లో ఎలాగైనా గెలవాలని ఆస్ట్రేలియా భారీ మార్పు చేసింది. ఆసీస్ జట్టులో ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ గాయం దృష్ట్యా, ఈ టాస్మానియా ఆటగాడు అడిలైడ్ టెస్టు కోసం జట్టులో చేరాడు. అందుకు కారణం బ్యూ వెబ్‌స్టర్ ఇటీవలి ఫామ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇటీవల ఇండియా ఎతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బ్యూ వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 12 సెంచరీలతో 5297 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని బ్యాటింగ్ సగటు 37 కంటే ఎక్కువగా ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బంతితో 148 వికెట్లు తీశాడు. ఇండియా ఏతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు. 2 మ్యాచ్‌ల్లో 4 ఇన్నింగ్స్‌ల్లో ఒక అర్ధ సెంచరీతో 150కి పైగా పరుగులు చేసి 7 వికెట్లు పడగొట్టాడు. న్యూ సౌత్ వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా బ్యూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు.

ఈ మ్యాచ్‌లో టాస్మానియా 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఈ యంగ్ ప్లేయర్ బంతి, బ్యాట్ రెండింటితోనూ కీలక సహకారం అందించాడు. వెబ్‌స్టర్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 110 పరుగులు చేశాడు. అలాగే బంతితో 5 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని మార్ష్‌కు ప్రత్యామ్నాయంగా అతడిని జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించింది.



## వన్డే సిరీస్ పాకిస్థాన్ సొంతం

### 2-1 తేడాతో జింబాబ్వేపై విజయం

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. బులవాయో స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో 99 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో పాకిస్థాన్ సొంతం చేసుకుంది. ఇక 304 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 40.1 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. అతిథ్య జింబాబ్వే బ్యాటర్లలో కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ 51 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే బెన్నెట్37 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయూబ్ 2 వికెట్లు, అర్బర్ అహ్మద్ 2 వికెట్లు, హ్యారీస్ రౌఫ్ 2 వికెట్లు, జమాల్ 2 వికెట్లు పడగొట్టారు.

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 303 పరుగుల భారీ స్కోర్ సాధించింది. పాకిస్థాన్ బ్యాటర్లలో కమ్రమాన్ గులాం 103 పరుగులు చేసి తొలి వన్డే సెంచరీ సాధించగా, షఫిక్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి మెరిశాడు. అలాగే మహ్మద్ రిజ్వాన్ 37 పరుగులు, సల్మాన్ అఘా 30 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచారు. జింబాబ్వే బౌలర్లలో రజా 2 వికెట్లు, నగరవా 2 వికెట్లు దక్కించుకోగా, ముజాబ్‌రనీ, అక్రమ్ చెరో వికెట్ పడగొట్టారు.. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం కానుంది.



## లంక 42 పరుగులకు ఆలౌట్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ మార్కొజాన్సెన్ (7/13) బెంబేలెత్తించడంతో లంకేయులు విలవిల్లాడారు. జాన్సెన్‌తో పాటు గెరాల్డ్ కొయెట్జీ (2/18)ధాటికి తొలిఇన్నింగ్స్‌లో లంక 13.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్‌అయింది. టెస్టులలో ఇది వారికి అత్యల్ప స్కోరు (అంతకుముందు పాక్‌పై 71). జాన్సెన్ 6.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 13 పరుగులే ఇవ్వగా ఓ మెయిడిన్‌తో పాటు 7వికెట్లుతీసి లంకను కోలుకో లేని దెబ్బ కొట్టాడు. జాన్సెన్ ధాటికి శ్రీలంక బ్యాటర్లలో ఏకంగా ఐదుగురు డకౌట్ అవగా మరో నలుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కమిందు మెండిస్ (13), లాహిరు కుమార (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సఫారీలకు 149 పరుగుల ఆధిక్యం దక్కగా రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 130/3 పరుగులు చేశారు.

## ఖేలో ఇండియాలో 323 కొత్త స్పోర్ట్స్ ప్రాజెక్టులు

### కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయా

**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2016-17 కింద 323 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు. వీటి విలువ 3,073.97 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులను త్వరలో చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రీడలలో విస్తృత భాగస్వామ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 నుంచి 2019-20 వరకు 1,756 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో ఈ పథకానికి 328.77 కోట్ల రూపాయల బడ్జెట్ అందించగా, 2020-21 వరకు ఒక సంవత్సరం పాటు మధ్యంతర పొడిగింపు ఇచ్చారు. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం ద్వారా దేశ వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. 323 కొత్త క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదంతో 1041 ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయి.



ఇందులో భాగంగా పిల్లలకు శిక్షణ అందించడం, మాజీ క్రీడాకారులకు మద్దతు ఇవ్వడం, అట్టడుగు స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## హాకీ టోర్నీలో భారత్‌కు మరో విజయం



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత జట్టు 3-2 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది. భారత్ తరపున ధోక్‌చోమ్ కింగ్సన్ సింగ్ 12వ నిముషంలోను, రోహత్ 36వ నిముషంలో, అరిజిత్ సింగ్ హుండల్ 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. జపాన్ జట్టుకు నియో సాటో 13వ నిముషం, 38వ నిముషాల్లో 2 గోల్స్ అందించారు. ఈ మ్యాచ్‌లో జపాన్ జట్టుకు ఏకంగా 16 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే జపాన్ రెండింటిని మాత్రమే గోల్స్‌గా మలిచింది. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు దక్కగా, ఇందులో రెంటిని సద్వినియోగం చేసుకుంది. ఆడన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లుతో గ్రూప్ ఎలో అగ్రస్థానంలో ఉంది. ఇక శనివారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ జట్టుతో భారత్ హాకీ జట్టు తలపడుతుంది.

# వాణిజ్యం

## తగ్గుతున్న వేతనాలు..పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత వృద్ధికి వెన్నెముకగా ఉంటున్న మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం, గృహ ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడం.. వంటి విభిన్న అంశాలు ఇందుకు కారణమని ఎలారా సెక్యూరిటీస్‌ని అందించారు. జులైసెప్టెంబర్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం వల్ల లిస్టెడ్ నాన్ ఫైనాన్షియల్ కంపెనీల్లో పతనాలు 0.5 తగ్గినట్లు ఎలారా గుర్తించబడింది. ఎలారా సెక్యూరిటీ వివరాల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రజల ఆదాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మధ్యతరగతి, పేద ప్రజలు రోజువార్ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్నారు. ఆదాయాల్లో మందగమనం ప్రారంభమైంది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి కంపెనీలకు చెందిన వస్తువుల పట్టణ డిమాండ్ క్షీణిస్తోంది. ఆయా కంపెనీ త్రైమాసిక వృద్ధికి సంబంధించి ముందుగా అంచనావేసిన దానికంటే బలహీనమైన వృద్ధి నమోదు అవుతోంది. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి 2024 25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో గ్రామీణ విక్రయాలు 8 వృద్ధి చెందగా, పట్టణ విక్రయాలు 2 తగ్గాయి. ప్రభుత్వం వస్తువుల డిమాండ్‌ను పెంచేందుకు వడ్డీరేట్ల కోతలు ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐఐ) ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రాధాన్యతనిస్తూ వివిధ మార్గాలను కొనసాగిస్తోంది. దాంతో వడ్డీరేట్ల



కోత నిర్ణయం వాయిదా పడుతోంది. సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధిని 7 శాతం నుంచి 6.5 శాతం కట్ చేశారు. అంచనాల కంటే భిన్నంగా జీడిపి వృద్ధి నమోదవుతుండడం ఆందోళన కలిగించే అంశం. మెట్రో నగరాల్లో ఇంటి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో రియల్ ఎస్టేట్ ధరలు ఇప్పటికీ 23 పెరిగాయి. ఇంటి అద్దెలు పట్టణ ప్రజల ఆదాయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.


## అల్టర్నేటివ్ వేదికగా ఎన్ఎస్ఇ, బిఎస్ఇ

**ముంబై, నవంబరు 29:** మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తాజాగా ప్రముఖ ఎక్స్చేంజీలు ఎన్ఎస్ఇని అండ్ బిఎస్ఇని అల్టార్నేటివ్ ట్రేడింగా వ్యవహరించాలని జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఆదేశించింది. ఈ ఆదేశాలు 1 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి రానున్నాయి. ఎక్స్చేంజీలతో చేర్చించిన తరువాత బిఎస్ఇకి ఎన్ఎస్ఇ అల్టార్నేటివ్ ట్రేడింగా ఉంటుంది, ఈరెండు ఎక్స్చేంజీలు జాయింట్ ఎస్ఒపిని రెడీ చేస్తాయి, అలాగే ఎక్స్చేంజ్ అండ్ అలెర్నేటివ్ ట్రేడింగ్ అవెన్యూ ఒకదానికి ఒకటి బాధ్యత వహిస్తాయి అని సెబీ తెలిపింది. ఎస్ఒపి సర్క్యులర్ జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపు సెబీకి అందించాలి అని తెలిపింది. క్యాష్ మార్కెట్, ఈక్విటీ డెరివేటివ్‌లు, కరెన్సీ డెరివేటివ్‌లు, ఇంట్రెస్ట్ రేటు డెరివేటివ్‌లు ఉన్న ఎక్స్చేంజీల ఇంటర్‌ఆపరబుల్ విభాగాలకు కూడా రెగ్యులేటర్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రోటోకాల్ అంతరాయం ఏర్పడితే ఎక్స్చేంజ్ 75 నిమిషాలలోపు ఇతర ఎక్స్చేంజ్ అండ్ సెబీకి తెలియజేయల్సీ ఉంటుంది. ఇది మార్కెట్ స్థిరత్వాన్ని పెంపొందించడం ఇంకా అంతరాయాలను తగ్గించడంపై సెబి దృష్టిని నొక్కి చెబుతుంది, స్టాక్ మార్కెట్ ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ ఈక్విటీలలో మిశ్రమ ధోరణి మధ్య అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ లాభాలతో కొనసాగుతుండగా వొడాఫోన్, జొమాటో షేర్లు రెడ్ మార్కులో ఉన్నాయి. బిఎస్ఇ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 740 పాయింట్లు ఎగిసి 79,043.74వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 160 పాయింట్లు లాభంతో 24,275 వద్ద కొనసాగుతుంది.




## ట్యాక్స్ కోడ్‌ను సరళీకరించాలి: మస్క్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికాలో ట్యాక్స్ విధానాలను మరింతగా చేయాలనేలా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ట్రంప్ విజయం సాధించాక తన కార్యవర్గంలో మాస్క్ వివకరామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎపిసియన్సీ (పేజీ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. రానున్న ట్రంప్ పాలన కాలంలో అమెరికాలోని పన్ను విధానాలను సరళీకృతం చేయడం మాస్క్ యోచిస్తున్నారు. అఫ్లోర్ సిట్ కెన్ అపాస్ మోస్ ఫ్రీకియావో గేమేనే అనే రీ గ్రామీ ప్రపంచంలోని వివిధ దేశాల్లో ప్రధానంగా ఉన్న పన్ను విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వెలసిన పోస్టిక్‌కు ఎలాన్‌మస్క్ స్పందించారు. పాశ్చా దేశాల్లో యూకి తర్వాత పన్ను అమలుకు సంబంధించిన విధానా లను గరిష్ఠంగా అమెరికా అనుసరిస్తుందని, దాన్ని మరింత హిరుబద్ధీకరించి సరిగ్గా మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఎస్టర్స్ దేశాల్లో ట్యాక్స్ కోడకు సుబంధించిన విధానాలు యూకేలో 17,000 ప్లస్ పేజీలున్నాయి. తర్వాతి స్థానంలో యూఎస్ 6,800 పేజీలు ఉన్నాయి. ట్యాక్స్ విధానాలపై చెల్లింపుదారులలో రుదంగోళం నెలకొనకుండా చాలా దేశాలు వాటిని సరళీరిస్తున్నాయి. స్వీడన్ కనిష్ఠంగా కేవలు 100 పేజీల పన్ను విధానాలను అమలు చేస్తోంది.




## ఎన్విరో ఇన్‌ఫ్రా లిస్టింగ్ అదుర్స్

**ముంబై, నవంబరు 29:** సీవేజ్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ దలాల్ స్ట్రీట్‌లో ఘనంగా ఎంట్రీ ఇచ్చింది. శుక్రవారం ఈ కంపెనీ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.148 కాగా, ఎన్ఎస్ఇలో 48.65శాతం ప్రీమియంతో రూ.220 వద్ద అరంగేట్రం చేసింది. అటు బిఎస్ఇలో 47.3శాతం లాభంతో రూ.218 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఇటీవల ముగిసిన ఈ కంపెనీ ఐపిఒకు భారీ స్పందన లభించిన విషయం విదితమే. నవంబరు 26తో ఈ ఐపిఒ ముగియగా, 89.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మొత్తం 3 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా, రూ.276 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 157.05 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 153.80 రెట్లు, రిటైల్ పోర్షన్ 24.48 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.195 కోట్లు సమీకరించింది. రూ.650 కోట్ల ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.140-148గా నిర్ణయించింది. 3.87 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయగా, ప్రమోటర్లు 52.68 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను మూలధన అవసరాలకు, రుణాలు తిరిగి చెల్లింపులు, అనుబంధ సంస్థ ఇఐఇఎల్ మధుర ఇన్‌ఫ్రా ఇంజినీర్స్‌లో పెట్టుబడులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు సంస్థ వినియోగించనుంది. ఎన్విరో సంస్థ వాటర్, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల




నిర్వహణ బాధ్యతలను చూస్తుంది. దేశవ్యాప్తంగా ఈ సేవలు అందిస్తోంది. హోమ్ సెక్యూరిటీస్ సంస్థ బుక్ రన్నింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## 17వేలకుపైగా వాట్సాప్ అకౌంట్లు బ్లాక్!

**ముంబై, నవంబరు 29:** కేంద్రం 17,000 కంటే ఎక్కువ వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ ఖాతాలన్ని ఇక్కడివి కావు. ఆగ్నేయాసియాకు చెందిన హ్యాకర్లవిగా గుర్తించింది. పలువురు కేటుగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ ప్రాఫిట్ ఆఫర్లు, గేమ్‌లు, డేటింగ్ యాప్‌లు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పేరుతో ఖాతాలు తెరిచి ప్రజలను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కలిసి అలాంటి వాట్సాప్ ఖాతాను బ్లాక్ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యం నివేదికల ప్రకారం సైబర్‌దోస్త్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఆ తర్వాత వారి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేశారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించిన వాటిని తొలగించి, భారతదేశ డిజిటల్ భద్రతను బలోపేతం చేయడమే ఈనిర్ణయం లక్ష్యమని అధికారులు అన్నారు. మే 2024లో కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, లావోస్ వంటి సౌత్‌ఈస్ట్ ఆసియా దేశాల నుంచి సైబర్ నేరాల ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత భారత హోం మంత్రిత్వ శాఖ ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విచారణలో భారత్‌లో 45శాతం సైబర్ నేరాలు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన వ్యక్తులే చేస్తున్నారని తేలింది. దీంతో భారతీయులు భారీగానష్టపోతున్నారు. ఈ క్రమంలోనే హ్యాకర్లు పెట్టుబడిపెట్టడం ద్వారా భారీ లాభాలను సంపాదించవచ్చని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ గేమ్‌లతో ప్రజలను ఆకర్షిస్తూ డబ్బును లాగేస్తూ మోసం చేస్తున్నారు.




## ఒటిపిల ఆలస్యంపై ట్రాయ్ క్లారిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 29:** బ్యాంకింగ్ సేవలు, ఇ-కామర్స్ సంస్థల ఒటిపి సందేశాలు డిసెంబరు 1 నుంచి ఆలస్యమవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ స్పష్టత ఇచ్చింది. మోసాలను అరికట్టేందుకు సంక్షిప్తసందేశం ఎక్కడి నుంచి వస్తుందో గుర్తించడంపై టెలికాం సంస్థలకు ఇచ్చిన కారణంగా మెసేజ్‌ల డెలివరీలో జాప్యం ఉండబోదని పేర్కొంది. ఒటీపీలు కూడా ఎప్పటిలానే సత్వరం అందం అందించింది. ఆలస్యమవుతుందని ప్రచారంలో నిజం లేదని. ఈ మేరకు ట్రాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గత కొన్ని రోజులుగా స్పామ్ కాల్స్, సందేశాలకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బల్క్ ఎస్సెమ్మెస్‌లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకునేందుకు టెలికాం కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మోసపూరిత, అవాంఛిత సందేశాలు అరికట్టడమే లక్ష్యంగా ట్రెసబిలిటీని ప్రవేశపెట్టింది. ముందుగా నవంబర్ 1 నుండి దీన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. డిసెంబర్ 1 నుంచి వచ్చిన ప్రతి సందేశం తాలూక మూలాల్ని టెలికాం కంపెనీలు గుర్తించాల్సి ఉంటుంది. ఈ విధంగానే ఒటిపిలు ఆలస్యం అవుతాయంటూ వార్తలు రావడంతో ట్రాయ్ వివరణ ఇచ్చింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.